ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

★★★★★

సోమవారము, 28 ఆగస్టు, 2000

వాల్యూం - VI నంబరు -1

శకసంవత్సరము - 1922, భాద్రం - 6

MONDAY, THE 28th AUGUST, 2000

VOL -VI, NO. -1

6 - BHADRA, 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# అధికార నివేదిక

( మూడవ సమావేశము : పదమూడవ రోజు )

**సోమవారము, 28 ఆగష్టు, 2000**

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

2. ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు
   రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి.

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. రాష్ట్రంలో రెండవసారి వరదలు వచ్చాయి. వీటి గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి(తాడిపత్రి): రాష్ట్రంలో చాలామంది చనిపోయారు, చాలామంది ఆర్థికంగా దివాళా తీశారు. ఈ పరిస్థితులలో వాటిమీద డిస్కస్ చేయాలని అడుగుతున్నాము. రాష్ట్రంలోని రెండు జిల్లాలు తప్ప మిగతా అన్ని జిల్లాలలో ఈ వరద ముంపు వచ్చింది.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి(ప్రొద్దుటూరు)ః మేడమ్, పెంచిన చార్జీలను రోల్‌బ్యాక్ చేయండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఈ రోజు రెండవసారి వరదలు వచ్చాయి. ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో అలార్మింగ్ కాల్ ఇచ్చారు.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః ప్రజలు నిర్వీర్యులు అయ్యారు. దాని గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అంగీకరించి ఆ కార్యక్రమాన్ని చేపట్టాలి. దాని గురించి చర్చించాలి.

(అంతరాయం)

చాలామందికి ఉండడానికి ఇల్లు లేదు, కట్టుకోవడానికి బట్ట లేదు. ఈ పరిస్థితులలో వారికి సహాయాన్ని అందించాలని కోరుతున్నాను. కాబట్టి ఆ సబ్జక్టు తీసుకోమని అడుగుతున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః చాలా జిల్లాలు ఎఫెక్ట్ అవుతున్నాయి. భద్రాచలంలో ఫస్టు అలార్మింగ్ కాల్ ఇచ్చారు.

శ్రీ జె. రత్నాకర్‌రావు(బుగ్గారం)ః దయచేసి అవకాశాన్ని ఇవ్వండి. ప్లీజ్ .. .........

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. వన్ అడ్జర్న్‌మెంట్ మోషన్ given notice of by Sarvasri J.C. Diwaker Reddy, D. Nagender, Bomma Venkateshwar, J. Ratnakar Rao, R. Papa Rao, K. Nagarjuna Reddy, K.P. Konda Reddy, B. Satya Rao, Dr. S. Pitchi Reddy, B. Srinivas Reddy, K. Suryapratap Reddy, J. Krishna Murthy and N. Rajalingam regarding - "due to the recent heavy rains in various parts of the state, the people are in distress and they are not in a position to pay the heavy electricity tariff hiked by the Government. As such we demand the roll back of power tariff immediately" - has been disallowed.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః వై మేడమ్? కారణం చెప్పకుండా డిజెలౌ అంటే ఎలా? చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డిః ప్రజల సమస్యలు చర్చించడానికి ఈహౌస్ ఉందా, లేదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః క్వశ్చన్ అవర్ అయిన తరువాత .............

శ్రీ ఎన్. వరద రాజుల రెడ్డిఃఅధ్యక్షా , .............

(అంతరాయం )

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః వేల నష్టాలు వస్తే, కరెంటు బిల్లు కట్టాలంటే ఎలా అండి?

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయానికి విలువ ఇవ్వాలని తెలిసిన విషయమే.

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల)ః (ప్రశ్నాపత్రం చూపిస్తూ) ఈ ఆడిటోరియమ్ విషయం ముఖ్యమైనదా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హెలిక్యాప్టర్‌లో వరద ప్రాంతాలను సందర్శిస్తున్నారు. అది ఇంపార్టెంట్ కాదా? ఈ కరెంటు చార్జీలు కట్టలేని పరిస్థితులలో ప్రజలంతా ఉన్నారు. ఉప్పు, పప్పు, చింతపండు, బియ్యం లేనటువంటి పరిస్థితి. ఈ పరిస్థితులలో వారెలా కడతారు? నిర్దిష్టమైన జవాబు చెప్పవలసిన అవసరం ఉంది.

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. ప్లీజ్ ......

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, చాలామందికి తినడానికి తిండి లేదు, త్రాగటానికి కూడా నీళ్లు లేనటువంటి పరిస్థితి.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్‌లోకి వెళదాము, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.వరద రాజుల రెడ్డిః ఇంత కష్ట పరిస్థితులలో అయినా తగ్గించకపోతే, ఇంకెప్పుడు చేస్తారు?

శ్రీ జె.సి . దివాకర్ రెడ్డిః అధ్యక్షా, వేలాది మంది కార్యకర్తలను జిల్లాల నుండి రాకుండా అడ్డుపడుతున్నారు. లారీల ఓనర్స్‌ను బెదిరిస్తున్నారు. బస్సులలో, లారీలలో కార్యకర్తలను రానివ్వకుండా చేస్తున్నారు. కార్యకర్తలు రాకుండా నిర్బంధిస్తున్నారు. ఎంతకాలం ఇది? ఇది మంచి పద్ధతి కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆన్సర్ చెప్పవలసిన అవసరం ఉన్నది.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః దీనిని మేము నిరసిస్తున్నాము. ఇది ప్రజాస్వామ్యమా లేక నిరంకుశత్వమా?

శ్రీ ఎన్.వరద రాజుల రెడ్డిః మా అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు ........

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి . క్వశ్చన్ అవర్ అయిన తరువాత డిస్కస్ చేద్దాము.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః వరదలలో ఉన్న వారి యొక్క కష్టాన్ని నివారించవలసిన అవసరం మాకు ఉంది. ఈ గుడ్డి, చెవిటి ప్రభుత్వానికి వినిపించవలసిన అవసరం మాకు ఉంది. మైకు ఇవ్వండి. మేము చెప్పేది వినండి. ఇక్కడ మేము ఇంత సేపటినుండి మైకు అడుగుతుంటే ఇవ్వకుండా ఉంటే ఎలా?

శ్రీ వై .రామకృష్ణుడుః అధ్యక్షా, పవర్ మీద కాని, ఫ్లడ్ మీద కాని అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎందుకంటే పవర్ గురించి డిస్కస్ చేశాము. ఫ్లడ్ గురించి కూడా రెండు రోజులు డిస్కస్ చేయడం జరిగింది. ఈ రోజు కూడా డిస్కస్ చేయాలంటే, క్వశ్చన్ అవర్ అయిన తరువాత డిస్కస్ చేయండి. ఫ్లడ్ గురించి డిమాండ్సు పెడితే, మాకెలాంటి అభ్యంతరం లేదు. క్వశ్చన్ అవర్ తరువాత డిస్కస్ చేస్తే, మాకెలాంటి అభ్యంతరం లేదు. డిస్కషన్‌లో మా మెంబర్స్ కూడా

పార్టిసిపేట్ చేస్తారు. దానికి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవలసిన అవసరం లేదు. క్వశ్చనవర్ తరువాత సమాధానం చెప్పటానికి మేము సిద్ధముగా ఉన్నాము. రూల్సు ప్రకారం తమరు నిర్ణయించడం కూడా జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః కొత్తగా వరదలు స్టార్ట్ అయ్యాయి.

మేడమ్ స్పీకర్ః క్వశ్చనవర్ అయిన తరువాత డిస్కస్ చేయండి . దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః ప్లీజ్ అలౌ మి. మేము చెప్పేది కూడా వినండి. మేము కూర్చుంటే, మాకు అవకాశం ఇస్తారా?

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ తరువాత హెవీ రెయిన్స్ మీద మాట్లాడవచ్చు.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ట్రెజరీ బెంచెస్‌కు మైకు ఇస్తున్నారు. మాకు మాత్రం మైకు ఇవ్వడం లేదు.

మేడమ్ స్పీకర్ః హి ఈజ్ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్.

శ్రీ జె.సి .దివాకర్ రెడ్డిః మీకు న్యాయ సమ్మతమైతే అలాగే చేయండి. లేదంటే డిజెలౌ చేయండి.

మేడమ్ స్పీకర్ః నేను డిజెలౌ చేయడం జరిగింది.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః మీరు పునరాలోచన చేయండి అని అడగటానికి మేము మైకు అడిగాము.

ఉ. 8 .40

మేడమ్ స్పీకర్:- నేను డిస్ఎలౌ చేశాను ....

శ్రీ జె..సి . దివాకర రె డ్డి:- ఇది ఏమి బైబిల్ కాదు -- కావాలంటె, పునరాలోచన చేయాలి .
మికు సర్వాధికారాలు ఉన్నాయి . న్యాయం అనిపిస్తే, ఎలౌ చేయండి?

శ్రీ ఎన్ . వరదరాజులు రెడ్డి :- ఇంతకంటె ఇంపార్టెంటు ఏమి వుంది అమ్మా .. రాష్ట్రంలో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు ....

శ్రీ జె .సి . దివాకర రెడ్డి :- మేము చెప్పింది న్యాయం అయింది అనుకుంటె, మీరు పునరాలోచన చేసి, అవకాశం ఇవ్వండి? లేకుంటె, మీరు రిజెక్టు చేయవచ్చు . నిన్న కూడా చాలా జిల్లాలు మునిగిపోయాయి .

శ్రీ జె. రత్నాకరరావు :- ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు . కరింనగర్ జిల్లాలో వరదలు వచ్చాయి .

మేడమ్ స్పేకర్ :- ప్లీజ్ కూర్చోండి? ....

శ్రీ జె .సి . దివాకరరెడ్డి : – ఇది చాలా ముఖ్యమైన సమస్య . వేలాది కోట్ల రూపాయలు నష్టం సంభవించింది . ప్రజలకు రిలీఫ్ కావలసిన అవసరం వుంది . అది చెప్పకుండా , మాట్లాడనీయకుండా, ప్లీజ్ కూర్చోండి అంటె ఏమి చెప్పాలి మేడమ్ – యు ప్లీజ్ ఎలౌ అజ్... మేము చెప్పింది వినండి?

మేడమ్ స్పీకర్:– దయచేసి, కూర్చోండి .... క్వశ్చన్ అవర్ కానివ్వండి, తరువాత మాట్లాడండి?

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– అపొజిషన్ లేకుండానే బిల్లులు పాసు అవుతున్నాయి – అపొజిషన్ లేకుండానే వరదలపై మాట్లాడాలి అంటె మీరు అవకాశం ఇవ్వడం లేదు మీరు ...

శ్రీ జె .సి . దివాకర రెడ్డి :– కోట్లాది రూపాయలు ఆస్థి నష్టం జరిగింది . ఈ పరిస్థితుల్లో పేద ప్రజలు కరెంటు ఛార్జీలు చెల్లించే అవకాశం లేదు – ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ప్రభుత్వానికి వుంది .

(అంతరాయం )

శ్రీ ఆర్. పాపారావు :– మేము చెప్పడానికి ఒ క నిమిషం అవకాశం ఇవ్వండి? ఇది ప్రయారిటి ఐటెమ్ .

మేడమ్ స్పీకర్ :– దయచేసి కూర్చోండి – క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడండి?

శ్రీ జె .సి . దివాకర్ రెడ్డి :– ప్రభుత్వం రిలీఫ్ ఇవ్వవలసిన అవసరం వుంది ....

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు(ముదినేపల్లి) :– నిరాహార దీక్షలో వుంటె మందలింపు లేదు – మనుష్యులు చనిపోతే మందలింపు లేదు . దేనికి పర్మిషన్ ఇస్తున్నారు మీరు ...

శ్రీ ఆర్. పాపారావు :– ఈ క్వశ్చన్స్ ఇంపార్టెంటు కావు – ఏమి ఉన్నాయి ఇందులో – ఒక వైపు గ్రామాలకు గ్రామాలు మునిగిపోతున్నాయి .

శ్రీ జె .సి . దివాకర రెడ్డి :– మాకు మైకు ఇవ్వకపోవడం న్యాయం కాదు . మైకు ఇవ్వండి – మేము చెప్పేది వినండి? ...

మే డమ్ స్పీకర్ :– క్వశ్చన్ అవర్ తరువాత – హెవీ రేన్స్‌పై మాట్లాడండ?

శ్రీ జె .సి . దివాకర రెడ్డి :– ఎడ్జర్న్ మెంటు మోషన్ మీద పునరాలోచన చేయాలి . న్యాయం చేయాల్సిన అవసరం వుంది . మేము నిరాహార దీక్షలో నీరసించి పోయాము . నిలబడడానికి కూడా శక్తిలేదు ....

శ్రీ వై . రామకృష్ణుడు :– మీద్వారా అప్పీలు చేస్తున్నాను . మొదటి రోజున హైదరాబాదులో, మిగతా ప్రాంతాలలో , జిల్లాలలో పరిస్థితి సీరియస్‌గా వున్నప్పుడు, వేరే బిజినెస్ తీసుకోకుండా, ప్రభుత్వం కూడా స్టేటుమెంటు

ఇవ్వడం జరిగింది. ఆరోజు వున్న ఎజెండాను ఎడ్జర్న్ చేసి డిస్కషన్ స్టార్టు చేయడం జరిగింది. అంతేకాకుండా మరుసటిరోజు సెలవు ఇచ్చాము. సభ్యులందరిని కూడా వారి నియోజకవర్గాలకు వెళ్లాలని ఆదేశించడం జరిగింది. అవన్నీ కూడా చేయడం జరిగింది. మూడవ రోజు హౌను మీటు అయినప్పుడు, క్వశ్చన్స్ అయిన తరువాత ఆ డిస్కషన్‌ను కంటిన్యూ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలు చెప్పారు – నష్టం ఎంత జరిగింది,దానికి రిలీఫ్ ఎక్టివిటీస్ ఏమి చేస్తున్నాము అనేది ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. మధ్యలో ఆ ప్రాంతాలను చూడడానికి కూడా వెళ్లారు. ఈ రోజు క్వశ్చన్ అవర్‌తరువాత, డిస్కషన్ చేద్దాము – మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వం కూడా సిద్ధంగా వుంది. హౌసును స్టాల్ చేయాలనడం మంచిది కాదు. మూడు రోజులు తరువాత కాంగ్రెసు సభ్యులకు ఫ్లడ్ గురించి జ్ఞాపకం వచ్చినట్లు వుంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :– వారికి అవకాశం ఇచ్చారు – మాకూ ఇవ్వండి? ప్రజలు చూస్తున్నారు – దయచేసి, మైకు ఇవ్వండి? ...

మేడమ్ స్పీకర్ :– క్వశ్చన్ అవర్ పూర్తి చేస్తాము –

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి :– మంత్రిగారు ఇప్పటికే రెండుసార్లు డిస్కస్ చేశాము అంటున్నారు. ఆనాటికి, ఈనాటికి కూడా పరిస్థితి చాలా తీవ్రంగా వుంది. అప్పటికంటె, ఇప్పుడు ప్రాణనష్టం ఎక్కువ జరిగింది. ఆస్థులు పోయాయి. ఉప్పు, పప్పు, చింతపండు, మిరపకాయలతో సహా సర్వం కోల్పోయినవారున్నారు. పంటలు విపరీతంగా నష్టపోయాయి. చేతికి వచ్చే సమయంలో నష్టపోయారు. ఈ ప్రభుత్వాన్ని నడిపేటటువంటి, ముఖ్యమంత్రిగారు, హైటెక్ ముఖ్యమంత్రిగారు పేరుప్రఖ్యాతులు సంపాధించిన ముఖ్యమంత్రిగారు ఏమి చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు సర్వం కోల్పోయారు. ఈ పరిస్థితుల్లో తినడానికి తిండి, త్రాగడానికి సరైన మంచినీరు లేని పరిస్థితుల్లో, రాష్ట్రప్రభుత్వం విధించే పన్నులు కట్టడానికి ఏరకంగా వారికి అవకాశం వుందో ఆలోచన చేయాల్సిన పరిస్థితి వుంది. పూర్వం వున్న టాక్సులను కట్టలేని పరిస్థితి వుంటె, ప్రభుత్వం కొత్తగా ఈ ఎలక్ట్రిసిటికి సంబంధించి అదనపు భారాన్ని వేసినందువల్ల ప్రజలు బాధ పడే పరిస్థితులున్నాయి. ఈనాటికి కూడా తినడానికి తిండిలేదు – త్రాగడానికి నీరు లేదు. మనం పేపర్లో చూస్తున్నాము. ఇలాంటి పరిస్థితుల్లో మనం దీనిని డిస్కషన్ చేయాలి. పెంచిన ఎలక్ట్రిసిటి ఛార్జెస్‌ను ఉపసంహరించుకోవాల్సిన అవసర ం వుంది. ప్రభుత్వం చేయాల్సిన సహాయసహకారాలు చాలా వున్నాయి. వాటినన్నిటిని డిస్కస్ చేయాల్సిన అవసరం వుంది. ఆ సందర్భంగా పెంచిన విద్యుత్ ఛార్జిలను, రోల్ బ్యాక్ కావలసిన అవసరం వుంది. కాబట్టి, దయచేసి, దాని విషయం మనం ఆలోచన చేయాలి – మాట్లాడవలసిన అవసరం వుంది అందువల్ల మీరు క్వశ్చన్ అవర్‌ను నడుపకుండా అత్యంత ప్రధానమైన వరదల గురించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. కోట్లాదిరూపాయలు నష్టం అయింది. వరద నీటిలోనే ఇంకా ఎంతో మంది వున్నారు – తినడానికి తిండి లేదు – ప్రభుత్వం హెలికాప్టర్ ద్వారా ఆహారం అందని వారు ఇంకా ఎంతో మంది వున్నారు. చాలా మంది ఇంకా చెట్లమీద వున్నారు. ఈ పరిస్థితుల్లో పెంచిన విద్యుత్ ఛార్జీలను ప్రజలు ఏరకంగా చెల్లిస్తారు? దయచేసి ఆలోచించాల్సిన అవసరం వుంది. ఇంతకు ముందు మిరు కుడా సమ్మె చేశారు.

ఉ.8.50

ఈ హవుస్‌లో మీరు కూడా ఒకప్పుడు సమ్మె చేశారు. అప్పటి స్పీకర్ గారు ' నా ఎం.ఎల్.ఎలు సమ్మె చేస్తున్నారు, నిద్రాహారాలు లేకుండా ఉన్నారు, నేను ఇంటికి ఎట్లా పోతాను' అని మీ వద్దకు వచ్చి, మీ విషయాలు ఆలోచించిన సందర్భాలున్నాయి. ఈ ప్రభుత్వం దీనిని గుర్తించాలి. మేము అపోజిషన్ వారం అయినంతమాత్రాన ముఖ్యమంత్రి గారు మా ఎం.ఎల్.ఎలలో ఒక్కరిని కూడా పరామర్శించలేదు. ఇది చాలా దురదృష్టకరం.

[ అధికార పార్టీ నుండి అంతరాయం ]

రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 90 మంది శాసన సభ్యులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే, చాలా మంది హాస్పటలైజ్ అయితే, కొందరికి గుండె జబ్బులు వచ్చిన సందర్భాలు ఉంటే కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది . ప్రజాస్వామికంగా చేస్తున్న నిరసన దీక్షలను ప్రభుత్వం అప్రజాస్వామికంగా భంగం చెయ్యడానికి చేస్తున్న కార్యక్రమాలు చాలా దారుణం . ప్రజాస్వామ్యంలో ఇటువంటి నిరసనలు, నిరాహార దీక్షలు చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు నిర్వహించడంలో తప్పేమీ లేదు. ఈ పరిస్థితిలో మా వాళ్లనందరినీ చిత్రహింసల పాలు చేసి, లారీలు రాకుండా నిర్బంధించడం, రకరకాలుగా ఇబ్బందులకు గురి చెయ్యడం జరుగుతోంది.

అధ్య క్షా, మైక్ కట్ చేశారు. ఎందుకు మైక్ ఇవ్వరు? నన్ను పూర్తి చెయ్యనివ్వండి.

మేడమ్ స్పీకర్ః ఎంత సేపు మాట్లాడుతారండీ? క్వశ్చన్ అవర్ కానివ్వండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మైక్ ఇవ్వరు. ఎట్లా? ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. దయచేసి చెప్పనివ్వండి.
ఈ రాష్ట్రప్రభుత్వం చేస్తున్న దమననీతి ఏ విధంగా ఉందో దయచేసి తమరు ఆలోచించాలి. వేలాది మంది కార్యకర్తలు సిటీకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారేమీ ప్రభుత్వ సొమ్ముతో రావడం లేదు. వారు కష్టపడి సంపాదించుకున్న డబ్బుతో బస్సులలో, రైళ్లలో వస్తుంటే స్టేషన్ వద్దనే వారిని నిర్బందిస్తున్నారు. ఒకవైపున మంత్రిగారు పట్టుబట్టి సభను నడిపితీరాలని ప్రయత్నం చేస్తున్నారు.

ఃఇంటరప్షన్స్ః

నేడు చేస్తున్న నిరాహార దీక్షలు, చలో అసెంబ్లీలు ప్రజాస్వామ్య చరిత్రలో తప్పేమీ కాదు. గతంలో మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చేశారు. ఏమిటి మేడమ్, మళ్లీ మైక్ కట్ చేశారు? మైక్ ఎట్లా ఆపుతారు. మైక్ ఇవ్వండి.

ఃప్రతిపక్ష పార్టీ నుండి అంతరాయంః

మేడమ్ స్పీకర్ః నో. ఇంద్రసేనారెడ్డిగారూ మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః మేడమ్, ఈ వరదల విషయంలో మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దీని విషయంలో రామకృష్ణుడు గారు మాట్లాడుతూ ఇంతకు ముందే దీని మీద డిస్కస్ చేశాము. 24,25 తేదీలలో చ ర్చించాము. మళ్లీ 26న కూర్చున్నాము. ఆ రోజే చర్చించాము అన్నారు. బాగానే ఉంది. కానీ మేము అనేది మళ్లీ ఫ్రెష్‌గా బే ఆఫ్ బెంగాల్‌లో డిప్రెషన్ వచ్చింది. మళ్లీ ఆల్‌రెడీ వరంగల్, భద్రాచలం ప్రాంతాలలో గోదావరి ఉప్పొంగుతోందని వార్నింగ్ కాల్స్ వచ్చాయి. అప్పుడే కొందరు కొట్టుకుపోయారు. కొందరు చనిపోయారు. ఈ మాట అంటే అంతకు ముందే చర్చించాము అనడం భావ్యం కాదు. వరదలు వచ్చాయి. మళ్లీ డిప్రెషన్ వచ్చింది. ఆలారమింగ్ సిట్యుయేషన్ ఉంది. అయినా కూడా ముందే చర్చించామని వారు అనడం బాగాలేదు. ప్రభుత్వానికి ఇది సరైనది కాదు. ఇది చాలా ముఖ్యమైనది. ఆల్‌రెడీ 150 మంది పోయారు. కనీసం క్రొత్తగా వచ్చిన డిప్రెషన్ వల్ల ప్రజలు చనిపోకుండా, ఆస్థి నష్టపడకుండా చెయ్యడానికి మనం చర్చించాలి, ప్రభుత్వం ఏం చేస్తున్నదో, ఏం

చెయ్యాలో మా సజెషన్స్ తీసుకోవాలి అనేది కోరుకుంటూ, ఆల్‌రెడీ చర్చించామని చెప్పడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. వెంటనే క్వశ్చన్ అవర్ వాయిదా వేసి, వరద పరిస్థితిపై చర్చను టేకప్ చెయ్యాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, నేను చాలా కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. వద్దు అని నేను అనలేదు. ఈ రోజు కూడా డిస్కస్ చేద్దామనే నేను అన్నాను. ఇంద్రసేనా రెడ్డిగారు మరొక విధంగా చెప్పడం మంచిది కాదు. నేను అన్నాను, వరదలు వచ్చినప్పుడే దీనిని ఓపెన్ చేశాము. హవుస్‌లో మిగతా అజెండా రద్దు చేసి, ఆ రోజునే చర్చించాము, రిలీఫ్ యాక్టివిటీస్‌లో పాల్గొనాలని, మరుసటి రోజున సభకు సెలవు కూడా ప్రకటించాము. పొలిటికల్ పార్టీల వారు రిలీఫ్ యాక్టివిటీలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చాము. మూడవ రోజున సిట్టింగ్‌లో క్వశ్చన్ అవర్ తరువాత మళ్లీ డిస్కస్ చేశాము. ఈ రోజు కూడా క్వశ్చన్ అవర్ తరువాత చర్చించడానికి మాకు అభ్యంతరం లేదనే చెప్పాను. రోజు రోజుకు ఫ్లడ్ సిట్యుయేషన్ చాలా సీరియెస్‌గా మారుతోంది. డిస్కస్ చెయ్యాలనేదే ప్రభుత్వ ఉద్దేశం . ఫ్లడ్స్ మీద చర్చిస్తే మాకేమీ అభ్యంతరం లేదు. క్వశ్చన్ అవర్ అందరికీ సంబంధించినది. అంతా క్వశ్చన్స్ వేస్తారు కనుక దీని తరువాత ఈ రోజు కూడా కంటిన్యూ చేద్దామనే అన్నాను తప్ప డిస్కస్ చెయ్యక్కరలేదు అని అనలేదు.

ః ప్రతిపక్ష పార్టీ నుండి అంతరాయంః

మేడమ్ స్పీకర్ ః క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందాము. దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః రెండు వేల మందికి పైగా చనిపోయారు. వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. ఇది ముఖ్యం అన్నారు. క్వశ్చనవ్ అవర్ సస్పెండ్ చెయ్యండి. దీనిలో తప్పేముంది? ఎన్ని సార్లు చెయ్యలేదు?

మేడమ్ స్పీకర్ః గం .9.30 కాగానే తీసుకుందాము. క్వశ్చన్ అవర్ కానివ్వండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః దయచేసి నన్ను ఎలవ్ చెయ్యండి. మేము చెప్పేది వినండి. తరువాత మీరు నిర్ణయం తీసుకోండి. అటువైపున వారికి ఎన్ని సార్లు మైక్ ఇచ్చారండీ? మాకు ఒక్కసారి కూడా సరిగ్గా ఇవ్వరు. వినడానికి కష్టం ఏమిటి?

ః అధికార పక్షం నుండి అంతరాయంః

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందాము. ముందు మీరు కూర్చోండి. అరగంటలో అయిపోతుంది కదా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః క్వశ్చన్ అవర్ అంత ముఖ్యం కాదు. ఇది ముఖ్యమైన ఇష్యూ.

ః కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు. ః

మేడమ్ స్పీకర్ః ముందు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. ఇక్కడకు వచ్చి మాట్లాడే లోపు అయిపోయేది కదా? వెళ్లండి.

ః పోడియం వద్దనున్నసభ్యుల నుండి తీవ్ర అంతరాయం ః

మేడమ్ స్పీకర్ః ఏమిటిది? నన్ను త్రెటెన్ చేస్తారా? మీ స్థానాలకు వెళ్లండి. క్వశ్చన్ అవర్ కాగానే తీసుకుందామని చెప్పాను కదా?

ఉ.9.00

మీరు ఇక్కడకు వచ్చి ఇలా చేసే బదులు కూర్చుంటే అయిపోతుంది కదా? దయచేసి కూర్చోండి. నేను అందరినీ ఎలౌ చేస్తాను. ఇది కరక్టు కాదు.

(అంతరాయం)

అరగంటలో క్వశ్చన్ అవర్ అయిపోతుంది. దాని తరువాత హెవీ రెయిన్స్ పైన డిస్కషన్ చేద్దాము. నేను తప్పకుండా ఎలౌ చేస్తాను. అరగంటలో క్వశ్చనవర్ ఫినిష్ చేద్దాము. దయచేసి కూర్చోండి.

( కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి హెవీ రెయిన్స్‌కు సంబంధించి డిస్కషన్ ఎలౌ చేయాలి. అన్న నినాదాలు)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- మేడమ్ సభ్యులు నిరాహార దీక్షలు చేసి నిలబడలేని స్థితిలో ఉన్నారు. దయచేసి అర్థం చేసుకోండి. ఫస్ట్ డిస్కషన్ ఎలౌ చేయండి.

మేడమ్ స్పీకర్:- హెవీ రెయిన్స్ పైన నేను తప్పకుండా ఎలౌ చేస్తాను.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి క్వశ్చన్ అవర్ ఎందుకండి అన్న ప్రశ్నలు)

దయచేసి కూర్చోండి. అరగంటలో క్వశ్చనవర్ అయిపోతుంది కదా? తరువాత హెవీ రెయిన్స్ పైన మాట్లాడవచ్చు కదా? దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ఈ విధంగా చేయడం మంచిది కాదు. ఆల్‌రెడీ 9.05 అయింది.

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి క్వశ్చనవర్ ఇంపార్టెన్స్ ఏముంది)

అందుకే క్వశ్చనవర్ అరగంటలో పూర్తి చేద్దాము. 9.30 గంటలకు రాష్ట్రంలో ఉన్న హెవీ రెయిన్స్ పైన తప్పకుండా డిస్కషన్ తీసుకుందాము. ఐ విల్ డెఫినెట్లీ ఎలౌ యు. దయచేసి వెళ్లి కూర్చోండి.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి దయచేసి క్వశ్చనవర్ సస్పెండ్ చేయండి)

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, గత రెండు రోజులు ఫ్లడ్స్ పైన చర్చ చేశాము. రెండు రోజుల పాటు సీరియస్‌గా డిస్కస్ చేశాము. ఆ రోజు ఒక్క సభ్యుడు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి హాజరు కాలేదు. వారిలో ఎవరూ పార్టిసిపేట్ చేయలేదు. అంత సీరియస్ డిస్కషన్ హౌస్‌లో జరిగినా అప్పుడు ఒక్కరు కూడా రాలేదు. ఇప్పుడు కూడా క్వశ్చనవర్ తరువాత వారి అభిప్రాయం

చెప్పవచ్చు. ప్రభుత్వం తన అభిప్రాయం చెబుతుంది. ఈ ప్రభుత్వం సీరియస్‌నెస్‌ను నోట్ చేసింది కాబట్టే ఈ రోజు కూడా ఫ్లడ్స్ పైన డిస్కస్ చేయడానికి సిద్ధంగా ఉంది. దానిలో మీరు పార్టిసిపేట్ చేయండి. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. మీరు బయట ఉన్న పరిస్థితి కుడా పట్టించుకోకుండా అంత సీరియస్ డిస్కషన్ ఇక్కడ జరుగుతుంటే మీరు సభకు కూడా రాని పరిస్థితులు ఉన్నాయి. ఈ రోజు వచ్చారు. సంతోషం. ఫ్లడ్స్ మీద మాట్లాడండి. అరగంట ఓపిక పడితే అయిపోతుంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- దానిని గురించే ఈ హౌస్‌కి వచ్చాము.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఈ రావడం ఫస్ట్ డే వచ్చి ఉంటే బాగుండేది. ప్రజలు అందరూ అప్రీషియేట్ చేస్తారు. రెండు రోజులు డిస్కషన్ అయిన తరువాత ఈ రోజు వచ్చి రెడ్డి వచ్చే మొదలు పెట్టు అంటే మొదలు పెట్టడానికి మేము సిద్ధంగానే ఉన్నాము. మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ జె .సి.దివాకరరెడ్డి:- అప్పుడు మేము హాస్పిటల్‌లో ఉన్నాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- గత రెండు రోజులుగా డిస్కస్ చేయడం జరిగింది. మళ్లీ కూడా డిస్కస్ చేద్దాము. నేను తప్పకుండా ఎలౌ చేస్తాను. క్వశ్చనవర్ తరువాత తప్పకుండా ఎలౌ చేస్తాను. దయచేసి కూర్చోండి. ప్లీజ్ నేను ఎలౌ చేస్తాను కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- ఎప్పుడో ఎలౌ చేసే బదులు ఇప్పుడే ఎలౌ చేయండి. మేము ఫ్లడ్స్ గురించి డిస్కస్ చేయడానికే వచ్చాము. అందుకే క్వశ్చనవర్ సస్పెండ్ చేయమని అడుగుతున్నాము. Both Government and yourself have agreed that it is an important issue. So please allow our Adjournment Motion.

మేడమ్ స్పీకర్:- అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజఅలవ్డ్. రాష్ట్రంలో భారీ వర్షాలు వచ్చాయి. దాని విషయంలో తప్పకుండా నేను ఎలౌ చేస్తాను.

(కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచి భారీ వర్షాలు, కరెంటు రెండూ ముఖ్యమైన విషయాలే అన్న నినాదాలు)

(అంతరాయం)

శ్రీ ఎన్. వరద రాజులు రెడ్డి:- వరదల వల్ల ప్రజలు చాలా నష్టపోయారు.. ప్రజలను ఆదుకోవాలి కదా?

మేడమ్ స్పీకర్:- ఇప్పుడు 9.10 అయింది. క్వశ్చనవర్ 15 నిముషాలలో అయిపోతుంది. మీరు ఇక్కడ నిలబడి అనవసరంగా టైం వృధా చేస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి క్వశ్చనవర్ ఎందుకు మేడమ్? ఫ్లడ్స్, కరెంటూ రెండు విషయాలూ ముఖ్యమైనవే కదా? అవి తీసుకోండి అన్న మాటలు)

మేడమ్ స్పీకర్:– దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– మమ్ములను ఎలౌ చేయండి. ఇంత స్టబర్న్‌గా ఉంటే ఎలా మేడమ్. ఇంతపట్టుదల ఎందుకు? ఇంత పంతాలు పట్టింపులు ఎందుకు? మేడమ్, మీరూ, ప్రభుత్వం ఎందుకు ఇంత పంతాలకు, పట్టింపులకు పోతున్నారు? ఎలౌ చేయకుండా ఎందుకు పట్టుదల పడుతున్నారు?

మేడమ్ స్పీకర్:– 20 నిముషాలలో ఫినిష్ చేద్దాము. రాష్ట్రంలో ఉన్న ఫ్లడ్స్ పరిస్థితి గురించి డిస్కస్ చేద్దాము. ఆల్‌రెడీ రెండు రోజులు డిస్కస్ చేయడం జరిగింది.
ఉ. 9–10

(పోడియం దగ్గర వున్న కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి ''క్వశ్చన్ అవర్ అంత ముఖ్యమా మేడమ్''. రాష్ట్రములో వరదలు వచ్చాయి. అందుచేత అది చర్చ చేయవలసిన పరిస్థితి అవునా, కాదా అని ప్రశ్నలు)

మేడమ్ స్పీకర్:– పాపారావుగారు మీరు దయచేసి మీ స్థానానికి వెళ్లి కూర్చోండి.

(శ్రీ ఆర్. పాపారావుగారు'' వెల్'' లోకి వెళ్లి కూర్చున్నారు)

(పోడియం దగ్గర వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల ''ఇప్పుడున్న పరిస్థితులలో కరెంటు బిల్లులు కూడా ప్రజలు కట్టుకోలేని పరిస్థితులలో వున్నారు. ఇవన్నీ వుండగా ఇప్పుడు క్వశ్చన్ అవర్ అంత ముఖ్యమా? గోదావరి నది ఉప్పొంగిపోతున్నది , కాబట్టి క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేసి వరద మీద చర్చ చేపట్టవలసింది అన్న మాటలు)

మేడమ్ స్పీకర్:– నేను గౌరవ సభ్యులను రిక్వస్ట్ చేస్తున్నాను. దయచేసి సభ్యులందరు వారి, వారి సీట్లలోకి వెళ్లి కూర్చుంటే బాగుంటుంది. నా మాట వినండి. మీరు ఇలా వచ్చి కూర్చునే బదులు అక్కడే వుంటే క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేసుకునే వాళ్లము.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– పాయింట్ ఆఫ్ ఆర్డరు మేడమ్.

మేడమ్ స్పీకర్:– వాట్ ఈజ్ యువర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– తమరి పర్మిషన్ లేకుండా ట్రెజరీ బెంచెస్ వారు లేస్తూనే మైకు ఇస్తారు. ప్రతిపక్షపార్టీ వాళ్లు మాట్లాడడానికి లేస్తే మైకు ఇవ్వరు. ఇదేమిటి అధ్యక్షా?

మేడమ్ స్పీకర్:– నేను అప్పీల్ చేస్తున్నాను. దయచేసి వినండి. మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. హెవీ రైన్స్ పైన చర్చ చేద్దాము.

SRI P. ASHOK GAJAPATHI RAJU:Madam, I want to draw your attention to Proviso(v) to Rule 65 of Rules and Procedure and Condut of Business in the Andhra Pradesh Legislative Assembly: Rule 65 says like this: 'The right to move the Adjourment of the Assembly, for the purpose of discussing a

definite matter of urgent public importance shall be subject to the following restrictions viz., ' The Proviso (v) reads like this: 'The motion shall not revive discussion on a matter which has been discussed in the same Session.' It is very clear. For 7 days we have discussed the issue of price hike. Now, people are reeling under floods. They need relief and succour.

మేడమ్ స్పీకర్:- వరదల పైన చర్చ చేయడానికి నేను అనుమతి ఇస్తాను. దయచేసి వినండి. ఇక్కడ కూర్చునే బదులు అక్కడే కూర్చుని వుంటే 9-30 కంతా క్వశ్చన్ అవర్ అయిపోయేది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- చంద్రబాబునాయుడుగారు, మీ రు ఆయనను ప్రక్కన పెట్టుకున్నంతవరకు హౌస్‌ను నడపలేరు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు):- రెవిన్యూ మంత్రిగారు కనపడడం లేదని అన్ని పత్రికలు వ్రాస్తున్నాయి.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- మా రెవిన్యూ మంత్రిగారు వరదలలో తిరిగి, తిరిగి ఆయన వాయిస్ తగ్గిపోయి నీరసపడిపోయారు. కానీ ఇక్కడ మనం చూస్తున్నాము, నిరాహారదీక్షబూని 11 రోజులు అయినా వాళ్ల వాయిస్ వీక్ కాలేదు. పర్సనాలిటీస్ తగ్గలేదు.

(పోడియం దగ్గర వున్న కాంగ్రెస్ సభ్యులు వాయిదా తీర్మానాన్ని ఎలౌ చేయమని నినాదాలు )

మేడమ్ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌ను ఎందుకు వద్దంటున్నారు. 15 నిమిషాలలో క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేసుకుందాము. దయచేసి కూర్చోండి. రాష్ట్రంలో వచ్చిన వరదలపైన చర్చ చేయడానికి అనుమతి ఇస్తాను. గం.9-30కు క్వశ్చన్ అవర్ అయిపోతుంది. ఎందుకు పంతాలకు పోతారు? 15 నిమిషాలు ఓపిక పట్టలేరా? ఇక్కడ కూర్చుండే బదులు అక్కడే కూర్చుని వుంటే మనం క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకునే వాళ్లము. నేను ఎలౌ చేయను అని అనడం లేదు. ఎలౌ చేస్తాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- వేలాది మంది కార్యకర్తలు వర్షములో తడుస్తూ రోడ్ల మీద వున్నారు.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

(పోడియం దగ్గర వున్న కాంగ్రెస్ శాసన సభ్యులు '' మేము కూర్చోమనే విషయం తమరికి కూడా తెలుసు మేడమ్. ముఖ్యమైన విషయాల మీద చర్చించవలసిన అవసరం వున్నది '' అన్న మాటలు)

( అదే తరుణంలో అధికార పక్షం నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి):- 11 రోజుల నుంచి నిరాహార దీక్షలో వున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో వరద పరిస్థితి తీవ్రంగా వున్నది. ఇలా ముఖ్యమైన విషయాలు వున్నప్పుడు క్వశ్చన్ అవర్ ముఖ్యం అంటారా మేడమ్. అక్కడ నిరాహార దీక్షలో

కాంగ్రెస్ వారు వున్నప్పుడు, ఇక్కడ వీరు మూడుపూటలా తిని దాని గురించి ఇబ్బంది లేదనడం ఎంత వరకు సమర్ధనీయం? ఇంగిత జ్ఞానం వుండాలి? తోటి శాసన సభ్యులతో బిహేవ్ చేసే పద్ధతి ఇదేనా? రూలింగ్ పార్టీ వాళ్లు ఎందుకు వున్నారు? మేము చేసేది అప్రజాస్వామ్యం, వారు చేసేది ప్రజాస్వామ్యమా?బాధ్యతలు మరచిపోకుండా గుర్తించి పని చేయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఇలా తగాదాలు పెట్టుకుంటే ఊరుకునేది లేదు.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:- తోటి శాసన సభ్యులతో మాట్లాడే పద్ధతి ఇదీనా? తమరే ఆలోచించాలి మేడమ్.

(పోడియం దగ్గర వున్న కాంగ్రెస్ సభ్యులు ''వరద మీద చర్చ చేపట్టండి, క్వశ్చన్ అవర్‌ను అయినా, లేకపోతే మమ్ములను అయినా సస్పెండ్ చేయండి'' అన్న మాటలు)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ప్రతి రోజు ఇలా రావడం, క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేయమని అనడం పద్ధతి కాదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- తమరు వారికి మైకు ఇచ్చి చాలా అన్యాయం చేస్తున్నారు

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- దివాకరరెడ్డిగారు ఆయనకు నేను మైకు ఇవ్వలేదు. నేను ఆయనకు మైకు ఇవ్వలేదని దివాకరరెడ్డిగారికి మరొకసారి చెబుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఈ రకమైన సంస్కృతి మంచిది కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు:- దివాకరరెడ్డిగారు కోప్పడుతున్నారు. మేము సస్పెండ్ చేయమనే మాట అనలేదు. అక్కడి నుంచే ఆ మాట మా మంత్రిగారికి వినిపించింది. 'మమ్ములనందరిని సస్పెండ్ చేసి మీరే నడుపుకోండనే మాటలు ' అక్కడి నుంచే వినిపించాయి. దాని మీద రియాక్ట్ అయ్యారు. We are categorically saying that we do not want to suspend any Member. We want to discuss on the flood situation. So, they can participate in the debate.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ముఖ్యమంత్రిగారు శకునిలాంటి వారిని మీ క్యాబినెట్‌లో ఎందుకు పెట్టుకున్నారు. ఇంకా మీరు నాలుగు సంవత్సరాలు పరిపాలన సాగించాలి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- నేను ఎవ్వరికి మాట్లాడడానికి పర్మిషన్ ఇవ్వలేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మా పార్టీని అవమానపరిచే విధంగా అశోకగజపతిరాజుగారు మాట్లాడారు. దయచేసి మైకు ఇవ్వండి.
ఉ. 920

మమ్మల్ని అవమానపరిచే విధంగా అశోక్‌గజపతిరాజుగారు వ్యాఖ్యలు చేశారు . దయచేసి మాకు మైక్ ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్: నేను వారికి మైక్ ఇవ్వలేదు.

శ్రీ . జె.సి .దివాకర్‌రెడ్డి: ఇది ఆయన స్థాయికి తగింది కాదు, గౌరవమైనది కాదు.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి...Please resume your seats. Please resume your seats.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: మేడమ్ మాకు మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: మేడమ్ మీరు మాకు మైక్ ఇవ్వండి .I request my friends also to tell to give me mike.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలన్న నినాదాలు)
మేడమ్ మైక్ ఇవ్వండి.

MADAM SPEAKER: Please resume your seats. I am requesting you. I am appealing to you to please resume your seats.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: మేము కూడ మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాం, అప్పీలు చేస్తున్నాం, రెండు చేతులు జోడించి నమస్కరించి అడుగుతున్నాం మాకు మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ అయిపోనీయండి . దాని తరువాత తప్పకుండా ఫ్లడ్స్ విషయమై చర్చకు అలౌ చేస్తాను. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు, దానిని డిస్‌అలౌ చేశాను. రాష్ట్రంలో వచ్చిన ఫ్లడ్స్‌పైన మాట్లాడేందుకు నేను అలౌ చేస్తాను. I do not allow anybody to speak on other subject. Please resume your seats. దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: మేడమ్, వేలాది కార్యకర్తలు నడిరోడ్డుపై నిలబడి, వర్షానికి తడుస్తున్నారు. ఆరోగ్యాలు పాడైపోతున్నాయి. వారి గురించి చెప్పేది ఉంది. ఈ ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకొని, వేలాది కార్యకర్తలను నిర్బంధించింది. వెహికల్స్‌ను సీజ్ చేశారు. వారికో నీతి, మాకో నీతిని ఈ ప్రభుత్వం చూపిస్తున్నది.

మేడమ్ స్పీకర్: వరదలపై మాట్లాడేందుకు తప్పకుండా నేను అలౌ చేస్తాను.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: మేడమ్, హోమ్ మినిస్టర్‌గారు నిన్న చెప్పింది ఒకటి ఈ రోజు చేస్తున్నది మరొకటి . Even Telugu Sena is also employed. Now, the House is in disorder.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి. I am not allowing.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: పోలీసులు సరిపోక, తెలుగుసేన కార్యకర్తలను కూడ దించారు.

డా. ఎన్.జనార్ధన్‌రెడ్డి: మేడమ్, నాగార్జునరెడ్డి బెంచి మీద కూర్చొన్నారు.

శ్రీ కె .నాగార్జునరెడ్డి(కంభం): మీరు ఇక్కడకు వచ్చి చూసి మాట్లాడండి. మాకూ పద్ధతులు తెలుసు. నేను కూడ సీనియర్ శాసనసభ్యుడినే. బెంచి మీద కూర్చోలేదు. నేను ఆనుకొని నిలబడ్డాను అంతే. మీరు పెద్దగా మాట్లాడవలసిన పని లేదు. మీరు నాకు చెప్పవలసిన అవసరం లేదు. నేను ఇంతవరకు అసెంబ్లీలో నోరెత్తి మాట్లాడలేదు. మీరు మాట్లాడుతున్నారు అప్రజాస్వామ్య పద్ధతిలో. నీవు మంత్రిగా ఉండి అసెంబ్లీలో ఏ విధంగా సిగ్గుచేటుగా వ్యవహరిస్తున్నావో మేము చూస్తూనే ఉన్నాం . నీ పద్ధతి బాగాలేదు . నీవు జాగ్రత్తగా ఉండు. ఏది మాట్లాడినా వెకిలిగా మాట్లాడుతావు . మాకూ తెలుసు అసెంబ్లీ రూల్స్ గురించి. నువ్వు ఎప్పుడు మాట్లాడినా, చేతులు అటు, ఇటు తిప్పి మాట్లాడుతుంటావు. నీలో హుందాతనం ఏది? You show your mannerism. ఎప్పుడు చూసినా మ్యానరిజమ్స్‌తో మాట్లాడుతుంటావు. వెకిలి చేష్టలు చేస్తూ ఉంటావు. నీ సంగతి నాకు బాగా తెలుసు. కూర్చో..We know about you. We know about you.

శ్రీ ఎస్.పిచ్చిరెడ్డి(దర్శి): నువ్వు ఒక మంత్రిలాగా బిహేవ్ చేస్తున్నావా ? నీకు సభ్యత, సంస్కారం ఉందా?

శ్రీ కె.నాగార్జునరెడ్డి: కూర్చో, ఒకవైపు వరదలతో ప్రజలు బాధలుపడుతుంటే, వెకిలి చేష్టలు నీవు.

MADAM SPEAKER:Please. I am not allowing anybody.I have not given mike to anybody. I have not given mike to anybody.Mr. Nagarjuna Reddy, please resume your seat.

డా. ఎన్.జనార్ధనరెడ్డి: నేను ఎవరికీ భయపడను .

మేడమ్ స్పీకర్: జనార్ధనరెడ్డిగారు దయచేసి కూర్చోండి.

(అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: బజారు మనుష్యులుగా మాట్లాడుతున్నారు మంత్రులు .

డా. ఎన్ .జనార్ధనరెడ్డి: మీరు చేస్తున్నారు ఈహౌజ్‌ను బజారులాగా. మీరు ఇంతగా మాట్లాడుతున్నారంటే, మీకు ఎంత స్టామినా ఉందో, మీరు చేస్తున్న ఆమరణనిరాహార దీక్ష ఎటువంటిదో ప్రజలకు తెలుస్తునే ఉంది.

( కాంగెస్ సభ్యులు ఒక్కసారిగా , మంత్రినుద్దేశించి, '' రా ,మా బలం ఎంత ఉందో చూద్దువుగాని రా, ఛాలెంజ్ చేస్తున్నాం రా '' అని అన్నారు )

(అంతరాయం)

మేడమ్ స్పీక్పర్: దయచేసి కూర్చోండి..

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: దయచేసి మాకు మైక్ ఇవ్వండి.

MADAM SPEAKER:I have not given mike to anybody.  Please resume your seats.
ఉ.9.30

I have already given my decision on that.
మీరు ఎందుకు ఇలా చేస్తున్నారు?  మీరు మీ సీనియర్ శాసనసభ్యుల్ని అడిగి తెలుసుకోండి.  కొత్త శాసనసభ్యులు కాబట్టి పోడియం దగ్గరకు రావాలనుకుంటున్నారా? దయచేసి వెళ్లి కూర్చోండి.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి:  మీరు  మైక్ ఇస్తారా?

(ఈ దశలో తెలుగుదేశం శాసనసభ్యులనుండి అంతరాయం)

శ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి(పరిగి):  మేడమ్, ఈ సభలో ఏదైనా మాట్లాడాలంటే, మీ వైపు తిరిగి మాట్లాడాలి.  సభ్యుడి వైపు తిరిగి మాట్లాడటం ఏమిటి?

MADAM SPEAKER : I have to announce to the House that the Question Hour is already over. ముఖ్యమంత్రిగారు మాట్లాడండి,  దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: జె.సి.దివాకర్‌రెడ్డిగారు సహకరిస్తే, మీ వాళ్లందరికీ అప్పీలు చేస్తున్నాను వారిని కూర్చోమని చెప్పండి.

(శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి  పోడియం దగ్గర ఉన్న తమ శాసనసభ్యులను కూర్చోవలసిందిగా కోరుతున్నాను. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వచ్చారు)

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: ముఖ్యమంత్రిగారు అయిన తరువాత మాకు ఇవ్వండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇదే హౌజ్‌లో పవర్ గురించి మాట్లాడాం . ఫ్లడ్స్ గురించి మాట్లాడాం .  రెండు రోజులు ఫ్లడ్స్ గురించి మాట్లాడుకున్నాం .    అదే మాదిరిగా రెండు రోజులపాటు అసెంబ్లీని అడ్జర్న్ చేసుకుని, వరదకు గురైన ప్రాంతాల్లో తిరిగి, మళ్లీ అసెంబ్లీలో మాట్లాడుకున్నాం .  అయితే మళ్లీ కంటిన్యూగా వరదలు వచ్చాయి.  ఇంకా ఇబ్బందులున్నాయి. మీరు పర్మిషన్ ఇస్తే, ఏమి జరిగిందో చెపుతాను .  ప్రభుత్వానికి ఏ మాత్రం అబ్జెక్షన్  లేదు.  మీరు చర్చించిదామంటే, చర్చిద్దాం . ఈ రోజు ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాల్లో పరిస్థితి భయంకరంగా ఉంది. కాబట్టి చర్చకు అనుమతి ఇవ్వండి.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను మీరు అడ్మిట్ చేసి, చర్చ చేపడతారా?

మేడమ్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిస్‌అలౌ చేశాను.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: అదేమిటి?  you have to allow me.  ఇప్పుడు ఎలాగూ క్వశ్చన్ అవర్ లేదంటున్నారు.  కాబట్టి అడ్జర్న్‌మెంట్ మోషన్ అలౌ చేసి, చర్చ మొదలుపెట్టండి.   We are ready for that.   But before going to the subject matter.... ఈ రోజు హౌజ్‌లో అధికారపక్షంలో ఉన్న ....

మేడమ్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ అలౌ చేశాను. రాష్ట్రంలో నెలకొని ఉన్న వరద పరిస్థితిపై చర్చకు నేను అలౌ చేస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: దాని ఫలితంగానే పవర్ షైక్ తగ్గించమంటున్నాం . ఈ సందర్భంగా ప్రభుత్వం వైపు నుండి ఈ శాసనసభను సక్రమంగా నడుపుకోవలసిన బాధ్యత ముఖ్యంగా ప్రభుత్వంపై ఉంది. కాని దురదృష్టవశాత్తు, పార్లమెంటరీ అఫేర్స్ మినిస్టర్ రామకృష్ణుడుగారు మా సత్యాగ్రహం గురించి కామెంట్ చేసిన విధానం చాలా బాధాకరం . అప్రజాస్వామ్యం . అదేమాదిరిగా, జనార్ధన్‌రెడ్డిగారు మరింత ముందుకు పోయి, సభలో సభ్యులనుద్దేశంచి మాట్లాడిన విధానం కూడ చాల బాధాకరం, కష్టంగాను ఉంది. కాబట్టి దానికి వారు అపాలజీ చెప్పవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా, అక్కడ ఉన్నటువంటి అశోక్‌గజపతిరాజుగారు....

మేడమ్ స్పీకర్: నేను వారికి మైక్ ఇవ్వలేదండీ.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: నేను చెప్పవలసింది చెపుతున్నాను.వారికి మైక్ ఇవ్వడం సరైన పని కాదు నేను ఇందాకే మనవి చేశాను-- ఈ ప్రభుత్వాన్ని సక్రమంగా నడుపుకోవలసిన గురుతరమైన బాధ్యత మీ పైన ఉంది . మీ మంత్రులు ఈ రకంగా కామెంట్ చేస్తూ ఉంటే, మీరు మీ చెవుల్లో దూదో, సీసమో పెట్టుకుని, ప్రక్కనే కూర్చోవడం ఎంతవరకు న్యాయం? మీరు ఇంకా నాలుగు సంవత్సరాలు పరిపాలనను కొనసాగించనవలసి ఉంది. నాలుగేళ్ల లోపల మీరు పడిపోతారని మేము అనుకోం . వాస్తవాల్ని చెప్పవలసిన పని ఉంది. ఈ నాలుగేళ్లలో సభను సజావుగా నడిపించుకోవలసిన బాధ్యత మీ పైన ఉంది. మా నాగేందర్‌గారు ఎందుకు శకుని అని అన్నాడో తెలియదు కాని, అది యాదృచ్ఛికంగా అన్నా, అశోక్‌గజపతిరాజుగారిని చూసిన తరువాత అది వాస్తవమే అని అనిపిస్తున్నది. అదే విధం గా జనార్ధన్‌రెడ్డిగారిని అదుపులో పెట్టవలసిన బాధ్యత కూడ మీ పైన చాల ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ రకంగా కాకపోతే, సభ సజావుగా సాగదు. మేము గాంధేయవాద పద్ధతిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ ఉంటే, ఎగతాళిగా మాట్లాడటం ఎంతవరకు సమంజసం?

(అంతరాయం)

నేను చేయలేకపోయాను . నాలుగు రోజులు చేసి, డాక్టర్ల సలహా మేరకు మానివేశాను. బ్లడ్ షుగర్ 60 పర్సెంట్‌కు పడిపోయింది. దాంతో డాక్టర్ల సలహా మేరకు నేను హాస్పిటల్‌కు పోయాను. అంతే కాని మా సత్యాగ్రహం గురించి అపహాస్యం చేయవలసిన పనిలేదు. ఆ విధమైనటువంటి వ్యాఖ్యలు సరైనటువంటివి కాదు . గతంలో ఎన్.టిరామారావు చేసిన విధంగా మేము చేయటం లేదు . ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను, న్యాయమైన పద్ధతిలో మా శాసనసభ్యులందరూ కూడ దీక్ష చేస్తూ ఉంటే, ఈ విధంగా అపహాస్య పద్ధతిలో కామెంట్ చేయడం, దురుద్దేశ్యంతో కామెంట్ చేయడం మీకు మంచిది కాదు, ఈ ప్రభుత్వానికి మంచిది కాదు అని మనవి చేస్తున్నాను.దానికి వారు ఈ సభకు, శాసనసభ్యులకు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది. దాని తరువాతే మిగతా బిజినెస్ టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, గం . 9.30 ని. లోపల్ల క్వశ్చన్ అవర్ వస్తుంది అనుకున్నాం . క్వశ్చన్ అవర్ తరువాత, ఫ్లడ్స్ సిట్యుయేషన్ గురించి డిస్కస్ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు జరిగినవి రికార్డులోకి పోయినా, పోకపోయినా, దాని గురించి చర్చలోకి పోకుండా, ఎవరు ఎవరి గురించి మాట్లాడినా, అది వారి విజ్ఞతకే వదిలివేస్తూ, సభను ముందుకు వెళ్లే విధంగా మీరు

నిర్ణయం తీసుకోండి. ప్రజలందరూ మనల్ని చూస్తున్నారు. ఫ్లడ్స్ విషయం వదిలిపెట్టి మిగతా విషయాలు మనం చర్చించుకుంటే ఈ సభ పట్ల ప్రజలకు గౌరవం పోతుంది. కాబట్టి వెంటనే ఫ్లడ్స్ విషయమై చర్చ ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను అనుకున్నాను, దివాకర్‌రెడ్డిగారు చాల రీజనబుల్‌గా ఉంటారు అని . కాని అలా ఉండరని వారే ప్రూవ్ చేసుకున్నారు ఈ హౌజ్‌కు వచ్చి . చాల రోజుల తరువాత హౌజ్‌కు వచ్చారు, కాబట్టి క్వశ్చన్ అవర్ తరువాత ఫ్లడ్స్ గురించి మాట్లాడుతారు , చాల రీజనబుల్‌గా వ్యవహరిస్తారు అని అనుకొన్నాను. వారి మీద నాకు చాల నమ్మకం .బయట ఎట్లా ఉంటారో తెలియదు కాని, హౌజ్‌కు వచ్చిన తరువాత చాల రీజనబుల్‌గా ఉంటారు. నేను అనుకున్నాను అధ్యక్షా, బయట కూడ అక్కడ చేసే సత్యాగ్రహం నచ్చక ,ఆయన దానిని విరమించుకొని ఉంటారనుకున్నాను.

SRI J.C. DIWAKAR REDDY : Madam, this is not correct.

ముఖ్యమంత్రిగారు ఈ రకంగా కామెంట్ చేయడం వారి స్థాయికి తగింది కాదు. 8 కోట్ల ప్రజలకు ముఖ్యమంత్రిగా ఉంటున్న ఒక వ్యక్తి ఈ రకంగా దిగిజారిపోయి కామెంట్ చేయడం న్యాయం కాదు. ఎందుకు నేను ఈ మాట చెపుతున్నాను అంటే, నేను ఇంతకు ముందు మాటాడ్లినపుడే చెప్పాను, నేను నాలుగు రోజులపాటు సత్యాగ్రహం చేశాను. Madam, I am a diabetic patient. 60 పర్సెంట్ బ్లడ్ షుగర్ పడిపోయింది. కీటోన్ బాడీస్ ఏర్పడటంతో , ప్రాణం భయం కన్నా, కిడ్నీ చెడిపోవడం, మిగతా అవయవాలు దెబ్బతినడం వంటి ఈతి బాధలు వచ్చే ప్రమాదం ఉంది, మీరు దయచేసి ఆసుపత్రిలో చేరండి అని డాక్టర్స్, తరువాత మిగతా ఫ్రెండ్స్ అడ్వయిజ్ చేసిన తరువాత నేను హాస్పిటల్‌లో చేరాను తప్ప, సత్యాగ్రహం నచ్చక కాదు. మమ్మల్ని మూడుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నుకొని ఇక్కడకు ప్రజలు పంపారు. ఆ విధంగా పంపించిన తరువాత, వారి బాధలు గురించి ఇక్కడ చెప్పవలసిన బాధ్యత మాపైన ఉంది. మా ప్రాంతంలో ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబీకులున్నారు. వారి మీద ఈనాడు మీరు 125 శాతం పైగా విద్యుత్ ఛార్జీలు పెంచి, భారం వేశారు. వారికి ఉన్న బాధలను ఈ ప్రభుత్వానికి మీ ద్వారా తెలియచేయవలసిన బాధ్యత మా మీద ఉందా, లేదా అని అడుగుతున్నాను.

ఉ. 9.40

ఈ ప్రభుత్వం కుంటిది, గుడ్డిది, చెవిటిది అయినందువల్ల, అప్రజాస్వామిక పద్ధతులలో మీరు మమ్మల్ని సస్పెండు చేసి బయటకు పంపిస్తే, విధిలేని పరిస్థితులలో ప్రాణ త్యాగం చేయడానికి సిద్ధంగా, మా సోదరులు 90 మంది ఎమ్మెల్యేలు ఈవేళ నిరవధిక నిరాహార దీక్ష చేస్తూ వుంటే, వారి మంత్రులేదో మాట్లాడేరంటే అర్థం చేసుకోగలం, కాని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వారే ఈ రకంగా మాట్లాడటం ఎప్పుడైనా జరిగిందా అని అడుగుతున్నాను. సానుభూతితో అర్థం చేసుకుని, దీక్షలని విరమింప చేయాల్సిన ముఖ్యమంత్రి గారే ప్రోవొకేటివ్‌గా వ్యాఖ్యలు చేస్తే , మరి రాష్ట్ర ప్రజలందరూ మీడియా ద్వారా చూస్తున్నారు. వారేమనుకుంటారో అని లేకుండా ఈ విధంగా మాట్లాడటం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-అధ్యక్షా, దివాకరరెడ్డి గారు డెప్యూటీ లీడరుగా ఈ రోజు వచ్చి, ఫ్లడ్స్ మీద చర్చించాలన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి గత ఐదారు రోజులుగా రాష్ట్రం అంతా వర్షాల వల్ల, వరదల వల్ల అతలాకుతలమై జనజీవనం స్తంభించిపోయి ఎన్నో ఇబ్బందుల్లో ఉంటే, రెండు రోజులు హౌసులో డిస్కస్ చేసి, తర్వాత రాష్ట్రం అంతా రిలీఫ్ ఆపరేషన్సు కోసం మంత్రులంతా జిల్లాలలో ఉంటూ 24 గంటలూ అవస్థలు పడుతూ ఉన్నారు. ఈరోజు మేము వెనక్కి పోవడం లేదు. కాని దానిని వక్రీకరించే పరిస్థితి మాత్రం బాధాకరమని చెప్పాను. దివాకరరెడ్డి గారు రీజనబుల్‌గా ఉంటారు, మరి వారే ఈ విధంగా మాట్లాడారని చెప్పాను తప్ప ఇంకో ఉద్దేశం కాదు. అది గుర్తు పెట్టుకోవాలి. కనీసం ఆత్మవిమర్శ చేసుకుంటే, మరి మీ ఎ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరీ వోరా గారు ఇక్కడకు వచ్చినపుడు ఫ్లడ్సు ఈ విధంగా ఉంటే కనీసం ఒక్క రోజు గడపకుండా పోతే, మీ పార్టీ చిత్తశుద్ధిని గురించి ప్రజలేవిధంగా ఆలోచిస్తారు? నేను దానికోసం పోవడం లేదు. ఏమి జరిగిందో చెబుతాను. మీరు

చర్చించండి. ఇంకా ప్రభుత్వం ఏం చెయ్యాలో చెప్పండి. నేను సిద్ధంగా ఉన్నాను. ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– అధ్యక్షా,అధ్యక్షా .. ..

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు ః– దివాకరరెడ్డి గారూ మీరు చాలా సమయం తీసుకున్నారు. మీరింక కూర్చోవాలి. ఫ్లడ్స్ గురించి వీరికి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుసు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– సభలో లేని వారి గురించి మాట్లాడేరు. మా పార్టీ నాయకుల గురించి వ్యాఖ్యానించారు.

మేడమ్ స్పీకర్ ః– దివాకరరెడ్డి గారూ, వారిని మాట్లాడనివ్వండి, దయచేసి. తర్వాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు ః– సమాధానం చెబుతాను. స్టేట్‌మెంటు ఇవ్వమన్నారు, ఇచ్చేక మీరు మాట్లాడండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– రికార్డుల నుంచి తొలగించమనండి వారి పేరు.

మేడమ్ స్పీకర్ ః–దివాకరరెడ్డి గారూ, మీకూ అవకాశం ఉంటుంది. విషయాలు వారిని చెప్పనివ్వండి. తర్వాత మీరు అడగండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– ముఖ్యమంత్రి గారు వోరా గారి గురించి ప్రస్తావించారు. మా లీడరు గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే..

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు ః– మీ స్పీచ్‌లో మీరు కవర్ చేయండి. చర్చకు అనుమతించారు. ప్రభుత్వం ఏమీ భయపడిపోవడం లేదు. మీరు కూర్చోండి. Please you can do it afterwards. I have no objection.

SRI J.C. DIWAKAR REDDY : Madam, you have to allow me.

మేడమ్ స్పీకర్ ః– తర్వాత చెప్పండి.

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు ః– అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నన్ను పూర్తి చేయనివ్వండి. తర్వాత వారిని మాట్లాడనివ్వండి.

మేడమ్ స్పీకర్ ః– దివాకరరెడ్డి గారూ, ముందు వారిని పూర్తి చేయనివ్వండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :– సభలో లేని వారి గురించి మాట్లాడి, వారా విధంగా చేశారని కామెంట్ చేస్తే...

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :– నేను కామెంట్ చేయలేదు. అధ్యక్షా, దివాకరరెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు చర్చ కావాలన్నారు. చర్చకు ఒప్పుకున్నాం . ముందుకు వచ్చాం . నా స్టేట్మెంట్ ఇవ్వనివ్వండి. ఏం జరిగిందో చెప్పనివ్వండి. మీకు కూడా అవకాశం ఉంది. మధ్యాహ్నం 1.30 గంటల వరకూ చర్చించుకుందాం . ఎవరెవరు ఏం చేశారో చర్చించుకుందాం .

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :– మా నాయకుల గురించి కామెంట్ చేస్తే, ... how can we keep quiet . There is every need to answer. Madam, you have to come to our rescue.

మేడమ్ స్పీకర్ :– దివాకరరెడ్డి గారూ, వారిని పూర్తి చేయనివ్వండి. తర్వాత మీకు అవకాశం ఇస్తాను. తప్పకుండా మాట్లాడుదురు గాని.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :– మా నాయకుల మీద కామెంట్ చేయడం తగదు. సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. Please allow me to answer that point. అధ్యక్షా, ఈవేళ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. వారికొక్కరికే ఈ బరువు బాధ్యతలు లేవు. మెయిన్ అపోజిషన్ పార్టీగా మాకు కూడా బాధ, విచారం ఉన్నాయి. వోరా గారు వచ్చింది కేవలం పార్టీ వర్కు పైననే గాని మరొకటి కాదు. అట్లాగే నిన్న వచ్చిన సెంట్రల్ కమిటీ, ఈ ప్రభుత్వం వీరికి ఉన్న యంత్రాంగమూ అన్నీ పెట్టుకుని, రూ.340 కోట్లు సహాయం కోరితే, మా కాంగ్రెసు పార్టీ, మేము మా సర్వే ద్వారా మాకు వచ్చిన వివరాల ప్రకారం రూ.400 కోట్లు ఈ రాష్ట్ర ప్రజలకు సహాయం అందించాలని కోరాము. దీనిలో కాంగ్రెసు పార్టీ ఏ మాత్రం వెనక్కి పోయే పరిస్థితి లేదు. వోరా గారు వచ్చింది పార్టీ పనికి. మరి మీ నాయకులు, ఎం పిలు, మంత్రులు వచ్చారు, ఎంతమంది తిరిగేరు? నిరాహార దీక్షలో ఉన్నప్పటికీ మా ఎంఎల్ఏలు వరద ప్రాంతాలకు పోయి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ, ఈ రోజు అసెంబ్లీకి వచ్చాం తప్ప, మరి మీ వాళ్లు ఎంతమంది వెళ్లారు? కరెంటు దెబ్బకి, వరద దెబ్బకి భయపడిపోయి, హైదరాబాదు ఎంఎల్ఏలు ఎంతమంది తిరిగారు? వోరా గారు ఈ సిటీలో ఉన్నపుడు కొన్ని ప్రాంతాలకు పోయి వరద పరిస్థితులు చూశారు. అంతే కాకుండా ఏ పార్టీ నాయకులైనా సరే, వారిని కించపరిచే విధంగా సభలో మాట్లాడటం ముఖ్యమంత్రి గారికి తగదని మనవి చేస్తున్నాను. అందుకు వారిని క్షమాపణ కోరను గానీ, ఇకముందైనా తెలుసుకుని విజ్ఞతతో వ్యవహరించాలని కోరుతున్నాను. అదే సమయంలో వరద గురించి మాట్లాడదామంటున్నారు. ముందు ఇది క్లారిఫై చేయండి, మేమిచ్చిన అడ్జర్నుమెంటు మోషను ఏమైంది?

మేడమ్ స్పీకర్ :– సభ్యులకు తెలియజేయడం జరిగింది. అడ్జర్నుమెంటు మోషన్నును నేను డిస్ అలవ్ చేయడం జరిగింది. అయితే రాష్ట్రంలో హెవీ రెయిన్సు వల్ల నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, దానిని డిస్కస్ చేయడానికి ఎలవ్ చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :– అడ్జర్నుమెంటు మోషనును ఎలవ్ చేయాలన్నాము, ఎందుకంటే రాష్ట్ర ప్రజల పరిస్థితులను దేశంలో వారందరికీ తెలియజేయాలనే తప్ప మరొకటి కాదు. కాబట్టి అడ్జర్నుమెంటు మోషనును ఎలవ్ చేయాలి. వరదల మీద కూడా డిస్కస్ చేయాలి. అయితే కేవలం వరదల వల్లనే కాదు, రాష్ట్ర ప్రజలు 800 కోట్ల మందిపై ఎలక్ట్రిసిటీ ఛార్జీల భారం పడింది.

( కాంగ్రెసు సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి ''అడ్జర్న్మెంటు మోషనును ఎలవ్ చేయండి'' అని నినాదాలు)

MADAM SPEAKER : I have already told you that your Adjournment Motion has been

disallowed.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, నేను మరొకసారి హౌసులో ఉన్న రూలింగ్ పార్టీ వారిని, మేజర్ అపోజిషన్ కాంగ్రెసు పార్టీ వారిని రెక్వెస్టు చేస్తున్నాను. ఈరోజు మొత్తం రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కూడా వరదలలో ఇరుక్కుని చాలా ఇబ్బందులు పాలవుతున్నారు. దాన్ని గురించి టెక్నికాలిటీస్‌లోకి పోకుండా, వారి సంగతి మాట్లాడదామని ఇరుపక్షాలను కోరుతున్నాను. అదే విధంగా, ఒకరిని ఒకరు ప్రొవోక్ చేసే విధంగా మాట్లాడకుండా, వరదల పరిస్థితి గురించి, ప్రభుత్వం నుంచి వినాలని ఉంది. వెంటనే ఏ రకమైన చర్యలు తీసుకున్నారో తెలుసుకుని, మా వైపు నుంచి ఉన్న ప్రపోజల్సును కన్సిడర్ చేస్తారా అనే అభిప్రాయంతో ఉన్నాం .
ఉ .9.50
ఇటువైపు ఉన్న దివాకర రెడ్డి గారిని, అటువైపు ఉన్న ముఖ్యమంత్రిగారికిని ఇద్దరినీ కూడా ఈ చర్చ కొనసాగడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను . వారు వారి సభ్యులను వెనుకకు పిలిపించాలి . చర్చకు అడ్డు పడితే మనపైన తప్పుడు సమాచారం ప్రజలకు పోతుంది . వరదలకు ప్రాధాన్యత ఉందా లేదా చెప్పండి . వరదల గురించి చర్చించాలా లేదా చెప్పండి . ముఖ్యమంత్రిగారు ముందు రిపోర్టు ఇస్తామని అంటున్నారు . ఇవ్వనివ్వండి . టెక్నికాలిటీస్ లోకి ఎందుకు ? చర్చ ప్రారంభం కానివ్వండి . తరువాత క్లారిఫికేషన్లలో ఎలాగూ మీరు అడుగవచ్చు . దివాకర రెడ్డిగారికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను . వరదల గురించి ప్రభుత్వ ప్రకటన పూర్తి కానివ్వండి . ముఖ్యమంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకొన్నారో చెప్పనివ్వండి . తరువాత మన వైపు నుండి ఏ క్లారిఫికేషన్లు అడగాలో అడుగుదాము . చర్చ పూర్తయేందుకు సహకరించండి . ఇప్పటికి సభ ప్రారంభం అయి గంట ఇరవై నిముషాలయింది .

( కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు వెల్‌లోకి వచ్చి తమ అభ్యంతరం వ్యక్తం చేయసాగారు . )

మేడమ్ స్పీకర్: వరదలు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను గురించి చర్చించాలని చెప్పడం జరిగింది . ఇది చాలా ముఖ్యమైనది . I have disallowed the adjournment motion.

శ్రీ జె . సి దివాకర రెడ్డి : మీరు మైక్ ఇస్తే వారిని వెనుకకు పిలిపిస్తాను .

// INTERRUPTIONS //

If you want to run like this then we have no objection. మీరు మైక్ ఇస్తే పిలిపిస్తాను .

మేడమ్ స్పీకర్: హౌస్ ఆర్డరులో ఎక్కడుంది ?

శ్రీ జె . సి దివాకర రెడ్డి : మీరు మైక్ ఇవ్వండి

(at this juncture, the Hon'ble Members from Congress Party who were standing in the Well of the House shouted slogans " We demand roll back, We want roll back ")

అయితే మీ ఇష్టం . మీరు, ప్రభుత్వం, ప్రతిదీ పరువు, ప్రతిష్టల క్రింద తీసుకొంటే మేమేమీ చేయలేము .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : దివాకర రెడ్డిగారు పదే పదే చెప్పారు ఈ హౌస్‌ను నడిపించే బాధ్యత ప్రభుత్వానిది, మీది అంటే, మీరు ఎన్ని మాట్లాడినా, ఏమిచేసినా . . .

( కాంగ్రెస్ సభ్యులు ' రోల్‌బ్యాక్ ' అని నినాదాలు చేయసాగారు )

దీనిని బట్టి మీకు వరదల మీద ఎంత ఇంటరెస్ట్ వుందో అర్థం అవుతోంది . రాజకీయాల మీద తప్ప వరదలమీద ఇంటరెస్ట్ లేదు . రాష్ట్రం మొత్తం అతలాకుతలం అయింది . ప్రజలు చాలా ఇబ్బందులలో వున్నారు . దయచేసి వరదల గురించి డిస్కస్ చేద్దాము . ఇక్కడ మనం ఒక్క నిముషానికి రు 5 వేలు ఖర్చు చేస్తున్నాము . ఈ పద్ధతి మంచిది కాదు .దయచేసి అర్థం చేసుకోండి . ప్రజలు తప్పకుండా మిమ్ములను అపార్థం చేసుకొంటారు . దయచేసి అర్థం చేసుకోవాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను . మీరెన్ని మాట్లాడినా మేము ఏమీ మాట్లాడడం లేదు . ఏదో చేయాలని ప్రయత్నం చేస్తున్నారు . ఈ హౌస్‌ను నడవనివ్వకుండా చేస్తున్నారు . ఇది మీకు మంచిది కాదు,మీ పార్టీకి మంచిది కాదు . దయచేసి మరొకసారి ఆలోచించాలని కోరుతున్నాను .

( కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యులు వరదలపై చర్చ జరగాలి, విద్యుత్ చార్జీలు రోల్ బ్యాక్ చేయాలి అని నాదాలు చేయసాగారు )

శ్రీ జె సి . దివాకర రెడ్డి : అధ్యక్షా, మేము ఈరోజు ఉదయం . . .

(అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, వారి లీడర్ మాట్లాడేప్పుడు హౌస్‌ను ఆర్డరులో పెట్టకపోతే ఎలా ?

శ్రీ జె . సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, మేము ఈ రోజు ఉదయం ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది . వరదల మూలంగా ప్రజలు చాలా ఇబ్బందులలో ఉన్నందున పెంచిన విద్యుత్ చార్జీలు రోల్‌బ్యాక్ చేయాలని చాలా స్పష్టంగా చెప్పాము . ఈరోజు ప్రభుత్వం వరదబాధితులకు అనేక రాయితీలు ఇస్తున్నారు సదుపాయాలు కలుగజేస్తున్నామని ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు . నేడు అనేక గ్రామాలలో ఉప్పులేక, పప్పులేక, తినడానికి పట్టెడు అన్నంలేక ప్రభుత్వం జారవిడిచే ఆహారం దొరకని పరిస్థితి వుంది . త్రాగడానికి సరైన మంచినీరు లేని పరిస్థితి వుంది.. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు . ఈ రకమయిన పరిస్థితిలో పెంచిన విద్యుత్ చార్జీలను ఏ రకంగా కడతారు ? కట్టలేరు . ఇది రోల్‌బ్యాక్ చేయాలని మేము అడుగుతున్నాము. చర్చ కూడా వరదల మూలంగా పెంచిన విద్యుత్‌చార్జీలు రోల్‌బ్యాక్ అయేవిధంగా చర్చించడానికి మేము సిద్ధంగా వున్నాము దానికి ముఖ్యమంత్రిగారిని ఒప్పుకోమనండి . మాకు ఎలాంటి అభ్యంతరం లేదు అలా కాకుండా ముఖ్యమంత్రిగారు తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అనే విధంగా చెప్పడం సరైనది కాదు ముఖ్యమంత్రిగారు గతంలో చెప్పారు . రు . 2364 కోట్లు సబ్సిడీ ఇస్తామని చెప్పారు . నిజంగా సబ్సిడీ ఇచ్చే పరిస్థితి వుంటే కరంటు చార్జీలను హైక్ చేయాల్సిన అవసరం లేదు . అందువలన ఈ రెండు కలుపుకొని డిస్కస్ చేయడానికి, పెంచిన విద్యుత్‌చార్జీలు రోల్‌బ్యాక్ చేయడానికి సిద్ధంగా వుంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు మేము కోరుతోంది కూడా ఇదే . ముఖ్యమంత్రిగారు తమ నిర్ణయం ప్రకటించాలని కోరుతున్నాను .

SRI V.SHOBANADREESHWARA RAO: Madam Speaker, I am on Point of Order.

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి : ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమనండి . మళ్లీ చర్చ అంటే అటువైపు వారు రెచ్చిపోతారు, ఇటువైపు వారు రెచ్చిపోతారు . ప్రకటన ఇప్పించండి మేడమ్ .

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : మేడమ్ స్పీకర్, రూల్ 58 ప్రకారం తమరు తమ ముందుకు వచ్చిన ప్రతిపాదనలు పరిశీలించి నిర్ణయం తీసుకొంటారు . తమరు ఈ సమస్యను చర్చకు అనుమతించారు . వారు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ డెసెలౌ చేశారు. ఈనాడు ఉన్న వరద భీభత్స పరిస్థితి గురించి ప్రభుత్వం ప్రతిపాదించినపుడు దానిని అంగీకరించామని తమరు చెప్పారు..దీనిని క్వశ్చన్ చేయడం ప్రతిపక్ష సభ్యులు, నాయకులకు ధర్మం కాదు .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మేము క్వశ్చన్ చేయడంలేదు, కేవలం రిక్వెస్ట్ చేస్తున్నాము .

మేడమ్ స్పీకర్: రాష్ట్రలో భారీవర్షాలతో, వరదలపైన ఈ విధమైన . . .

శ్రీ జె సి దివాకర రెడ్డి : మేడమ్ స్పీకర్, మేము అడిగింది కరంటు పైన, హైక్ చేసిన కరంటు చార్జీల గురించి చెప్పమంటే ఏదో చెబితే ఎట్లా ? ' రామునితో క పివరుండు ' అంటే ఎట్లా ? వరదల వలన పెంచిన ట్యారిఫ్ తగ్గిస్తున్నామని ఒకమాట చెబితే సరిపోతుంది కదా .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను ఇంద్రసేనా రెడ్డిగారికి చెబుతున్నాను . ఈ హౌస్‌కు ఒకే ఒక ప్రతిపక్షం ఉంది ఒక ఫ్లోర్‌లీడర్ వున్నారు . డెప్యూటీ లీడర్ కాంగ్రెస్‌పార్టీ తరపున వున్నారు . రెండు వైపులా రెచ్చగొడుతున్నారు అని ఈ వైపును కూడా యాడ్ చేస్తున్నారు ఈ వైపున చేస్తున్నారా చెప్పండి . మీరు ఈ విధంగా చెప్పడం మంచిది కాదు .

ఉ.10.00

మీరు కూడా బయట అందరూ నమ్మడం కోసం రెండు విధాలా మాట్లాడడం మంచిది కాదు. ఉదయం నుంచి చూస్తున్నాను, అందరూ ఏమి మాట్లాడినా వింటున్నాను. మేము ఏది మాట్లాడినా ఈ హౌజ్‌లో వినాలనే వితండ వాదం పెట్టుకున్నారు తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం ఏదైనా సరే చర్చించడానికి సిద్ధంగా వుంది. ఇప్పుడు కూడా మేము సిద్ధంగా వున్నాము. దివాకర రెడ్డిగారు ప్రతి 5 నిమిషాలకొకసారి ఒక విధంగా మాట్లాడుతున్నారు. ముందర ప్రారంభించమని అన్నారు. తరువాత మళ్లీ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమైందని అన్నారు. అంటే ప్రతి ఐదు నిమిషాలకొకసారి ఆలోచించుకుని కాని, లేక బయట నుంచి వచ్చే చీట్లు చూసి, ఆ చీట్లపైనే వ్యవహరిస్తే నేను చెప్పలేను. మీరు ఏ సబ్జక్ట్‌పైన కావాలంటే ఆ సబ్జక్ట్‌పైన చర్చించుకోండి. కాని రాష్ట్రంలో వుండే ప్రజలు చాలా ఇబ్బందులలో వున్నారు. మేము చెప్పింది మీరు వినండి, తరువాత మీ విషయాలు చెప్పండి. అంతే కాని ............

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : మీకు వచ్చే చీట్ల కంటె మాకు వచ్చే చీట్లు తక్కువ. మీకు ఇక్కడ నుంచీ కావాలి, అక్కడ నుంచీ కావాలి. మేము ఉదయం నుంచీ అడిగేది ఒక్కటే. వరదల మూలంగా, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తారా లేదా? అప్పుడూ, ఇప్పుడూ ఒకటే అడుగుతున్నాను. మీరు దానిపైన చెప్పండి. .....

MADAM SPEAKER: I do not allow any body.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నా పేరు తీసారు కాబట్టి నేను ఒక్క విషయం చెబుతాను. 'వన్ సైడెడ్' కాని లేక 'రెండు వైపులా' అనే విషయంలో, ఈ హౌజ్ సభా సాంప్రదాయాల ప్రకారం, సజావుగా జరగాలి, బయట సిట్యువేషన్ తీవ్రంగా వుంది అని చెప్పాను. మిగతా ఇస్యూస్‌లోకి పోవద్దు అనవసరంగా అని చెప్పాను. ఇంతకు ముందు అవతలి వైపు జనార్ధన రెడ్డిగారు మాట్లాడినపుడు నేను మాట్లాడలేదు, కూర్చునే వున్నాను. ఇటు వైపు దివాకర రెడ్డిగారు మాట్లాడుతున్నపుడు హౌస్ ఆర్డర్‌లో లేదు, మీ లీడర్ మాట్లాడుతున్నప్పుడు అయినా మీరు ఆర్డర్‌లో వుండండి, ఆర్డర్‌లో లేనపుడు మీరు మాట్లాడకూడదని వారికి చెప్పాను.

ఇక్కడ కూర్చున్నవారు ప్రతిసారి లేచి ఇమ్మీడియట్‌గా స్పందించాలి అంటే మీరు టైమ్ ఇవ్వాలి. దీని మీద వెంటనే మాట్లాడడం ఇష్టం లేక మాట్లాడడం జరగలేదు. ఏ సభ్యుడు మాట్లాడినా, అప్పుడే వెంటనే సమాధానం చెప్పడం మంచిది కాదని ఆ విధంగా మాట్లాడాను. రాష్ట్రంలో వరద పరిస్థితి తీవ్రంగా వుంది, దాని మీద చర్చిద్దామని చెప్పాను. దివాకర రెడ్డిగారికి కూడా ముందర మీరు మాట్లాడారు, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మీరు శాటిస్‌ఫై కాకపోతే మీరు అడగవలసింది అడగవచ్చు అనే విషయాలను అప్పటినుంచీ చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వన్ సైడెడ్, టు సైడెడ్ అనే ఇష్యూ ఎరైజ్ కాదు.

ఇప్పటికైనా సరే, అటు వైపు వారికి, ఇటు వైపు వారికి, ఈ హౌజ్‌లో వున్న మొత్తం 295 మంది సభ్యులను నేను రిక్వస్ట్ చేసేదేమిటంటే, ఈ రోజు బయట వున్న ఫ్లడ్ సిట్యువేషన్‌ను మనం ఇమ్మీడియట్‌గా డిస్కస్ చేయవలసిన అవసరం వుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు బయట వుండే సిట్యువేషన్‌ను మనకు చెప్పినపుడు విందాం, విన్న తరువాత మనం అడగవలసింది ఏమైనా వుంటే మనం అడుగుదామని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు కొల్లేరులో లక్ష ఎకరాలు ముంపుకు గురయ్యాయి. పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుంది.....

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌లో పేర్కొన్న విషయం గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారా లేదా, రోల్‌బ్యాక్ అవుతున్నారా లేదా అనేది చెప్పమనండి. అదీ వరదలలో ఒక సబ్జక్టే కదా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈనెల 26వ తారీఖున నేను ఇదే హౌజ్‌లో సమాధానం చెప్పాను. దాని తరువాత కూడా రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు వచ్చాయి. ఆ విధంగా గోదావరికి వరదలు రావడం, కొల్లేరు ప్రాంతం పూర్తిగా జలమయమవడం ...............

( ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

మేడమ్ స్పీకర్ : మీకు పోడియం దగ్గరకు రావడం అలవాటైపోయింది. రండి, పోడియం దగ్గరకు వచ్చి కూర్చోండి. ఈ హౌజ్ సజావుగా జరగడం మీకు ఇష్టం లేదు, మీకు డిస్కషన్ అక్కర లేదు. మీరు పోడియం వద్దకు వచ్చి డిస్టర్బ్ చేయాలనుకుంటున్నారు, కానివ్వండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను, దివాకర రెడ్డి గారిని కోరుతున్నాను. బయట పరిస్థితులు బాగోలేవు. ఎందుకంటే వరదలు విపరీతంగా వున్నాయి. కొల్లేరు చాలా భయంకరంగా వుంది. మీరు ఏమైనా మంచి సజెషన్స్ ఇస్తారేమో, విందామని కూర్చున్నాను. నేను బయట మానిటర్ చేయవలసిన అవసరం వుంది. దయచేసి మీరు సహకరిస్తే, ఏమి జరిగిందో నేను ఎక్స్ప్లెయిన్ చేస్తాను. తరువాత మీరు చర్చించండి. మీరు సూచనలు ఇవ్వండి, మేము వినడానికి సిద్ధంగా వున్నాము.

(అంతరాయం)

ఇది చాలా ముఖ్యమైన సమస్య. నేను మిమ్మల్ని కోరుతున్నాను, దయచేసి మీరు లేనిపోనివి పెట్టుకోకండి, ప్రజలు వినరు. రాష్ట్రం చాలా భయంకరంగా వుంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి 'వుయ్ వాంట్ రోల్ బ్యాక్' అని నినాదాలు )

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : వరదల గురించి ఇదీ ఒక సూచనే. It is part and parcel of the floods. గ్రామాలకు గ్రామాలలో కరెంట్ కట్ అయింది. బిల్లులు కట్టే పరిస్థితి లేదు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, బెల్లంపల్లి నుంచి కాగజ్నగర్ – సికింద్రాబాద్ భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ వస్తోంది. 6.15 గంటలకు బోయినపల్లి దగ్గర అది డిరెయిల్ అయింది. బెల్లంపల్లి, కాగజ్నగర్ల మధ్య 7 బోగీలు ఆ పక్క, ఈ పక్క పడిపోయాయి. ఆ బోగీలలో వారికి బాగా దెబ్బలు తగిలాయి. అందులో ఇద్దరు పెద్దవారు, ఒక చిన్న పిల్లవాడు వున్నారు. ఎస్.పి.ని, ఎ.ఎస్.పి.ని బెల్లంపల్లి పంపించి పరిస్థితిని మానిటర్ చేయమని పంపించాను. దెబ్బలు తగిలిన వారిని హాస్పిటల్కు పంపించడం జరిగింది. అన్ని అరేంజ్మెంట్స్ చేసి వచ్చేవారిని హైదరాబాదుకు పంపిస్తున్నారు. ఇప్పుడే కాంగ్రెస్ ఎం .ఎల్.ఎ. శ్రీధర్ మంథని వెళ్లడానికి హెలికాప్టర్ అడిగారు. మంథనిలో భయంకరమైన పరిస్థితి వుంది. వారికి హెలికాప్టర్ ఇచ్చి మంథనికి పంపించడం జరిగింది.

(కాంగ్రెసు సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ విధంగా వాస్తవ పరిస్థితులున్నాయి. ఒకవేళ వారికి చర్చ మీద ఇష్టం లేక పోతే చర్చ విన్న తరువాత, వారు సలహాలు ఇస్తే, అవి కూడా తీసుకుంటాము. అవి మేము మానిటర్ చేయడానికి పనికి వస్తాయి. మీరు పర్మిషన్ ఇస్తే నేను బయట కొన్ని మానిటర్ చేయాలి. ఇక్కడ ఫైనాన్స్ మినిస్టర్ గారున్నారు, రిలీఫ్ మినిస్టర్ గారున్నారు. బయట ఎంతవరకు ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరిగిందీ, ప్రజలను ఏవిధంగా కాపాడగలుగుతాము అనేది ఆలోచించాలి. నక్కల వాగుకు పడ్డ బ్రీచెస్కు అడ్డు వేయడం కోసం 3 రోజుల నుంచి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నాం . దయచేసి అర్థం చేసుకోండి. ఈ రోజు మనందరి ముందూ వున్న ప్రధానమైన సమస్య వరదలు. దయచేసి మీరు చర్చ జరగనిస్తే బాగుంటుంది, ఇక్కడ వుండే మంత్రులు సమాధానం ఇస్తారు. నేను వెళ్లడానికి అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

MADAM SPEAKER: The Chief Minister is permitted to leave the House.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి ' వుయ్ వాంట్ రోల్ బ్యాక్ ' ముఖ్య మంత్రి మొండి వైఖరి నశించాలి' అని నినాదాలు )

SRI N.INDRASENA REDDY: Madam Speaker, let me express my protest . ఈ రోజు ఈ హౌజ్లో ఈ రకంగా జరగడం చాలా దురదృష్టకరం . ఈ రోజు ఈ రాష్ట్రంలోని ప్రజలందరూ వరదలలో మునిగి ఆస్తులు

కోల్పోతుంటే, ప్రాణ నష్టం జరుగుతుంటే, అదేమీ పట్టించుకోకుండా, ఇక్కడ ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతుంటే దానిని తెలుసుకోనివ్వకుండా కాంగ్రెస్ సభ్యులు అడ్డం తగిలి ఈ రకంగా బిహేవ్ చేయడం చాలా దురదృష్టకరం . రోమ్ తగలబడుతుంటే, నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తున్నట్లుగా కాంగ్రెస్ వారి పరిస్థితి ఈ విధంగా వుంది కాబట్టి, ఈ హౌజ్‌లో చర్చ జరగకుండా అడ్డుకోవడాన్ని మేము ఖండిస్తున్నాం, మా తీవ్రమైన నిరసనను తెలియజేస్తున్నాం . ముఖ్యమంత్రిగారు 'డెసిషన్ మేకింగ్ అథారిటీ ' కాబట్టి వారు చెప్పే జవాబు వినాలి. కాంగ్రెసు వారు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న పద్ధతిలో వారు బిహేవ్ చేయడం చాలా సిగ్గుచేటని మనవి చేస్తున్నాను.

(పోడియం వద్ద నున్న కాంగ్రెస్ సభ్యుల నుంచి 'వుయ్ వాంట్ రోల్ బ్యాక్ ' అని నినాదాలు )

ఉ.10.10

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఈ విధంగా మీరు పోడియం దగ్గరకు రావడం సబబు కాదు .

( అంతరాయం)

MADAM SPEKER: The House is adjourned to meet again after ten minutes.

(The House then adjourned at 10-11 AM)

*****

(సభ తిరిగి గం .11.15 నిముషములకు సమావేశమైనది.)
(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు. )

శ్రీ పి .అశోకగజపతిరాజు: అధ్యక్షా, 13 జిల్లాల్లో ని 354 మండలాలు తీవ్ర వరదలకు తీవ్రంగా గురి అయినాయి. We are still struggling to restore normalcy.........

(అంతరాయం)

శ్రీ జె .సి దివాకరరెడ్డి: అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ఏమి మాట్లాడుతున్నారు.

మేడమ్ స్పీకర్: వరదలపైన, భారీ వర్షాలపైన స్టేటుమెంటు ఇస్తున్నారు. వినండి.

( కాంగ్రేస్ సభ్యుల నుంచి వరద భాదితులను కాపాడండీ, విద్యుత్ చార్జీలు తగ్గించండి అని నినాదాలు చేశారు.)

(సర్వశ్రీ బి గోవర్ధన్, జె .రత్నాకరరావు, బి.సత్యారావు, శ్రీ ఎం .శివన్నాయుడు పోడియం మీద కూర్చొన్నారు. శ్రీ ఆర్ .పాపారావు వెల్‌లో కూర్చొన్నారు. శ్రీ జె.సి. దివాకరరెడ్డి తప్పితే మిగిలిన కాంగ్రేస్ సభ్యులు వెల్‌లోను ,పోడియం దగ్గర నిల్చున్నారు.)

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చొండి. భారీ వర్షాలపైన వరదలపైన చర్చకు అనుమతి ఇస్తే ఈ విధంగా అబ్‌స్ట్రక్ట్ చేస్తే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్,

మేడమ్ సీకర్: మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పండి, ఇంద్రసేనారెడ్డిగారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు వివరాలు చెబుతున్నారు . మాకు ఏమి వినపడడం లేదు. I request the Congress Party Legislators to kindly cooperate with the Chair in running the House.......ఏమి జరుగుతుంది తెలిసుకోనీయండి. ఏమిటండీ ఇది?

(అంతరాయం)

శ్రీ పి .అశోకగజపతిరాజు: అధ్యక్షా, నేను రాష్ట్రంలో జరిగిన ఘోరమైన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి గౌరవ సభ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండీ, వరదలపైన భారీ వర్షాలపైన చర్చిద్దాము.

శ్రీ పి . అశోకగజపతిరాజు: అధ్యక్షా, వారు ఈ విధంగా ప్రవర్తించడం న్యాయం కాదు.

(అంతరాయం)

మేడ మ్ స్పీకర్: ప్రభుత్వం వారు ఒక స్టేటుమెంటు ఇస్తున్నారు.

(కాంగ్రేస్ సభ్యుల నుంచి వారు వరద బాధితులను కాపాడండి, ''కరెంటు బిల్లులు తగ్గించండి'' అని నినాదాలు.)

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి .

(అంతరాయం)

ఉ.11.20

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, నేను వరదలగురించే మాట్లాడుతున్నాను, అది కూడా ఆగస్ట్ 22 నాటి నుంచి వచ్చిన ఈ భారీవర్షాలగురించే మాట్లాడుతున్నాను. మన రాష్ట్రంలో 13 జిల్లాల్లో 354 మండలాలు వరదలవల్ల ఎఫెక్ట్ అయ్యాయి. హైదరాబాద్ సిటి మొత్తం డివాస్ట్ అయిన సంగతి మీకు తెలియంది కాదు. లంగర్‌హౌజ్‌లో ట్యాంక్ మరియు ఫాక్స్‌సాగర్‌లు తెగాయి. మేము ప్రిలిమినరి ఎస్టిమేట్స్ కూడా పూర్తిచేయటం జరిగింది. ప్రభుత్వ ఆస్తులకు భారీగా నష్టం జరిగింది. ఈ అంకె ఇంకా చేయబోయే ఎస్టిమేట్స్‌లో పెరుగుతుందేగాని తగ్గదు.

( అంతరాయం )

( ఈ సందర్భంలో పోడియంవద్ద గుమిగూడిన కాంగ్రెస్ సభ్యుల నుండి ''పెంచిన విద్యుత్‌చార్జీలు రద్దుపరచాలి'', ''వరద బాధితులను కాపాడండి'', ""WE WANT ROLL BACK" అని నినాదాలు )

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

( అంతరాయం )

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, I appeal to the Hon'ble Members of the Congress Party to kindly co-operate with the Chair. అధ్యక్షా, ఇప్పుడు ఫ్లడ్ సిట్యుయేషన్ మీదే డిస్కషన్ జరుగుతుంటే గౌరవసభ్యులు ఫ్లడ్ మీద డిస్కస్‌చేయండి, వరద బాధితులను కాపాడండని స్లోగన్స్ ఇవ్వడం సరికాదు. వరద బాధితులగురించే డిస్కషన్ జరుగుతోంది. Our Minister has started giving reply on the relief and rehabilitation measures being taken-up. ఆవిధంగా డిస్కస్ చేయండంటే చేయకుండా హౌస్‌ను స్టాల్‌చేయటం మంచి సాంప్రదాయం కాదు. 9వ తేది శాసనసభా సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి మనం చూస్తూనే ఉన్నాము. ఆరోజునుండి వీరి ప్రవర్తన చూస్తే పవర్ మీద డిస్కషన్ పెడదామంటే డిస్కషన్ వద్దంటారు, పవర్ మీద రిప్లై ఇస్తామంటే రిప్లై వద్దంటారు, లేకపోతే పవర్ మీద ఇంకొక డిస్కషన్

పెడదామంటే వద్దంటారు,  ఈరోజు ఫ్లడ్ మీద డిస్కషన్ పెడదామంటే కూడా డిస్కషన్ వద్దంటున్నారు.  ఒకవైపు ప్రభుత్వం అన్నింటినీ డిస్కస్ చేద్దామని ముందుకువస్తే  వారు ఆ డిస్కషన్‌లో పాల్గొనకుండా సింగిల్ పాయింట్ ఫార్ములా మాదిరిగా ఈ హౌస్‌ను స్టాల్ చేయాలనే దుర్బిది ఆలోచనతో ఈవిధంగా చేస్తున్నారు తప్ప వేరేది కాదు.  బహుశా వారు సస్పెండ్‌కు గురికావాలని, ఆవిధంగానైనా బయటకు వెళ్లాలని ఆలోచిస్తున్నారు కాబోలు.  Government is determined to run the House.  We do not want to suspend any Member.

( INTERRUPTIONS )

( కాంగ్రెస్ సభ్యులు  ""WE DEMAND ROLL BACK ",  ''పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించండి'', ''వరద బాధితులను కాపాడండి'' అన్న నినాదాలు కొనసాగిస్తూనేవున్నారు )

శ్రీ పి. అశోక గజపతిరాజు:  అధ్యక్షా, ప్రైవేట్ ప్రాపర్టీస్‌కు ఎంత నష్టం వాటిల్లింది అనేది అంచనా వేయటం చాలా కష్టం.  It will be enormous.

డా.  ఆర్. రవీంద్రనాధరెడ్డి:  అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:  హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు వారు మాట్లాడితే ఎట్లా మేడమ్?   మా సభ్యుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడుగుతున్నాడు.  మీరు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

MADAM SPEAKER:  Point Of Order under which rule?

( అంతరాయం )

( కాంగ్రెస్ సభ్యులు నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు )

శ్రీ పి. అశోక గజపతిరాజు:  అధ్యక్షా, 3,090 గ్రామాలు ఎఫెక్ట్ అయ్యాయి.  మేము వరదలగురించే మాట్లాడుతున్నాము, వరద బాధితులగురించే చెబుతున్నాను.  I am trying to bring the gravity of the situation to the notice of this august House.

( అంతరాయం )

డా  ఎన్. జనార్ధనరెడ్డి:  అధ్యక్షా,.............

(అంతరాయం)

MADAM SPEAKER:  Mr. Janardhan Reddy,  please resume your seat.

SRI P. ASHOK GAJAPATHIRAJU: Power supply was disturbed in 495 villages and in 6 towns.

MADAM SPEAKER: Minister for Revenue, please resume your seat.

( అంతరాయం )

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: కాంగ్రెస్ మిత్రులు నినాదాలు ఇస్తున్నారు. మనం అన్నీ డిస్కస్ చేయాలి. వరద బాధితులను ఆదుకోవాలి, వారు లేవనెత్తిన మిగతా విషయాలు ...............

శ్రీ డి. గోపాల్: ఆ మిగిలిన విషయం కూడా చెప్పండి.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: సరే, సరే, కరెంట్ విషయం కూడా చర్చించాలి. కాంగ్రెస్ మిత్రులను ఒక ప్రశ్న నేరుగా అడుగుతున్నాను. మీరు సమాధానం చెప్పగలిగితే చెప్పండి లేకపోతే మనసులో పెట్టుకుని తరువాతైనా సమాధానం చెప్పండి. Before you there is an acute patient and a chronic patient. Acute patientకు కార్డియాక్ ఇన్‌ఫెక్షన్ వచ్చింది. ఇమ్మీడియెట్‌గా డాక్టర్స్ అటెండ్ కావాలి, వాడిని అంబులెన్స్‌లో తీసుకుపోతున్నారు. Here is a chronic patient suffering from T.B. నువ్వు ఫస్ట్ ప్రిఫరెన్స్ ఎవరికి ఇస్తావు?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి: మేము ఇద్దరికీ ప్రిఫరెన్స్ ఇస్తాము.

శ్రీ డి. గోపాల్: మీరు బొమ్మా, బొరుసు మాటలు మాట్లాడకండి.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి: అందుకనే అధ్యక్షా, మొదటగా ప్రిఫరెన్స్ వరదలకు ఇవ్వాలి. ఎన్నో గ్రామాలు మునిగిపోతున్నాయి, లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయాము, ఎంతో మంది ప్రాణాలు పోయాయి. కనుక ఫస్ట్ ప్రిఫరెన్స్ దానికి ఇద్దాము, తరువాత మీరు పవర్‌గురించి మాట్లాడండి. Now the power issue has taken a back sea. ప్రధానంగా ముందు ఈ వరదలగురించి చర్చిద్దాము. Kindly cooperate with the Chair.

( అంతరాయం )

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: టి.బి. పేషెంట్ రక్తం కక్కుతున్నప్పటికీ మీరు ప్రక్కన పెడతారా?

( కాంగ్రెస్ సభ్యులు నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు )

SRI N. INDRASENAREDDY: I want to appeal to Members and Diwakara Reddygaru.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి: ఎన్నిసార్లండీ? వారికి కరెంట్ ఛార్జీలు తగ్గించమని చెప్పండి.

ఉ. 11.30

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, నేను మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను, గోదావరి నదికి వచ్చిన ఫ్లడ్స్ గురించి డిస్కషన్ ఎలా చేయండి. గోదావరి నది చాలా ఉధృతంగా ప్రవహిస్తోంది. 43 సెంటీమీటర్ల వర్షం పడింది, 1986 లోకూడా ఈవిధంగా లేదు.

చాలా అలార్మింగ్ సిచ్యువేషన్ వుంది, కావున దానిమీద డిస్కషన్ చేయవలసిన అవసరం వుంది. అక్కడ ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన తర్వాత వారికి మనం ఇక్కడ సంతాపం తెలియజేయవలసిందే తప్ప వేరేదేమి వుండదు. పోయిన ప్రాణాలు తిరిగి తేలేము . వారి ప్రాణాలు పోయిన తర్వాత మనం ఇక్కడ సంతాప తీర్మానాన్ని పెట్టవలసి వస్తుంది. కావున గౌరవ సభ్యులు, అదేవిధంగా డెప్యూటీ లీడర్ జె.సి.దివాకర్‌రెడ్డి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, అలార్మింగ్ సిచ్యువేషన్ వుంది కాబట్టి దానిమీద డిస్కషన్ టేకప్ చేద్దాం, స్పీకర్‌గారు కూడా డిస్కషన్‌ను ఎలా చేయాలని కోరుతున్నాను . ప్రభుత్వం రిప్లై ఇచ్చిన తర్వాత, వారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో మనమందరమూ అడుగుదాం, ఈ వరదల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి అందరూ సహరించాలని కోరుతున్నాను.

(పోడియంలో వున్న కాంగ్రెస్ సభ్యుల నుంచి '' we want roll back, we demand roll back" అంటూ నినాదాలు )

శ్రీ డి.గోపాల్:-(పోడియం వద్ద నుంచి) 11 రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిరాహార దీక్ష చేస్తున్నారు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, పవర్, ఫ్లడ్స్ రెండూ ఒకటి కాదు . పవర్ గురించి సభలో ఆరేడు రోజులు డిస్కస్ చేశాం, ప్రతిపక్షం వారు నిరసనలు చేశారు, ప్రభుత్వం పవర్ గురించి చర్యలు తీసుకోవడం జరిగింది, అందుచేత ఇపుడు పవర్ గురించి చర్చించే సమయం కాదు . గౌరవ సభ్యులు ఇంతకుముందు పవర్ గురించి మాట్లాడినపుడు ప్రభుత్వం రిప్లై యిచ్చింది. కాని ప్రతిపక్షం వారు నిరాహార దీక్షలు చేస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదు. పవర్‌ను, ఫ్లడ్స్‌ను క్లబ్ చేయలేము. Floods is a separate issue and it has arisen three days back. ఫ్లడ్స్ పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది, దీనిమీద ఈరోజు డిస్కస్ చేయాలనే ఉద్దేశ్యంతో మొదలుపెడితే, వారేమో పవర్ గురించి మాట్లాడుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదు . ముందేమో ఫ్లడ్స్ మీద డిస్కస్ చేద్దామన్నారు, ఇపుడేమో ఈవిధంగా అంతరాయం కలిగిస్తున్నారు. దయచేసి విలువైన ఈ సభా సమయాన్ని వృధా చేయవద్దని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. I appeal to the Deputy Leader of the Opposition and the Members belonging to the Congress Party to resume their seats and participate in the Debate.

(పోడియంలో వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు ''వరద బాధితులను కాపాడండి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించండి '' అన్న నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు.)

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, ఈ గోదావరి బేసిన్‌లో వున్న పరిస్థితి ఏమిటని అడిగారు. Heavy rainfall has been recorded in Karimnagar, Warangal, Khammam, and West Godavari Districts in the intervening nights of 25th, 26th and 27th August, 2000. In Eeturunagaram 215 mm; in Kaleswaram 230 mm; in Mahadevpur 174 mm; and in Manthani 155 mm of rainfall has been recorded. Heavy rainfall was also reported in the Sub Basin areas of Sabari, Pranahita and Indravati. Water level at Godavari river has reached 47.5 ft. The first level of warning is 43 ft at Eeturunagaram and Bhadrachalam. Tammileru and Yerrakalava in West Godavari have been flooded with flood waters resulting in the inundation of 1 lakh hectares of paddy. This has also resulted in raising of the water level in Kolleru water lake. Water has also entered into 23 out of 50 island villages. There is heavy rainfall warning for the next 48 hours in Karimnagar, Warangal, Nizamabad, Adilabad, Khammam, Srikakulam, Vizianagaram and Visakhapatnam.

(పోడియంలో వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ''పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి'' అంటూ నినాదాలు )

SRI N. INDRASENA REDDY; I request the Hon'ble Deputy Leader of the Opposition and the Members of the Congress Party to cooperate in taking up the discussion on the alarming flood situation in the Godavari river.

(INTERRUPTIONS)

హౌస్ ఆర్డర్‌లో లేనపుడు మంత్రిగారు ఎలా ఆన్సర్ చేస్తారండీ?

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇస్తున్నారు, ఇది చాలా ఎమర్జన్సీ విషయం, మంత్రిగారు ఇచ్చే సమాధానం ప్రజలకు వెళ్లవలసిన అవసరం వుంది. శాసనసభ్యులకే గాక ప్రజలకు కూడా విషయాన్ని తెలియజేయాలి. గోదావరి నది చాలా ఉధృతంగా ప్రవహిస్తోంది, ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది. ప్రజలంతా టి .వి .లు చూస్తున్నారు, లోతట్టు ప్రాంతాల వారిని అలర్ట్ చేయాలని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. వారికి ఈ సమాచారం వెళ్లాలి, ఈ శాసనసభ ద్వారా ప్రజలకు సమాచారాన్ని తెలియజేయాలనే ఉద్దేశ్యంతో మంత్రిగారు అన్ని పాయింట్స్ చెబుతున్నారు. గౌరవ సభ్యులందరూ కూర్చోవాలి, మంత్రిగారి సమాధానం పూర్తయిన తర్వాత వేరే విషయాలు మాట్లాడుదాం .

(పోడియంలో వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు '' we demand roll back, we demand roll back " అని నినాదాలు చేశారు)

శ్రీ పి .అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, మన దురదృష్ట వశాత్తు కొన్ని ప్రాణాలను కాపాడలేక పోయాం . గుంటూరులో 34, హైదరాబాదు-21, కడప-15, కర్నూలు-13, మెదక్-11, నల్గొండ-11, నెల్లూరు-6, కృష్ణా-6, ప్రకాశం-5, ఖమ్మం-4, వరంగల్-4, కరీంనగర్-2, నిజాంబాద్-1, ఈవిధంగా రాష్ట్రం మొత్తం మీద 142 మంది ప్రాణాలు పోయాయి.

(ఈదశలో పోడియంలో వున్న కాంగ్రెస్ సభ్యుల నుంచి '' ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి, ప్రజా సమస్యలపై పోరాడే శాసనసభ్యుల ప్రాణాలను కాపాడండి, వరద బాధితులను కాపాడండి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించండి'' అంటూ నినాదాలు )

అధ్యక్షా, 220 ప్రాణాలను మనం కాపాడగలిగాము. Due to air lifting by the Air Force, we could save 220 valuable lives in the State . They have done very good work. కరీంనగర్ జిల్లా, మహదేవ్‌పూర్ మండలంలోగల బ్రాహ్మణపల్లిలో పోలీసు సేవలను వినియోగించుకొని 500 మందిని కాపాడగలిగాము. We could save the lives of 8 persons at Laxmipuram, Parkala Mandal, in Warangal District by air lifting. Helicopter was sent to rescue 25 persons in Morenchanpalli Village, Khanapur Mandal, Warangal District. Helicopter is sent to rescue 25 persons in Palagula Village, Kaleswaram Mandal of Karimnagar District. Helicopter is already sent to rescue 25 persons who have been stranded at the confluence of Godavari, Pranahita and Maneru in Palagula Village near Kaleswaram Mandal of Karimnagar District .

(పోడియంలో వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు '' తెలుగుదేశం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి, తెలుగు దేశం ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి, వరద బాధితులను కాపాడండి'' అంటూ నినాదాలు చేస్తూనేవున్నారు)

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈరోజు ఇక్కడ డిస్కషన్ చేస్తున్నాము, దయచేసి మేము చెప్పేది వినండి, వరద బాధితులను కాపాడాలని అంటున్నారు, ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తోంది, ప్రభుత్వం ఏమి చేస్తున్నదో వింటే మీకు కూడా తెలుస్తుంది. ప్రభుత్వం చెప్పే దానితో మీరు సాటిస్ఫై కాకుంటే డిమాండ్ చేసే హక్కు మీకుంది. ఏమీ మాట్లాడకూడదు, వెల్‌లోనే కూర్చుంటాం, మీరు పంపించేంత వరకు మేము ఇక్కడి నుంచి వెళ్లమంటే అది మంచి పద్ధతి కాదు.

ఉ. 11.40

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు
## రాష్ట్రంలో వరద పరస్థితి గురించి

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను ఈ రాష్ట్ర ప్రజలకు అప్పీల్ చేస్తున్నాను. ఇప్పుడే అందిన సమాచారం . దయచేసి వినండి. మీరు దయచేసి వినండి. రాష్ట్రంలో చాలా విపత్కరమైన పరిస్థితులు ఉన్నాయి. దయచేసి వినండి. రాష్ట్రంలో ఏమి జరుగుతుందో వినండి. దివాకర్ రెడ్డిగారు నేను ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. ఫ్లడ్ సిట్యుయేషన్ గురించి చెబుతున్నాను. కనీసం వినండి. In view of the very heavy rainfall exceeding 400 mm in the catchment areas of Praanahita as well as heavy rainfall in Nanded District of Maharashtra State, the river Godavari is likely to raise rapidly all along its coast from Nanded in Maharashtra to Dhawaleswaram in East Godavari District in the coming three to four days. The water levels witnessed at present are similar to the floods that occurred in the year 1983 . If rainfall continues, then further floods may also be expected. All the District Collectors and Project Authorities in Godavari basin were alerted to warn about the high flood situation in river Godavari. Forecast for actual flows and levels will be issued from time to time with a warning time of 18 - 24 hours in advance at all Flood Forecast Stations concerning Godavari River. ఇది సిడబ్ల్యుసి ఇచ్చిన వార్నింగ్. 1983లో ఈ విధంగా వరదలు వచ్చాయి. 1983 తరువాత ఈవిధంగా మొదటిసారి వస్తున్నాయి. ఈ రోజు వరకు 400 మి.మీ. అంటే 40 సెం .మీ.ల వర్షపాతం పడింది. దీనివల్ల గోదావరి పొంగే ప్రమాదం ఉంది. గోదావరి నది భద్రాచలం వద్ద 49.4 అడుగుల వద్ద ఉంది. ఇది రేపు, ఎల్లుండిలో 63 అడుగుల వరకు పెరిగే ప్రమాదం ఉంది. మామూలుగా డేంజర్ లెవెల్ 53 అడుగులు . కాని ఇది 53 అడుగుల నుంచి 63 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉంది. డేంజర్ లెవెల్ నుంచి పది అడుగులు పెరిగే అవకాశం ఉంది. దీని వల్ల చాలా ప్రమాదం ఉందని మీకు తెలియచేస్తున్నాను. ఇప్పుడు 1983లో మాదిరిగా వచ్చింది. ఆరోజు 28లక్షల క్యూసెక్కుల వాటర్ వచ్చింది. ఆ లెవెల్ ఇప్పుడు పడిన వర్షపాతాన్ని బట్టి ఈ విధంగా ఉంది. ఇంకా వర్షపాతం పడితే, ఇంకా చాలా భయంకరమైన పరిస్థితి వస్తుందని మీకు తెలియచేస్తున్నాను. దయచేసి గౌరవ సభ్యులను కోరుతున్నాను. రాష్ట్రం మీద ఏ మాత్రం ప్రేమ ఉన్నా మీ, మీ బాధ్యతలు నిర్వర్తించవలసిన సమయం ఇద్ది. ఈ విధంగా ప్రవర్తించడం మంచిది కాదు. నేను రాష్ట్ర ప్రజలకు ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మొత్తం పదమూడు జిల్లాలలో వరదలు వచ్చి మనమంతా బాధపడుతున్నాము. మరల ఈ రోజు గోదావరి నది విపరీతంగా పొంగుతోంది. నేను ఇప్పుడే మంత్రిగారిని వెళ్లమన్నాను, నేను కూడా మానిటర్ చేస్తున్నాను. దయచేసి దివాకర్‌రెడ్డిగారిని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. ఈ రోజు గోదావరి నదీ తీరంలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలు అన్నీ చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నాయి. ధవళేశ్వరం వద్ద కూడా చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఉంది. దయచేసి ఇప్పటికే చాలా ప్రమాదంలో ఉన్నాము. ఇంకా రాబోయే రెండు, మూడు రోజులలో చాలా పెద్ద ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంది.

భద్రాచలంలో చూస్తే 1982లో 34.5 అడుగులు, 1983లో 63.5 అడుగులు, 1984లొ 36.5 అడుగులు అదేమాదిరిగా 1988లో 54.3 అడుగులు, 1989లో 45 అడుగులు, 1990లో 70 అడుగులు, 1992లో 52.9 అడుగులు, 1994లో 57.8 అడుగులు, 1995లో 57.7 అడుగులు, 2000లలో 54.6 అడుగులు వచ్చింది. కాని ఇప్పుడు చూస్తే 63 అడుగుల వరకు పోతుంది. ఈ విధంగా 1983లో వచ్చింది. మరల ఇప్పుడు వస్తుంది. మిమ్ములను ఒకటే కోరుతున్నాను. రాష్ట్రం మొత్తం అంతా ప్రమాదంలో ఉంది. ఆదిలాబాద్‌లోని బచ్చుపల్లి అనే ప్రదేశంలో 420మి.మీ.లు అంటే 42 సెం .మీ.ల వర్షపాతం పడింది. ఈ రోజు మరల వార్నింగ్ ఇచ్చారు. డిప్రెషన్ ఉంది. తెలంగాణాలో వర్షాలు పడే పరిస్థితి ఉంది. మరల ఒకసారి కాంగ్రెసు సభ్యులను కోరుతున్నాను.

రాష్ట్ర ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాము. ఆ విధంగా ముందుకు పోతున్నాము. ఇవన్నీ మరొకసారి మీరు ఆలోచించాలి. బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించడం మంచిది కాదు. ప్రజలు క్షమించరు. మీ మొండి వైఖరిని విడనాడాలని మరొక్కసారి కోరుతున్నాను. రాష్ట్ర ప్రజలను ఆదుకోవడం కోసం మీరు సహకరించవలసిందిగా కోరుకుంటూ, ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను. ఏ విధంగా చేయాలో ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేశాము. ప్రభుత్వ యంత్రాంగానికి హెచ్చరిక కూడా చేశాము. ఆ విధంగా ముందుకు పోతున్నాము. ఇప్పుడే తుమ్మల నాగేశ్వరరావుగారిని వెళ్లమన్నాము. మిగిలిన మంత్రులను, ఎమ్.ఎల్.ఎలను కూడా అవసరమైతే పంపుతున్నాము. ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్‌ను కూడా ప్రజలకు తెలియచేసుకుంటన్నామని తెలియచేస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్, ఈ రోజు ఫ్లడ్ సిట్యుయేషన్ గురించి , అలార్మింగ్ సిట్యుయేషన్ గురించి వారు చెప్పారు. ఈ రోజు కాంగ్రెసు సభ్యులు ఏ చర్యలు తీసుకుంటున్నారు? ప్రభుత్వం ఏ రకంగా రిహాబిలిటేషన్ చేస్తున్నారు? ఏ విధంగా ప్రభుత్వం స్పందిస్తుంది? అని అడగడానికి అవకాశం లేకుండా అడ్డు పడుతున్నారని తెలియచేసుకుంటున్నాను. ప్రభుత్వం సైడు నుంచి ఏ రకమైన చర్యలను తీసుకుంటున్నారో చెప్పలేదు. కాని ప్రజలు ఏమి చేయాలో, మేము ఏమి చేయాలో, ప్రభుత్వం తరపున ఎవరెవరు ఏమేమి చేయాలో చెప్పకపోతే ఎలా?ఆ విధమైన సమాచారాన్ని వినాలని, వినిపించుకోవాలని మేము అనుకుంటున్నాము. ఈ రోజు ఉన్న ప్రమాదకరమైన పరిస్థితిలో, వీళ్లకు భగవంతుడే జ్ఞానోదయం చేయాలని కోరుకుంటూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, ఏమేమి చేశారని అడిగారు. పదమూడు జిల్లాలలో ఇప్పటికే చాలా చర్యలు తీసుకున్నాము. హైదరాబాదుకు 126 టీములను రప్పించాము. అయితే, ఈ రోజు ఉభయ గోదావరి జిల్లాలలోని కొల్లేరులో ప్రమాదకరమైన పరిస్థితి ఉంది. వెస్ట్‌గోదావరికి, ఈస్ట్ గోదావరికి టీమ్స్‌ను పంపించి చర్యలు తీసుకున్నామని తెలియచేస్తున్నాము. పదమూడు జిల్లాలలో వరదలు వచ్చాయి. గోదావరి నది భయంకరంగా పొంగుతూ ఉంది. దానిపై అన్ని చర్యలు తీసుకున్నాము. మీ ముందే తుమ్మల నాగేశ్వరరావుగారిని వెళ్లమని చెప్పాను. భద్రాచలం వెళ్లి ఏమేమి చర్యలు తీసుకోవాలో, ఎన్ని గ్రామాలను వెకేట్ చేయించాలో , వారందరినీ బయటకు పంపించి అన్ని చర్యలు తీసుకుంటామని మీకు తెలియచేసుకుంటున్నాను. గోదావరి నదీ తీరంలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో ముంపు ప్రమాదం ఉంది. ఆ జిల్లాలలో ఉండే వారిని, ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేస్తున్నాము. అక్కడ ఉన్న కలెక్టర్లను కూడా అప్రమత్తం చేశాము. అక్కడ ఇంకా ఎక్కువ ప్రమాదం వచ్చే విధంగా ఉంది.

ఉ. 11 .50

ఈరోజు 1983 తరువాత 88 లక్షల క్యూసెక్కుల నీటిని వదలడం జరిగిందా . నాందేడ్‌లో ఎన్నడూ లేనివిధంగా 400 మిల్లిమిటర్ల వర్షపాతం నమెదు అయింది . టైమ్ టు టైమ్ కోపరేట్ చేస్తున్నాము . రాజకీయం చేయాల్సిన అవసరం లేదు . నేను కాంగ్రెసు నాయకులను కోరుచున్నాను . ఈరోజు అర్థం చేసుకోవాలి . రాష్ట్రం విపత్కర పరిస్థితుల్లో వుంది . మీరు ఈవిధంగా చేయడం మంచిది కాదు . ప్రజలను కుడా కోరుచున్నాను . ఈ రాష్ట్రంలో వరదలు వచ్చి ప్రజలు బాధల్లో వున్నారు -- మీరు కూడా సహకరించి, ఈరోజు ప్రజలను ఆదుకోవడానికి ముందుకు రావలసిందిగా మరొక్కసారి మిమ్మల్ని కోరుకుంటున్నాను . ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను . జాగ్రత్తగా వుండాలని, అప్రమత్తంగా వుండాలని, ప్రజలను కూడా కోరుకుంటున్నాను . కావలసని అన్ని చర్యలు తీసుకుంటున్నాము . ఆ విధంగా ప్రజలు కూడా ముందుకు రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నను .

( అంతరాయం )

( ముఖ్యమంత్రిగారు మాట్లడుతున్నంతసేపు కాంగ్రెసు సభ్యులు రోల్ బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూనే వున్నారు . )

శ్రీ ఎం . ధర్మారావు :- ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతూ, వరంగల్లులో వర్షాల వల్ల చాలా నష్టం జరిగిందని, చెప్పారు . కోటి రూపాయలు నష్టం జరిగిందన్నారు . కమీషనరుగారు కూడా కోట్ల రూపాయలు నష్టం జరిగిందని చెప్పడం జరిగింది . కాని, ఇంతవరకు ఎలాంటి రిలీఫ్ లేదు . కనీసం బ్లీచింగు పౌడరు కొనడానికి డబ్బులు కూడా లేవని మునిసిపాలిటి వారు అంటున్నారు .

( కాంగ్రెసు సభ్యులు ఈ సందర్భంలో 'షేమ్ – షేమ్' అన్నారు . )

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- కాంగ్రెసు సభ్యులు సిగ్గు పడాలి గాని, ఇంకెవరూ సిగ్గు పడాల్సిన అవసరం లేదు . ఈరోజు మీకు ఏమాత్రం శ్రద్ద వున్నా, ఈ హౌసులో, అడ్డుపడుతూ చెప్పనీయకుండా, చేస్తున్నారు . శ్రీ ధర్మారావుగారు చెప్పింది ఇమ్మిడియేట్‌గా చేస్తాము . బ్లీచింగు పౌడరు లేదంటున్నారు – తప్పకుండా పంపిస్తాము . ఆ విధంగా ఇప్పుడే ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నామని శ్రీ ధర్మారావుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను .

( వి డిమాండు రోల్ బ్యాక్ – వరద బాధితులను కాపాడాలి -- శాసనసభ్యుల ప్రాణాలను కాపాడాలి అంటూ నినాదాలు చేస్తూ వెల్‌లోనే వున్నారు .. )

డా . ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అపొజిషన్ డిస్‌ఎడ్వాంటెజిలో వుంది – వారు అడ్వాంటెజి పొజిషన్‌లో వున్నారు . వారు (ముఖ్యమంత్రిగారు ) చెప్పేది అంతా కుడా మీడియాకు, ప్రజలకు వెళ్లిపోయింది . దానికి కౌంటరుగా మీరు చెప్పడానికి అవకాశం లేదు . కనుక ఆలోచన చేయండి? ఆలోచన చేసి మాట్లాడండి? వారు మాట్లాడింది అంతా మొత్తం రాష్ట్రానికి పోయింది . మీరు మాట్లాడింది ఎవరికి తెలియడం లేదు . హౌసుకే పరిమితమైంది .

( ఈ సందర్భంగా నినాదాలు చేస్తున్న కాంగ్రెసు సభ్యులకు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులందరు ఏకంగా లేచి చేతులెత్తి నమస్కరించడం జరిగింది .)

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- ఇంకా కొన్ని పర్యవేక్షించవలసిన అవసరం వుంది టైమ్ టు టైమ్ ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకుంటున్నాము . ఇన్‌ఫర్‌మేషన్ వచ్చినవెంటనే సభలో చెప్పాలి . రాష్ట్ర ప్రజానీకానికి చెప్పాలనే ఉద్దేశ్యంతో వచ్చాను అక్కడ నుండి . ఇన్‌ఫర్‌మేషన్ రావాలంటె, సమయం పడుతుంది . ఈ సమయంలో ప్రభుత్వ పరంగా ఏవిధంగా చర్యలు తీసుకోవాలో, , జిల్లా అధికారులను, రాష్ట్ర యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరుగుతోంది . గౌరవసభ్యులతో కోరుచున్నాను . ఈ ప్రాంతంలో ఎవరు అయితే వున్నారో, ఎక్కడ అయితే వరదలు వచ్చే అవకాశం వుందో ఆ ఇన్‌ఫర్‌మేషన్ అందరికి అందుబాటులో వుంచాము . మీరు కూడా సహకరించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి కృషిచేయాలని కోరుకుంటున్నాను . ప్రజలు ఇబ్బంధుల్లో ఉన్నప్పుడు రాజకీయాలు చేయడం కరెక్టు కాదు . దీవల్ల రాష్ట్రం నష్టపోతుంది . ప్రజలకు న్యాయం జరుగకుండా పోతుంది అని మరొక్కసారి మిమ్మల్ని కోరుకుంటున్నాను . మళ్లీ తెలియచేస్తున్నాను -- ఎప్పటికప్పుడు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను . ఇన్‌ఫర్‌మేషన్ మీ ముందు పెడుతున్నాను . ఆ విధంగా మీరు కూడా అప్రమత్తంగ వుండాలని కోరుకుంటూ, మీ అనుమతితో నేను వెళ్తున్నాను అధ్యక్షా ... ( ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు సభనుండి నిష్క్రమించడం జరిగింది . )

( ఈ సమయంలో తెలుగుదేశం శాసనసభ్యులు అంతా లేచి చేతులెత్తి నమస్కరించడం జరిగింది . కాంగ్రెసు శాసనసభ్యులు కూడా ప్రతినమస్కారాలు చేయడం జరిగింది . )

డా . కె . లక్ష్మణ్ :- ప్రజలు ఈరోజు భారీ వర్షాపాతానికి గురి అయ్యారు . అనేక ఇబ్బంధులను ఎదుర్కొంటున్నారు . సహాయక చర్యల గురించి చర్చలు కొనసాగుతుండగా ప్రతిపక్ష సభ్యులు సభలో అడ్డుకుంటున్నారు . అనేక సమస్యలు వున్నాయి - వాటిని చెప్పడానికి సభద్వారా ప్రయత్నిస్తున్నాము . దయచేసి, కాంగ్రెసువారు కుడా సహకరించాలని కోరుచున్నాను . ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు . 13 జిల్లాలు నష్టపోయాయని, గోదావరి నీటి మట్టం పెరుగుతోందని, ఆ రకంగా ఆందోళన కు గురి అవుతున్నారని చెప్పడం జరిగింది . చాలా మంది ఈరోజు సహాయకచర్యలలో పాల్గొంటున్నారు . ప్రధానంగా ఈరోజు బియ్యం పంపిణీ జరుగుతోంది . మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేశారు . ఎస్సెన్షియల్ కమోడిటీస్, బియ్యంగాని, వంటపాత్రలుగాని, బట్టలు వెంటనే వారికి అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది . కాబట్టి, సివిల్ సప్లయిస్ మంత్రిగారు ప్రజలకు అందుబాటులో వుండే విధంగా, ఏర్పాట్లు చేయాలి . రేషన్‌కార్డులు కొట్టుకుపోయాయి . కాబట్టి, వారికి కూపన్ల ద్వారా కిరోసిన్ సప్లయి చేయాలి . లేకుంటె, వారికి కిరోసిన్, బియ్యం వచ్చే అవకాశం లేదు . జంటనగరాలలో , వర ద తాకిడికి గురైన ప్రాంతాలలో అందరికి విధిగా కిరోసిన్ పంపిణీ చేయాలి . బియ్యం అందరికి లభ్యం కావాలి . అంతేకాకుండా, ఈరోజు రెవిన్యూ అధికారులు వివధ జిల్లాల నుంచి వచ్చారు . 100 శాతం ఎన్యుమరేషన్ కావడం లేదు . ఎన్యుమరేషన్ లో అందరిని విధిగా నమోదు చేసుకోవాలి . అందుకు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది . ఇళ్లు కోల్పోయిన వారికి వెంటనే సహాయం చేయాలి . పాక్షికంగా పోయిన ఇళ్లకు - వారికి కూడా వెంటనే సహాయం చేయాలి . ఈ విషయంలో అధికారులందరు కూడా యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ముందుకు రావాలని కోరుచున్నాను . ప్రజలను అప్రమత్తం చేయడానికి తగిన సూచనలు ఎప్పటికప్పుడు అధికారులు అంధించాల్సిన అవసరం వుంది . ఇప్పటికే ట్యాంకుబండు పై వచ్చిన వదంతుల వల్ల ప్రజలలో భయానక పరిస్థితి

ఏర్పడింది . హైదరాబాదులో కొందరు ఈ విధంగా వదంతులను సృష్టిస్తున్నారు . కాబట్టి, ప్రభుత్వం అప్రమత్తంగా వుండడానికి అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని మీద్వారా కోరుచున్నాను .

మ. 12.00

( పోడియం వద్ద గల కాంగ్రెస్ సభ్యుల నుండి రోల్‌బ్యాక్ అనే నినాదాలు)

శ్రీపి. అశోక్‌గజపతి రాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో పరిస్థితి చాలా దయనీయంగా ఉంది.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి. వరద బాధితులను కాపాడాలి అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు)

లక్ష మందిని ఎవాక్యుయేట్ చేశాము. 206 రిలీఫ్ క్యాంపులను పెట్టాము. ఫుడ్ బ్యాగ్స్ 3,20,960 పంపిణీ చేయడం జరిగింది. 762 మెడికల్ క్యాంపులు మన రాష్ట్రంలో పని చేస్తున్నాయి.

They are serving the persons affected by the natural calamity. All the affected families are given financial assistance.Till now, rice is also distributed. 6,495 క్వింటాల్స్ బియ్యం ఇచ్చాము. డ్రింకింగ్ వాటర్ కూడా సాచెట్స్‌లో డిస్ట్రిబ్యూట్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. చాలా మంది సీనియర్ అధికారులను డెప్యూట్ చేశాము. రిలీఫ్ వర్క్స్ వారు చూస్తున్నారు. చాలామంది మంత్రులు కూడా ఆ ప్రాంతాలలో తిరుగుతున్నారు. కిరోసిన్ కూడా అందుబాటులో ఉంచే ప్రయత్నం చేస్తున్నాము. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా కూడా రిలీజ్ చేశాము. బ్రీచ్ అయిన ట్యాంకులను రెస్టోర్ చేయడం జరుగుతోంది. ఇప్పటికే ముఖ్యమంత్రిగారు కర్నూలు, గుంటూరు, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో పర్య టనలు చేసి ఉన్నారు. గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. రిలీఫ్ మెజర్స్ కోసం వెళ్లమని జిల్లా కలెక్టర్లకు చెప్పడం జరిగింది. The District Collectors have been asked to draw the relief amounts immediately under T.R27. They have anticipated to have incurred an expenditure of Rs.10 crores. Under this situation, it is likely to go up. Quantities of Rice have been stocked everywhere so that we can reach out to the poor people.

ఇప్పటికే గోదావరికి సంబంధించి అందిన వార్నింగ్ గురించి ముఖ్యమంత్రిగారు సభ దృష్టికి తెచ్చారు. గడచిన రాత్రి ఏటూరునాగారంలో 215 మి.మి. వర్షపాతం పడింది. కాళేశ్వరంలో 230 మి.మి. పడింది. మహదేవ్‌పురంలో 174 మి.మి. పడింది. మంథనిలో 155 మి.మి. పడింది.

Heavy rainfall is also recorded in the rivulets of Sabari, Pranahitha and Indravathi. The level of Godavari is rising. It had already reached 147.5 feet. The first warning level is 143 feet at Eturunagaram and Bhadrachalam.

ముఖ్యమంత్రిగారు సి.డబ్ల్యు.సి వార్నింగ్ కూడా సభ దృష్టికి తెచ్చారు. ఇది మరింత సమస్యను పెంచే విధంగా ఉందని తమ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి రోల్‌బ్యాక్ అనీ, తెలుగుదేశం ప్రభుత్వ నిరంకుశ విధానాలు నశించాలి అనే నినాదాలు)

Tammileru and Errakalva have flooded West Godavari district causing inundation of one lakh hectares of Paddy. It has also resulted in the level of Kolleru lake rising. Water has also entered 123 high lying villages. Heavy rainfall is also expected in the next forty eight hours in Karimnagar, Warangal, Nizamabad, Adilabad, Khammam, Srikakulam, Vizianagaram and Visakhapatnam districts.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః వరద పరిస్థితి గురించి మంత్రిగారు మాట్లాడుతూ రు. 10 కోట్లు ఇస్తామని అన్నారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజుః ఇప్పటికే రు.10 కోట్లు ఖర్చయింది అన్నాను. ఇంకా ఖర్చవుతుంది. For relief money will not be a problem.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ప్రివెన్టివ్ మెజర్స్ గురించి ఎక్కడెక్కడ ఫ్లడ్ అలారమింగ్ సిట్యుయేషన్స్ ఉన్నాయో, అక్కడ రిహార్సల్స్‌ను ప్రతి సంవత్సరమూ చెయ్యవలసి ఉంటుంది. చెయ్యలేదు. ఇప్పటికయినా, కనీసం ఆ ఏరియాస్‌లో పరిస్థితిని చెప్పాలి. ఆ ప్రాంతాలలో కిరోసిన్ ఉందా, అగ్గిపెట్టెలున్నాయా, ఇసుక బస్తాలు నింపి ఉన్నాయా, కావలసిన ఫండ్స్ పెట్టారా లేదా చూడాలి. ఇక్కడ ఉండి చెబుతున్నారే కానీ క్రింది స్థాయిలో నిర్ణయాలు తీసుకోవడం లేదు. కమ్యూనికేషన్ సిస్టమ్ లేదు. కొందరు ప్రెస్ వారు రిలీఫ్ కమీషనర్‌ను అడిగితే, ఎంత మంది చనిపోయారు, ఎన్ని గ్రామాలు మునిగిపోయాయి అనే వివరాలు అడిగితే, సమాచారం లేదని చెప్పి, 24 గంటల క్రితం ఉన్న సమాచారాన్నే ఇచ్చారు తప్ప, లేటెస్ట్ ఫిగర్స్ ఇవ్వలేదు. కమ్యూనికేషన్ విధానం కానీ, అధికారులు కానీ ఎంత అలర్ట్‌గా ఉన్నారో దీనిని బట్టి తెలుస్తున్నది. ఇప్పటికయినా సరే అఫిషియల్ మెషినరీని ప్రాపర్‌గా సెటప్ చెయ్యండి. వారికి కావలసిన పవర్స్, ఫండ్స్ ఇవ్వండి. వర్క్అవుట్ చెయ్యండి. ఎక్కడికక్కడ డివిజన్ చేసి, పవర్స్ ఎలొకేట్ చెయ్యండి. అప్పుడే వారు ఈ పరిస్థితిని కంట్రోల్ చెయ్యగలుగుతారు. అదుపులోకి తేగలుగుతారు. ప్రజల ప్రాణ, ఆస్థి రక్షణలను చెయ్యగలుగుతారు. ఆ డైరెక్షన్‌లో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుందా, లేదా అనేది మనం చూడాలి. తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీని మరొకసారి కోరుతున్నాను. ఫ్లడ్ సిట్యుయేషన్ చాలా అలారమింగ్‌గా ఉంది. గోదావరి పొంగుతోంది. వర్షాలు ఇంకా వస్తాయని సి.డబ్ల్యు.సి వారు, వాతావరణ శాఖ వారి నుండి సమాచారం ఉంది. కనుక ఇప్పటికైనా కాంగ్రెస్ సభ్యులు దయచేసి వరద పరిస్థితి మీద చర్చలో పాల్గొని, వారి వారి ప్రాంతాలలో గల ప్రజలను వరద తాకిడి నుంచి కాపాడాలని, వారి ప్రాణాలను కాపాడి, వారి ఆస్థులను కాపాడాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. వారి నాయకులు దివాకర రెడ్డిగారికి పదే పదే విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

( కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి నిరంతరాయంగా రోల్ బ్యాక్ అనీ, తెలుగుదేశం ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి అనే నినాదాలు )

శ్రీ వై. రామకృష్ణుడుః మేడమ్ స్పీకర్, ప్రొసీజర్ ప్రకారం చూస్తే, హవుస్ ఆర్డర్‌లో లేకుండా చెప్పరాదు. కాకపోతే బయట గల పరిస్థితి వేరు. చాలా అలారమింగ్ సిట్యుయేషన్ ఉంది. గౌరవ సభ్యులు కోఆపరేట్ చేసి, చర్చలో పాల్గొనాలని కోరుతున్నాను. అయితే వారి మనస్థత్వం మారడం లేదు. ఎంతసేపూ వారు పట్టుకున్న ఒక్క దానినే పట్టుకుని మాట్లాడుతున్నారు. ఇక్కడ వారి సమక్షంలోనే, ప్రభుత్వ ఆలోచన, బయట గల పరిస్థితి గౌరవ సభ్యులకు చెబితే, దానిని దృష్టిల పెట్టుకుని అయినా, ఒక నిమిషం కాకపోతే మరొక నిమిషంలోనయినా మారుతారని, వారి సమక్షంలోనే చెబుతున్నాము. గంట సేపటి నుంచీ చూస్తున్నాము. బయట ఎంతో సీరియెస్‌గా ఉంది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రమంతా ఇబ్బందిలో ఉంది. చాలా అలారమింగ్‌గా ఉంది. అన్ని జిల్లాలలో పరిస్థితి ఇబ్బందిగా ఉంది. దీని గురించి ప్రభుత్వం ఒకవైపు నుంచి చెబుతున్నా, వారు ఫీల్ కాకుండా, ఒకే కార్యక్రమం కోసం పట్టుకుని కూర్చోవడం సమంజసం కాదు. బయట గల పరిస్థితిని చెప్పి, దాని వల్లనయినా వారి మనసు మార్చాలి అనే ఉద్దేశంతోనే వారిని ఇక్కడ ఉంచడం జరిగింది. ఆ విధంగా వారు మనసు మార్చుకోకురా, గవర్నమెంట్ చెప్పింది పట్టించుకోకుండా, ప్రత్యేకంగా ఒక కార్యక్రమం కోసం ఉండడం మంచిది కాదు. ఇప్పటికయినా వారు మనసు మార్చుకుని, సమాచారం తెలుసుకున్న తరువాత తగిన విధంగా ప్రవర్తించకపోతే, రాష్ట్ర ప్రజలు వారిని క్షమించరు. సభలో ఆర్డర్

లేకపోయినా, బయట గల పరిస్థితిని బట్టి, ప్రజలకు, సభ్యులకు వివరణ ఇవ్వాలనే ఉద్దేశంతో, ప్రభుత్వం సమాచారాన్ని అందిస్తోందని తెలియచేస్తున్నాను.

మ. 12.10

Ms. DELLA GODFREY : Madam, through you I appeal to the Congress Members to resume their seats. Madam, we are now facing a big crisis in the form of heavy rain and floods. The Hon'ble Chief Minister and his Cabinet colleagues have also appealed to the Hon'ble Members to resume their seats. I, therefore, request them to resume their seats. I personally request Mr. J.C. Diwakar Reddy and his colleagues to co-operate with the Chair.

( Interruptions )

Please let the proceedings of the House go on. Please, seriously think about floods and the havoc they caused to the people of Andhra Pradesh. You have to wait for only three or four days. Later, you can fight for your cause. But, today we are discussing about the flood situation and the relief measures to be taken up by the Government. So, let the discussion go on. Please take up the matter seriously.

శ్రీ టి. వెంకట రమణా రెడ్డి:- అధ్యక్షా ఈ రోజు గోదావరి తీరంలో ఉన్న గ్రామాలన్ని ముంపుకు గురయ్యాయి. ప్రభుత్వం అక్కడ ఉన్న ప్రజలను షిఫ్ట్ చేయడానికి, వస్తువులను, పశువులను షిఫ్ట్ చేయడానికి బస్‌లు కానీ, లారీలు కానీ ఏమైనా వెహికల్స్ అరేంజ్ చేశారా? ప్రత్యేకంగా ఈ భారీ వర్షాలు కాంగ్రెస్ వారి ఉరుములు, అరుపులతోనే పడుతున్నాయి. తెలంగాణాలో ఎక్కడైనా, ఏమైనా ప్రాణ నష్టం జరిగినా దానికి కాంగ్రెస్ వారే బాధ్యులు. సభా హక్కులు కాపాడవలసిన బాధ్యత వారి పైన ఉంది అని మేము చెబుతున్నాము. ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత వారి పైన ఉంది. ఏ ప్రాణ నష్టం జరిగినా కాంగ్రెస్ వారే బాధ్యత వహించాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అధ్యక్షా, ,

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా సీరియస్ విషయం ఉంది నన్ను చెప్పనివ్వండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- దివాకర రెడ్డి గారూ, మీరు మాట్లాడినప్పుడు మీకు అవకాశం ఇస్తాను. కూర్చోండి.

( ఈ సందర్భంలో కాంగ్రెస్ శాసన సభ్యుల పోడియం వద్ద నుంచి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

దివాకర రెడ్డి గారూ మీరు మాట్లాడినప్పుడు మీ సభ్యులను అందరినీ కామ్‌గా కూర్చోమని చెబుతున్నారు. అలాగే మిగతా సభ్యులు మాట్లాడుతున్నప్పుడు వారు మాట్లాడకుండా అడ్డుకోవడం, ఇబ్బంది పెట్టడం చేయకుండా చూడవలసిన బాధ్యత మీ పైన ఉంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా, మేము ఉదయమే ఒక నోటీసు ఇచ్చాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

ఐ యామ్ కమింగ్ టు ది పాయింట్. వై ఆర్ యూ వర్రీ? దానిలో స్పష్టంగా వరదల వల్ల వస్తున్న నష్టం, అలాగే ఈ వరదల వల్ల ప్రభుత్వం పెంచిన ఎలక్ట్రిసిటీ ధరలు ఏ విధంగా కట్టలేకపోతున్నారో, దాని మీద ఆలోచన చేయాలని, దానిపైన డిస్కస్ చేయాలనే మాట చెప్పాము. ప్రభుత్వం వైపు నుంచీ చెప్పే మాట ఏమంటే గతంలోనే దానిని డిస్కస్ చేశామూ, ఇప్పటికే రెండు రోజుల నుంచి వరదల గురించి డిస్కస్ చేస్తున్నాము, ప్రత్యేకంగా డిస్కస్ చేయవలసినటువంటి అవసరం ------

(అంతరాయం)

ఐ యామ్ కమింగ్ టు ది పాయింట్. అధ్యక్షా, డిస్కస్ చేయవలసిన అవసరం లేదు అన్న మాట అటువైపు నుంచి వస్తున్నది. ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ మేము దీనిని ఎందుకు డిస్కస్ చేయాలీ అని చెప్పాము అంటే అక్కడ ఓల్డ్ ఎం.ఎల్.ఏ క్వార్టర్సులో సి.పి.ఎమ్., కాంగ్రెస్ పార్టీ వారు రమా రమి 50 మంది ఇప్పటి వరకు.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఐ గాట్ ఎ పాయింటాఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్:- వాటీజ్ యువర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎదుటిమెంబర్స్ చెప్పిన దానిని మిస్‌లీడ్ చేయడం మంచి సంప్రదాయం కాదు. నేను చాలా క్యాటగారికల్‌గా చెప్పాను. ఇప్పటికే టూ డేస్ డిస్కస్ చేశాము. థర్డ్ డే కూడా డిస్కస్ చేయడానికి గవర్నమెంట్‌కి అభ్యంతరం లేదు. అందుకే క్వశ్చనవర్ ముందు డిస్కస్ చేయమన్నాము. క్వశ్చనవర్ కూడా అయిపోయింది. డిస్కస్ చేద్దాము అని స్టార్ట్ చేశాము. ముఖ్యమంత్రిగారు హౌస్ కి మూడవ రోజు బ్రీఫ్ చేయడం జరిగింది. రెవిన్యూ మినిస్టర్ గారు ఒకవైపు చెబుతున్నారు. సభలో ఒకవైపు క్లారిఫికేషన్స్ అడుగుతున్నారు. సభ నడుస్తూనే ఉంది. దానిని కూడా నేను చాలా క్యాటగారికల్‌గా చెప్పాను. ఇప్పుడు ఉన్న ప్రమాదమైన పరిస్థితిలో సభ్యులు ఉండగానే మేము చెప్పుకునే బాధ్యత, ఈనాడు హౌస్‌కే కాకుండా, ప్రజలకు చెప్పాలి కాబట్టి హౌస్ ఆర్డర్‌లో లేకపోయినా ఈ నాడు అర్జంట్‌గా ఈ సమాచారం ప్రజలకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో మేము చెబుతున్నాము. ఒకవైపున డిస్కషన్ జరుగుతుంటే గౌరవ సభ్యులు లేచి డిస్కషన్‌కు ఎలౌ చేయడం లేదూ అనడం మంచి సంప్రదాయం కాదు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- వారు డిస్కషన్ కు ఎలౌ చేయడం లేదూ అని చెప్పడం కాదు. నేను అటువైపు నుంచి ట్రెజరీ బెంచెస్ నుంచి ఎలక్ట్రిసిటీ పైన ఇంతకు ముందు డిసచేశాము, ఈ వరదల పైన రెండు రోజులు డిస్కస్ చేశాము. . . .

(అంతరాయం)

మీకు అవసరం లేకపోతే నేను ఎందుకు చెప్పాలి? అధ్యక్షా డిస్కస్ చేశాము అన్నారు. ఇవ్వాళ ఉన్న ప్రత్యేకమైన పరిస్థితి ఏమంటే రాష్ట్రంలో 5ం మంది ఎమ్.ఎల్.ఏలు ఓల్డ్ ఎమ్.ఎల్.ఏ క్వార్టర్సులో నిరాహార దీక్షలోఉన్నారు. ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారు. మరీ ముఖ్యంగా సి.పి.ఐ (ఎమ్) ఎమ్.ఎల్.ఏ రాజయ్య గారు కోమాలోకి వెళ్లారు. అందుకనే ఇది ప్రధానమైన అంశం కాబట్టి, ఎలక్ట్రిసిటీ ప్రధానమైన అంశం కాబట్టి ఇక్కడ డిస్కస్ చేయాలని చెప్పాము.రాజయ్య గారు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు అని చెప్పినా కూడా మీకు చీమ కుట్టినట్లయినా లేదా? ఇంత కంటే ముఖ్యమైన విషయం ఏముంది? వరదలలో ఒకవైపున పది రూపాయలు చేతికి ఇచ్చి ఆ పైన వంద రూపాయలు పీక్కు తింటున్నది ఈ ప్రభుత్వం. ఇస్తున్న సహాయం పదో పరకో ఇచ్చి ఈ ఎలక్ట్రిసిటీ పేరు చెప్పి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఇది న్యాయమైనది కాదు. ఈ వరదలు కూడా ముఖ్యమైన విషయమే. అందుకే చెబుతున్నాను. రోల్ బ్యాక్ కండి. రాజయ్య గారు కోమాలో ఉన్నారు. ఇప్పుడు ఇది ఇంపార్టెంట్ విషయం కాదా?ఇది అవసరం కాదా? ఇది చాలా ఇంపార్టెంటైన విషయం. వరద గురించి ఎంత ప్రత్యేకత ఉన్నదో ఎలక్ట్రిసిటీకి అంతే ప్రత్యేకత ఉన్నది. 50 మంది ఎమ్.ఎల్.ఏలు నిరాహార దీక్ష చేస్తున్నారు. వేలాది మంది కార్యకర్తలు బజార్లలో రోడ్ల మీద ఉన్నారు. ప్రభుత్వం దమన నీతి సాగిస్తున్నది. మా కార్యకర్తలు రాకుండా అడ్డుకుంటున్నారు. వెహికల్స్ సీజ్ చేశారు. డ్రైవర్స్‌ని లోపల పెట్టారు. అన్నం, నీళ్లు లేకుండా కార్యకర్తలు రోడ్ల మీద ఉన్నారు. ఇది డిస్కస్ చేయడం ముఖ్యమైనది ఔనంటారా? కాదంటారా?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఏదైతే గొడవ జరుగుతున్నదో అక్కడ డాక్టర్లు, మెడికల్ కేర్ అంతా తీసుకోవడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు ఇప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది. వెంటనే మెడికల్ అండ్ హెల్త్ మినిస్టరు గారిని వెళ్లమని చెప్పాము. వారు అటెండ్ అవుతారు. హాస్పిటల్‌కు గాని, ఎక్కడా గానీ తగిన హెల్త్ కేర్ తీసుకోవడం జరుగుతుంది. వారు నిరాహార దీక్ష మొదలు పెట్టినప్పటి నుంచీ కూడా ప్రతి రోజూ హెల్త్ మినిస్టరు గారు వెళ్లి చూస్తున్నారు. అదే విధంగా డాక్టర్లను డెప్యూట్ చేశారు. హెల్త్ సబ్జెక్టు కాబట్టి వారు టాకిల్ చేస్తున్నారు. వారు రోజూ చూస్తున్నారు.
మ. 12-20

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, 20 మందో, 30 మందో, 50 మందో , 100 మందో కాదు, 20 లక్షల మందికి పైన నిరాహార దీక్షలో వున్నారు. ఇంకా ఎంత మంది ఇలా నిరాహారదీక్షలోకి వెడతారో చెప్పలేము. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వంతో సహకరించవలసినదిగా నేను ప్రత్యేకంగా గౌరవ సభ్యులందరిని ప్రార్థిస్తున్నాను. ముఖ్యంగా నేను కాంగ్రెస్ పార్టీకి మనవిచేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ, అదే విధంగా లెఫ్ట్ పార్టీలన్నీ కూడా 28వ తారీఖునాడు జగజ్జీవన్‌రామ్ విగ్రహం దగ్గర సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి పర్మిషన్ కోరారు. ఆ సమావేశం ఒక పర్టిక్యులర్ ప్లేస్‌లో పెట్టుకుంటామని కోరిన తరువాత జగజ్జీవన్‌రామ్ విగ్రహం దగ్గర పెట్టుకోవడానికి ఎప్పుడు పర్మిషన్ ఇవ్వలేదు గనుక సాధ్య పడదని సి.పి.గారు రిజక్ట్ చేశారు. అదే విధంగా అసెంబ్లీ వైపు ప్రొసెషన్‌గా వెడతామని అంటే అది కూడా సాధ్యం కాదని రిజక్ట్ చేయడమయింది. ఈ రోజు, నిన్న వాళ్ల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశాము. రోశయ్యగారు, దివాకరరెడ్డిగారు అదే విధంగా సి.పి.ఐ., సి.పి.ఐ.ఎమ్.ల ప్రతినిధులు కూడా వచ్చారు. ఆ సమావేశంలో స్పష్టంగా మేము చర్చించుకున్నాము. దివాకరరెడ్డిగారు ఇక్కడే వున్నారు. మేము జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాత్రమే మీటింగు పెట్టుకుంటామని అన్నారు. నిజాం కాలేజీలో పెడితే బాగుంటుంది, వాల్ ఒక్కటే గదా అడ్డము, అందులో పెట్టుకోమని మేము కోరాము. ఇద్దరు సపరేట్‌గా పెట్టుకుంటారా, ఒకే దగ్గర పెట్టుకుంటారా అని అడిగాము.ఒక గంట తరువాత చెబుతామని చెప్పి ఒకటిన్నర గంటకువెళ్లిపోయారు. సాయంకాలం వరకు మాకు ఏమీ చెప్పలేదు. అరేంజ్‌మెంట్స్ చేయడం గురించి మరల నేనే ఇన్షియేట్ తీసుకున్నాను. ఆ విధంగా నేను రోశయ్యగారిని, సుధాకరరెడ్డిగారిని ఫోన్‌లో కాంటాక్ట్ చేసి మాట్లాడాను. ఆ సమయంలో అక్కడ సత్యనారాయణరావుగారు కూడా వున్నారని అంటే వారితో కూడా

మాట్లాడాను. రాఘవులుగారితో కూడా మాట్లాడాను. ఏమి చేయదలచుకున్నారనివారిని అడిగాను. పర్మిషన్ ఇస్తే జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పెట్టుకుంటామని అంటే పర్మిషన్ ఇచ్చాము. సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ మీరు ఎక్కువ మంది జనాన్ని తెస్తామని అంటున్నారు కాబట్టి ప్రశాంతంగా మీ, మీ కార్యక్రమాలు నిర్వహించుకుని పంపించమని కోరాము. దానికి వారు ఒప్పుకున్నారు. మరల ప్రొసెషన్ స్టార్ట్ చేసుకుంటూ మేము ఖచ్చితంగా అసెంబ్లీకి పోవలసిందే అని గొడవ పెట్టుకున్నారు. ఇది మంచి పద్ధతి కాదనినేను సభ్యులకు రిక్వెస్ట్ చేస్తున్నాను. దివాకరరెడ్డిగారు ఇక్కడే వున్నారు. వారు నిన్న జరిగిన సమావేశంలో కూడా వున్నారు. దయచేసి వారైనా వెళ్లి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మొన్న సి.పి. రిజక్ట్ చేస్తే అన్ డెమాక్రటిక్ అన్నారు. 26వ తారీఖునాడు సాయంత్రం 7 గంటలకు పర్మిషన్ అడిగారు. ఖచ్చితంగా జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్దే పెట్టుకుంటామని అంటే వారిని నమ్మి పర్మిషన్ ఇచ్చాము. మరల ఇప్పుడు అసెంబ్లీకి వెడతామని అంటే అది సాధ్యం కాదని వద్దు అన్నాము. నెక్స్ట్ డేనే నేను గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. మేజర్ అపోజిషన్ పార్టీ వాళ్లు సమావేశాన్ని ఏర్పాటు చేసుకురటామన్నప్పుడు మనం రిజక్ట్ చేయడం బాగుండదు గనుక వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించుకుందామని పిలిపించి మాట్లాడాము. అప్పుడు అందరం పెద్దమనిషి తరహాలో ఒక అంగీకారానికి వచ్చాము. జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పెట్టవద్దు, ఇక్కడి దాకా వస్తే మాకు కంట్రోల్ చేయం కష్టం అవుతుంది కాబట్టి ఇందిరాపార్కు దగ్గరనో లేకపోతే సుందరయ్య విజ్ఞాన మందిరం దగ్గరనో పెట్టుకుంటే బాగుంటుందని పోలీసులు చెప్పినా వీరిని నమ్మి అలాంటిది ఏమీ వుండదు, అరేంజ్‌మెంట్స్ చూడండి, ఒక రెస్పాన్సిబుల్ ఆపోజిషన్ పార్టీ ఖచ్చితంగా ఆదే ప్లేస్‌లో పెట్టి తీరుతామని అంటున్నది కాబటి పెట్టుకోనియ్యండి, ఫరవాలేదు, వాళ్లు సహకరిస్తారని చెప్పడం జరిగింది. ఆ విధంగా సమావేశం ఏర్పాటు చేసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మీరుజనానికి ఏమేమి సమస్యలుచెప్పుకుంటారో చెప్పండి, ఆ తరువాత డిస్‌బర్స్ అయి ఎవరి గ్రామాలకు వారు వెళ్లిపోతే బాగుంటుందని చెప్పిన తరువాత కూడా మేము అసెంబ్లీ వైపు దూసుకు వస్తామని ఈ విధంగా అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేసి ఏదో ఒక రకంగా వయలేషన్ క్రియేట్ చేయాలి, పోలీసులతో తగాదా పడాలి, ప్రాపర్టీలను డిస్ట్రాయ్ చేయాలనే పద్ధతి మంచిది కాదు. దివాకరరెడ్డిగారు ఇక్కడే వున్నారు కాబట్టి నిన్నటి సమావేశంలో ఏమి మాట్లాడుకున్నది, వారు ఏమి అగ్రీ అయినది చెప్పవలసిన అవసరం వున్నది.

పోలీసులు అరెస్టు చేస్తున్నారని చెప్పారు. నేను రాత్రి అంతా మాట్లాడాను. వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. ఎంతమంది వస్తారో రానియ్యండని చెప్పాము.మార్నింగు కూడా వారు ఎంత మంది వచ్చినా ఎలౌ చేశాము. ఈ రోజు అందరు ప్రశాంతంగా పోవాలి తప్ప ఈ విధంగా ప్రాబ్లమ్స్ క్రియేట్ చేయడం బాగుండదు. నేను మొదటే చెప్పాను. ఒక వైపు రాష్ట్రం అంతటా వరదలు వచ్చి దారుణమైన పరిస్థితులలోవుంటే మొత్తం పోలీసులు కానీ, అడ్మినిస్ట్రేషన్ అంతా రిలీఫ్ మెజర్స్ చూస్తూ వున్నారు. ఫాక్స్‌సాగర్‌కు గండి పడినందువలన అయిదు వందల మంది పోలీసులను పిలిపించి రెండు రోజుల నుంచీ మేమంతా అక్కడ ఇసుక బస్తాలు మోసుకుంటూ అక్కడే ఆ పనిలో వున్నాము. ఇలాంటి పరిస్థితుల్లో సమావేశం వద్దని అంటే 28వ తారీఖునాడు తప్పకుండా పెడతామన్నారు. మొండిగా వున్నారు కాబట్టి సరే పెట్టుకొమ్మని పర్మిషన్ నమ్మి ఇస్తే జనాలను పురి కొల్పి,వాళ్లను రెచ్చగొట్టి అసెంబ్లీ వైపు పోదామని చెప్పడం ధర్మం కాదు. అప్పుడు వారు చెప్పిన దానికి విరుద్ధంగా ఈ రోజు ప్రవర్తించడం మంచిది కాదు.దయచేసి అర్థం చేసుకోవాలి. అనవసరంగా ప్రజానీకాన్ని రెచ్చగొట్టి ఇబ్బందులు మాత్రం పెట్టవద్దు. ముఖ్యంగా దివాకరరెడ్డిగారు వున్నారు కాబట్టి వారికి ఒకసారి రిమైండ్ చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, హోం మంత్రిగాయ చాలా సుధీర్ఘంగా చెప్పారు. వారు చెప్పిన దానిలో కొంత సత్యం వున్నది. కొంత సత్యదూరం కూడా వున్నది. ఒకటిన్నర గంట వరకు వారితో మాట్లాడిన మాట వాస్తవమే. ఇందిరాపార్కు దగ్గర పెట్టమని చెప్పిన మాట, నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో పెట్టమని చెప్పిన మాట వాస్తవమే. నిజాం కాలేజీ గ్రౌండ్స్ తడిగా వున్నదని, మాకు వీలు కాదని , జగజ్జీవన్‌రామ్ విగ్రహం దగ్గర మీటింగ్ పెట్టడం క్రొత్త కాదని మేము అక్కడే మీటింగు పెడతామనే మాట

స్పష్టంగా చెప్పాము. అయినా మేము మాట్లాడుకుని మరల ఎవరి ద్వారానో ఒకరి ద్వారా సమాచారం ఇస్తామని చెప్పిన మాట వాస్తవం. 90 శాతం మేము అక్కడే మీటింగు పెడతామని మా రోశయ్యగారు అప్పుడే స్పష్టం చేశారు. అంతే కాదు మేము హోం మినిష్టరుగారికి అప్పుడే చాల స్పష్టంగా చెప్పాము. అయ్యా మీ నల్గొండ ఎస్.పి.గారు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. ఎవ్వరిని రానియ్యకుండా ఆటంక పరుస్తున్నారు. లారీలను, జీపులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఆర్.సి. పుస్తకాలు తీసుకున్నారు, డ్రైవర్లను అరెస్టు చేయించారో లేదో మాకు తెలియదు కానీ వారి కస్టడీలోకి తీసుకున్నారనే మాట అప్పుడే చెప్పాము. ఆ సమయంలో వారి ప్రక్కన డి.జి.గారు కూడా వున్నారు.

(అధికార పక్షం నుంచి తీవ్ర అంతరాయం)

వారు చెప్పారు. లేదండీ మేము పర్మిషన్ ఇవ్వలేదు కాబట్టి మా ఎస్.పి.గారు ఆ రకంగా చెసి వుంటారు. నేను మరల విచారణ చేస్తాను. సూటబుల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తానని చెప్పారు. అయితే మేము బయటకు వచ్చిన తరువాత చూస్తే పరిస్థితి వేరుగా వున్నది. అనంతపురం నుంచి, గుత్తి నుంచి, నెల్లూరు నుంచి, నల్గొండ నుంచి, రాజమండ్రి నుంచి రానియ్యకుండా ఆటంకపరుస్తున్నారని ఫోన్ కాల్స్ వచ్చాయి.

మ.12.30

మీవాళ్లు, మీ పోలీసులు యింటర్‌ఫియర్ అయి మా వెహికిల్స్‌ను సీజ్ చేశారు, నిలబెట్టారు. అలాగే ట్రైన్స్‌లో ఎక్కిన వారిని ఈడ్చి, ఈడ్చి పాశవికంగా కొట్టారు. కావాలంటే నేను ప్రూవ్ చేస్తాను. నేను ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా చేస్తాను. నేను ప్రూవ్ చేస్తే వారు రాజీనామా చేస్తారా? ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 20 పోలీస్ చెక్‌పోస్ట్స్ పెట్టారు.ఈ నిముషం కూడా మా వెహికిల్స్, జీప్స్ అనేకం రోడ్డు మీద వున్నాయి. అధ్యక్షా, నేను చెబుతున్నది వాస్తవం . మేము మీటింగ్ పెట్టుకుంటామనేమాట స్పష్టంగా చెప్పడం జరిగింది. అదే సందర్భంగా సిపియం నాయకులు రాఘవులు కూడా అదే మాట చెప్పారు. మేము ఎక్కడయినా ఉల్లంఘిస్తే మీరు చేసేది మీరు చేసుకోండి . మాకు అభ్యంతరం లేదు. 144 సెక్షన్ మేము డిఫై చేస్తే మీరు యాక్షన్ తీసుకోవచ్చునని చెప్పాము . ఇంత స్పష్టంగా చెప్పిన తరువాత కూడా యిదే మంత్రిగారు రాష్ట్రం నలు మూలల నుండి వస్తున్న మా కార్యకర్తలను రానీయకుండా అడ్డుపడుతున్న మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.ఈరోజు పోలీసు స్టేషన్స్‌లో మా కార్యకర్తలు ఎంతమంది వున్నారనేది తెలియదా అని అడుగుతున్నాను. 90 రోజులుగా మేము ఈ కార్యక్రమంలో వున్నాము. ప్రభుత్వానికి మా నిరసన తెలుపదలచుకున్నాము. మా కార్యకర్తల వల్ల ఎక్కడయినా చిన్న యిన్సిడెంట్ జరిగిందా అని అడుగుతున్నాను. మీ ప్రభుత్వం, మీ పోలీసులు 150 సందర్భాల్లో పాశవికంగా , ఆడవారు, మగవారు, పిల్లలు, పెద్దలు అని చూడకుండా ఈడ్చి, ఈడ్చి కొట్టడం, మగవారితో ఆడవారిని కొట్టించిన సందర్భాలు లేవా అని అడుగుతున్నాను. మాకు అదే వుద్దేశం వుంటే ఎన్ని కార్యక్రమాలు లేవు ? 90 రోజులు ఈ రకంగా వుండవలసిన అవసరం లేదు. గత పది రోజులుగా మా ఎంఎల్ఏలు అమరణ నిరాహార దీక్షలో కూర్చున్నారు.

(ఇంటరప్షన్స్ )

రాజశేఖరరెడ్డి గారు ప్రాణాపాయ స్థితిలో కోమాలోకి వెళ్లవలసిన అవసరం లేదు. గత 90 రోజులుగా ఏమీ జరుగలేదు. ప్రభుత్వం బలం వుందని పాశవికంగా ప్రవర్తిస్తూ వుంటే సహిస్తున్నాము. వారికి సహకరిస్తున్నాము. మేమా, మీరా అల్లరి చేసేది అని అడుగుతున్నాను. వరద బాధితుల పట్ల ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోంది.

( ఈ దశలో మైక్ కనెక్షన్ తొలగించబడింది )

అమ్మా, మైక్ యివ్వండి.

(ఇంటరప్షన్స్)

తాత్కాలికంగా 5, 10 కిలోల బియ్యం యిచ్చేవాటిని కూడా అందరికి యివ్వడం లేదు. వారికి నిలవడానికి నీడ లేదు. త్రాగడానికి సరియగు మంచినీరు లేదు. ఈ ప్రభుత్వం యిప్పుడు కూడా చేసే వందరూపాయలో, రెండు వందల రూపాయల సహాయమో కేవలం పచ్చ చొక్కాల వారికే చేస్తోంది. కానీ యిదే ప్రభుత్వం ప్రతి ఒక్కరి చేతినుండి వందలాది రూపాయలను ఎలక్ట్రిసిటీ పేరుతో గుంజుకునే పరిస్థితులు తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఇక్కడ వారు ఒ కటి రెయిజ్ చేశారు . దివాకరరెడ్డి గారు నిన్న సమావేశంలో ఏమి జరిగిందో చెప్పారు. ఆ సమావేశంలో జరిగిన డిస్కషన్ అంతా చెప్పారు. వారన్నది కూడా కరెక్టే. వారి వర్కర్స్, సిపియం వర్కర్స్ హైదరాబాదుకు రాబోతున్నారని చెప్పారు. వారిని పోలీసులు అడ్డగించిన విషయం కూడా వారు చెప్పారు. ఆ సమయంలో డిజిపి గారు అక్కడే వున్నందున వారు క్లారిఫై చేశారు. హైదరాబాదులో అసెంబ్లీకి వెడతామని అంటే కమిషనర్ రెఫ్యూజ్ చేసినట్లు వారు చెప్పారు. వారు రెఫ్యూజ్ చేసినప్పటికీ జనం తెలీకుండా వస్తూ వుంటే ఆ రకంగా చేసినట్లుగా వారు చెప్పారు .

(ఇంటరప్షన్స్ )

వారందరిని ఎలౌ చేయవలసిందిగా నేను యిమీడియేట్‌గా చెప్పాను. ఆ రకంగా ఎక్కడయినా ఎవరినయినా యిబ్బంది పెడితే డైరెక్టుగా నన్ను కంటాక్ట్ చేయవలసిందిగా చెప్పాను. చెప్పిన తరువాత కూడా ' మీరు పర్మిషన్ యివ్వకపోయినా ఫరవాలేదు. ఏమయినా చేసుకోండి ' అనడం పద్ధతి కాదు . మేము ఒప్పుకున్న విధంగా మీటింగ్ కొరకు పర్మిషన్ యిచ్చాము. ఆ రకంగా మీటింగ్ నిర్వహించుకొని వెళ్లవలసిన వ్యక్తులు, ఆ రకంగా కాకుండా ఇక్కడ అసెంబ్లీకి వెడతామని డిమాండ్ చేసి అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేయడం ఎంతవరకు న్యాయమనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. చెప్పిన రకంగా మాట మీద నిలబడుతున్నారా? మొదటి నుండి అనుకున్న కార్యక్రమం కాకుండా, సమస్యను క్రియేట్ చేసి తాము అనుకున్నది నెరవేర్చుకోవాలనుకోవడం న్యాయం కాదు. ఏదో ఒక రకంగా హైదరాబాదులో ఈ రోజు సమస్యను క్రియేట్ చేయవలసిందే, లేనిపోని సమస్యలు సృష్టించవలసిందే అనే పద్ధతిలో వారు చేయడం ధర్మం కాదు, పద్ధతి కాదు. దయచేసి మరొకసారి కోరుతున్నాను. కావాలంటే యిద్దరు ముగ్గురు డెలిగేట్స్‌ను పంపించండి . మాకు అభ్యంతరం లేదు. ఇంపార్టెంట్ లీడర్స్ కానీయండి, బాధ్యత గల వ్యక్తులు ఎవరయినా వచ్చి రిప్రజెంటేషన్ యిచ్చినట్లయితే తీసుకోవడానికి మేము సిద్ధంగావున్నాము . మా ఆఫీసర్స్‌కు నేను చెబుతాను. వెహికల్స్ రానిస్తారు . సభను నిర్వహించుకోండి . డెలిగేషన్ తీసుకురాండి . స్పీకర్ గారిని, ముఖ్యమంత్రి గారిని,నన్ను ఎవరిని కలవాలనుకున్నా డెలిగేషన్‌ను ఎలౌ చేస్తాము. అంతే తప్ప అమాయక జనాన్ని అసెంబ్లీ వద్దకు తీసుకురావడం ధర్మం కాదండీ . అది పద్ధతి కాదు. నిన్న చెప్పిన మాట మీద నిలబడాలని మిమ్ములను మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. లారీస్‌ను ఆపినట్లుగా చెబుతున్నారు. జనం లేకపోతే ఏమి చేయాలి? ఈరోజు మూడు వేల మంది కూడా మీ తరఫున రాలేదు.

(ఇంటరప్షన్స్)

జనాలు రాకపోతే మమ్మల్ని ఏమి చేయమంటారు? అది పద్ధతి కాదు. దయచేసి ఏ మాట మీద పర్మిషన్ తీసుకున్నారో దానికి కట్టుబడి వుండండి . ప్రశాంతంగా జనం మీటింగ్ నుండి తమ ప్రాంతాలకు వెళ్లేటట్లు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: రాష్ట్రంలోని వరదలు, అలార్మింగ్ సిట్యుయేషన్ గురించి ఈరోజు డిస్కస్ చేసుకోవాలని అనుకున్నాము. ఇప్పుడు హౌస్ ఆర్డర్‌లో వుంది కనుక మనం దాని గురించి చర్చిద్దాము. మీటింగ్ ఎక్కడ పెట్టుకోవాలనే విషయంలో వారు ఆల్‌రెడీ చర్చించారు. ఇప్పుడయినా సరే వరదలను గురించి స్పష్టంగా ఈ ప్రభుత్వం ఏమేమి ప్రివెంటివ్ మెజర్స్ తీసుకుందో తెలుపవలసిందిగా కోరుతున్నాను. ప్రజలు ఆస్థి, ప్రాణాలు కాపాడడం కోసం ఏయే చర్యలు తీసుకుందీ తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఇదే సందర్భంలో దివాకరరెడ్డి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు వారి యిస్యూస్ రెయిజ్ చేసినప్పుడు మేము అడ్డం రాలేదు. మేము మాట్లాడేటప్పుడు వారి సభ్యులు అడ్డు రాకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు గతంలో లేనంత ఎక్కువగా గోదావరిలో వరదలు వచ్చాయి . 1983, 1986 సంవత్సరాల్లో 330 మి.మి . వర్షం పడగా ఇప్పుడు 400 మి.మి. వర్షం పడింది. ఇంకా వర్షాలు పడుతూనే వున్నాయి . గోదావరి నీటిమట్టం గతంలో కంటే ఎక్కువగా వుంది. ఆ విషయంలో ప్రభుత్వం ఏరకమయిన చర్యలు తీసుకుంది? ఇంతకుముందు ఐడెంటిఫై చేసిన లోతట్టు ప్రాంతాలు వున్నాయి . అక్కడి ప్రజలను ఖాళీ చేయించడానికి ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? కావలసిన చర్యలు తీసుకున్నారా, లేదా? గతంలో సమస్యలు తలెత్తకుండా వుండడం కోసం ముందుగానే రిహార్సల్స్ చేసేవారం . ఇసుక బస్తాలు తయారుచేసేవారం . కొన్ని చోట్ల కిరోసిన్ స్టాక్ చేసే వారం . కొన్ని చోట్ల వోవర్‌హెడ్ ట్యాంక్స్‌లో డ్రింకింగ్ వాటర్ వుంచే వారం . ప్రివెంటివ్ మెజర్స్ తీసుకున్నారా, లేదా? ఎవరు మానిటరింగ్ చేస్తున్నారు? ఏ ప్రాంతంలో ఎవరు మానిటరింగ్ చేస్తున్నారో చెబితే శాసన సభ్యులు అక్కడకు వెళ్లి , సరిగా మానిటర్ చేస్తున్నదీ లేనిదీ చూడడానికి అవకాశం వుంటుంది. స్పష్టమయిన హామీ ప్రభుత్వం నుండి పొందడానికి వీలు వుంటుంది . కనుక ఈవిషయంలో ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

మ .12.40

ఈ రోజు రిలీఫ్ కమీషనర్ కాని, మిగతా ఆఫీసర్స్ ఎవరయితే ఉన్నారో, వారి దగ్గర ఏ రకమైన ఇన్‌ఫర్మేషన్ లేదని మా దగ్గరకు వస్తున్న ఇన్‌ఫర్మేషన్. ప్రెస్ వాళ్లు పోయి అడిగితే, వారు సక్రమంగా చెప్పడం లేదు. ఇన్‌ఫర్మేషన్ లేదని చెపుతున్నారు. ఇంకా కొన్ని ప్లేసెస్‌ల్లో మెడిసన్స్ విషయంలోగాని, ఫండ్స్ విషయంలోగాని ఏవీ లేవంటున్నారు. కాబట్టి ప్రివెంటివ్ మెజర్స్ విషయంలో ప్రభుత్వం నుండి స్పష్టంగా సమాధానం వస్తే, సభ్యులు ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయో చెప్పడానికి, వెంటనే రెస్పాండ్ అయి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. ఇంతకుముందు లొల్లి చేస్తున్నప్పుడు, స్లోగన్స్ ఇస్తున్నప్పుడు చెప్పిన మాటలు మాకు వినపడలేదు కాబట్టి మరొక్కసారి నీట్‌గా, స్టాటిస్టిక్స్ లేకుండా, పాత విషయాలు చెప్పకుండా, ప్రివెంటివ్ మెజర్స్ ప్రభుత్వం ఏమేమి తీసుకుంటున్నదో చెపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రజలు ఏమేమి చర్యలు తీసుకోవాలో , వారు ఏ రకంగా ఈ వరదల విషయంలో రియాక్ట్ కావాలో చెపితే బాగుంటుంది. ఎందుకంటే ఈ రోజు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు, వింటున్నారు కాబట్టి , వారు ఆ రకమైన చర్యలు తీసుకోవడానికి వీలుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తూ, ఈ రకంగా మా యొక్క అభిప్రాయాలను తెలియచేయడానికి అవకాశం కల్పించినందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్: దివాకర్‌రెడ్డిగారు, ఇప్పుడే నేను హెల్త్ మినిస్టర్‌గారిని రాజయ్య ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని రమ్మనమని చెప్పి పంపించడం జరిగింది . వారు హాస్పిటల్‌కు వెళ్లారు. వారు రిపోర్టు ఇస్తామన్నారు.

(అంతరాయం)

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: అధ్యక్షా, ఇంకా ప్రొసెషన్ స్టార్ట్ కాకముందే, బాబు జగజ్జీవన్‌రామ్ స్టాట్యూ దగ్గరకు రాకముందే ఈ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణాన్ని క్రియేట్ చేసి ఆడవాళ్లను, పిల్లలను గుర్రాలతో తొక్కిస్తున్నారు. మహిళలు గగ్గోలు

పెడుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత కూడ కనికరం లేదు. ఈ 90 రోజుల్లో 150సార్లు లాఠీఛార్జ్ చేసిన ఘనత ఈ హోమ్ మినిస్టర్‌కు, ఈ ప్రభుత్వానికే దక్కింది తప్ప, ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఎక్కడా జరగ లేదు.

(కాంగ్రెస్ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

అంత కంటె ముఖ్యమైనది రాజశేఖర్‌రెడ్డిగారు చాల బలహీనంగా ఉన్నారు అని , డేంజర్‌లో ఉన్నారని ఇప్పుడే మెసేజ్ వచ్చింది. అదే విధంగా రాజయ్యగారు కోమాలోకి వెళ్లారు. బాబు జగజీవన్‌రామ్ విగ్రహం వద్ద ఫైరింగ్ చేశారంటున్నారు. కాబట్టి 10 నిమిషాలపాటు హౌజ్‌ను అడ్జర్న్ చేసి, ఏమి జరిగింది తెలుసుకొని, మీరు మాకు తెలపవలసిన అవసరం ఉంది. ఇంత దారుణం జరుగుతున్నా, మనం నిమ్మకు నీరెత్తినట్లుగా ఇక్కడ కూర్చోడం ఎంతవరకు న్యాయం అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారు కోమాలోకి వెళ్లబోయే ప్రమాదం ఉంది. రాజయ్య ఆల్‌రెడీ కోమాలోకి వెళ్లిపోయాడు. కాబట్టి మీరు విచారించి, ఏమి జరిగింది మాకు ఇన్‌ఫామ్ చేయవలసిన బాధ్యత శాసనసభాధ్యక్షురాలిగా మీకు ఉంది. కాబట్టి దయచేసి హౌజ్‌ను 10 నిమిషాలపాటు అడ్జర్న్ చేసి, ఆ ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుని మీరు మాకు తెలియచేయవలసిందిగా సవినయంగా మిమ్మల్ని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ హోమ్.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు బయట జరిగిన సిట్యుయేషన్ గురించి చెపుతున్నారు . గౌరవ సభ్యుల హెల్త్ కండిషన్స్ గురించి వారు చెప్పారు. మేము వెరిఫై చేశాం . నిన్న రాత్రి 12 గంటలకు డిఎమ్ అండ్ హెచ్ఓ, వెళ్లి .....

(అంతరాయం)

నన్ను పూర్తిగా చెప్పనిస్తే, మీకే అర్థం అవుతుంది. మా డి.సి.పి.కూడ వెళ్లి మీరు హాస్పిటలైజ్‌కండి అని రిక్వెస్టు చేశారు. మిగతా వాళ్ల విషయంలో ఏమి జరిగిందో ఇప్పుడు నేనేమి చెప్పదలచుకోలేదు. నెక్స్ట్ డే మార్నింగ్ కూడ వెళ్లి రిక్వెస్టు చేసినా వెళ్లలేదు.

నిన్నటికి నిన్న, మేము ప్రశాంతంగా బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సమావేశం పెట్టుకుంటాం అని చెపితే, ఈ రోజు వారు ఫ్లై ఓవర్ దగ్గర నిలబడి, కొంత మంది జనాన్ని ప్రోత్సహించకుంటూ, విపరీతంగా స్టోన్స్ పెల్టింగ్ చేస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ )

అధ్యక్షా, అసలు వారు ఏమి చేయదలచుకున్నారు? అమాయక ప్రజల్ని తీసుకుని వచ్చి , అందులోకి యాంటి సోషల్ ఎలిమెంట్స్‌ను జొప్పించి, వాళ్లతో రాళ్లను కొట్టిస్తున్నారు. ఏ విధంగా అయినా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేయాలనే దురుద్దేశ్యంతో ఆందోళన జరిపిస్తున్నారు. నేను ఎంతో స్పష్టంగా చెప్పాను మీరు ప్రశాంతంగా మీటింగ్ పెట్టుకొంటామంటేనే పర్మిషన్ ఇస్తామని చెపితే, మేము చాల ప్రశాంతంగా పెట్టుకుంటాం, మిమ్మల్ని ఏ మాత్రం ఇబ్బంది పెట్టం, మీరు పర్మిషన్ ఇవ్వండి అని అడిగితే ఇవ్వడం జరిగింది .అప్పటికీ మా సి. పి . గారు మిగతా ఆఫీసర్స్ అంతా చెపుతూనే ఉన్నారు, సార్ వాళ్ల మాటలు నమ్మవద్దు వారు ఖచ్చితంగా ఏదోఒకటి క్రియేట్ చేస్తారు అని చెప్పినా, వీరి మీద నమ్మకంతో పిలిపించి, వారి మాటల్ని పూర్తిగా నమ్మి, వాళ్లను అలౌ చేస్తే, ఈ రోజు ఈ రకంగా మొత్తం వయలెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఎంతో బీభత్సం కల్గిస్తున్నారు. ఎంతో మంది అమాయక ప్రజల్ని గ్రామాల నుండి తీసుకొని వచ్చి, వారిని ఇబ్బంది పెట్టి, వారిని ప్రొవకేట్ చేసి,

వయలెన్స్ క్రియేట్ చేస్తున్నారు. పోలీసులతో దెబ్బలాడి, లాఠీఛార్జీ చేయించే విధంగా వాళ్లను ప్రొవొకేట్ చేసే దురుద్దేశ్యంతో చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: అధ్యక్షా, మాకు మైక్ ఇవ్వండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: రాజశేఖర్‌రెడ్డి కోమాలోకి వెళ్లబోతున్నారని రూమర్స్ స్ప్రెడ్ చేస్తున్నారు. ఆ రకంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు. అదే మీ పొలిటికల్ ఇంటెన్షన్ అయితే, నిన్ననే మీరు చెప్పి ఉండవలసింది, మేము ఆర్డర్స్‌ను డిఫై చేస్తాం, మేము సమావేశం పెట్టుకోదలచుకోలేదు, అసెంబ్లీకి వస్తాం, వయలెన్స్ క్రియేట్ చేస్తాం అని చెప్పి ఉండవలసింది. అప్పుడు దానికి తగ్గట్టుగా మీకే ఇబ్బంది లేకుండా అరెంజ్‌మెంట్స్ చేసి ఉండేవాళ్లం . చాల పెద్ద మనుష్యుల్లాగా మాట్లాడారు. చాల ప్రశాంతంగా ఉంటామని చెప్పి, ఈ రోజు రాళ్లు కొట్టించుకుంటూ, ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం భావ్యం కాదు, ధర్మం కాదు. బాధ్యత గల అపోజిషన్ పార్టీకి ఇది పద్ధతి కాదు . నేను చాల బాధతో నా యొక్క బాధను వ్యక్తం చేస్తున్నాను ......

( ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి, పోలీసు కాల్పుల్ని విరమింపచేయాలి, పోలీసు జులుంను ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం నశించాలి, ఉద్యమకారులపై పోలీసుల దమనకాండ నశించాలి, శాసనసభ్యుడు శ్రీ రాజయ్య ప్రాణం కాపాడాలి అని నినాదాలు చేశారు)

శ్రీ పి .అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులడిగారు, ఏమి చేస్తారని? ఫుల్ డామేజ్ అయిన ఇళ్లకు రు. 1000 లు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రు. 500 లు , అట్లాగే 20 కిలోల బియ్యం, యుటెన్సిల్స్‌కు, బట్టలకు రెండింటికి కలిపి రు. 500 లు , అదే విధంగా డామేజ్ అయిన షాప్స్‌కు 1000 రూపాయాలు , ప్రాణాలు కోల్పోయిన పెద్దలకు రు. 1,00,000 లు, పిల్లలకు రు. 50,000 వేల చొప్పున, అదే విధంగా పావర్టీ స్కేల్ దిగువన ఉన్న పెద్దలందరికి ఆపద్బంధు స్కీమ్ క్రింద గాని, సి .ఎం .రిలీఫ్ ఫండ్ క్రింద గాని

( కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

లేదా ఇటీవల ప్రైమ్ మినిస్టర్‌గారి రిలీఫ్ ఫండ్ నుండి 50 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు . అది మాకు సహకరిస్తున్నది అని మనవి చేస్తున్నాను. వరదల వల్ల జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకొనివెళ్లడం జరిగింది. సెంట్రల్ టీమ్ ఇక్కడకు రావడం జరిగింది. యూనియన్ మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్ మన రాష్ట్రంలో పర్యటించడం జరిగింది . ఒక ప్రిలిమినరీ మెమోరాండమ్ కూడ సెంట్రల్ గవర్నమెంట్‌కు అందించడం జరిగింది. అడహక్ గ్రాంట్ క్రింద.....

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్:

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు నిరాహార దీక్షలో ఉన్న సభ్యులు కోమాలోకి వెళ్లారనేటటువంటి తప్పుడు ప్రచారాన్ని ఈ శాసనసభలో చేయడం జరిగింది. మేము ఆ విషయాన్ని వెరిఫై చేయించాం . ఇప్పుడే వారిని హాస్పిటల్‌కు తరలించారని, అయితే రాజయ్యగారు కోమాలోకి వెళ్లలేదని డాక్టర్స్ సర్టిఫై చేశారు. ఇప్పుడే హెల్త్ మినిస్టర్‌గారిని పంపించాం . ఆయన క్షేమంగానే ఉన్నారని, హాస్పిటల్‌లో మాత్రం అడ్మిట్ చేశారని చెప్పారు .ఎవరికీ ఏ సమస్య లేదు. అంతేకాని ,ఇటువంటి తప్పుడు ప్రచారం చేయడం మంచి సాంప్రదాయం కాదు.

మ. 12.50

It is my primary duty to inform the House of the allegations made by the Opposition Members, ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజాస్వామ్య పద్ధతుల్లో యాజిటేషన్ చేసుకోడానికి ఏ విధమైన అభ్యంతరమూ లేదు. కాని తప్పుడు రూమర్సు సృష్టించి, అప్రజాస్వామికంగా రాష్ట్రంలో భీభత్సం సృష్టించడం మాత్రం మంచిది కాదు.

( ''పోలీసులను ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం నశించాలి'', '' ఉద్యమకారులపై పోలీసుల దమనకాండ నశించాలి'', ''వి డిమాండ్ రోల్‌బ్యాక్'' అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుండి నినాదాలు )

(అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have requested the Government of India for an adhoc grant of Rs.300.00 crores - Rs.25.00 crores for drinking water supply, 30,000 houses under IAY, assistance for taking up flood protection works and underground drianage system in Hyderabad and to carry out the improvements to the National Highways in the State. Already the Collectors are drawing emergency funds under TR.27 for relief and rescue activities.

('' పోలీసులను ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం నశించాలి'', ''ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి'', '' హోం మినిస్టర్ డౌన్ డౌన్ '', ''ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.'' అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుంచి నినాదాలు)

I am sure the amount spent as of now crossed Rs.10.00 crores and it is likely to exceed further because of the grim situation. Hon-ble Chief Minister has already informed the House about the warnings from CWC. We have last night got 250 mm. of rainfall at Eturunagram,230mm. at Kaleswaram, 124 at Mahadevapur and 155 at Mahanti. There is a heavy rainfall reportd in Sabari, Pranahita and Indravathi which will have an effect on our State. Tammileru and Errakaluva in West Godavari district were flowing heavily and inundating over one lakh hectars of paddy. In Kolleru lake also water is raising and already out of 50 islands,23 islands have been submerged. Heavy rainfall warnings in the next 48 hours have been received with regard to Karimnagar, Warangal, Nizamabad, Adilabad Khammam, Srikakulam, Vizianagaram and Visakhapatnam districts. Rescue activities have been carried out already in Warangal district. In Lakshmipuram village in Parkala mandal, eight persons have been air-lifted.

('' దీక్షలో ఉన్న ఎమ్మెల్యేల ప్రాణాలను కాపాడండి.'', '' పోలీసుల జులుం నశించాలి'', '' ప్రజలపై కాల్పులు జరిపిన ప్రభుత్వం నశించాలి'' అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుంచి నాదాలు )

Helicopters are sent to rescue 25 persons from Muruchapalli village of Mulugu in Danapur mandal in Warangal district. In Karimnagar district in Brahamanapalli village in Mahadevapur mandal,500 people

have been rescued and to rescue these people we used the police force. In Pallagula village near Kaleswaram of Karimnagar district, helicoper assisted to rescue 25 persons stranded at the confluence of Godavari and Pranahita. The Control Room in the Irrigation Department for Flood Monitoring has been set up. The Indian Air Force is already carrying out the rescue operations. One of the helicopters is sent to Bhadrachalam. The Eastern Naval Command at Visakhpatnam has also been alerted. Communication equipment, wireless sets and Ham Radio are positioned. Flood warnings are communicated. Boats are kept ready for evacuating the people from Kolleru island villages. All vulnerable villages have been alerted. As of now ie., early morning today, 10,400 people were evacuated to safer places. Long term measures and Medium term measures are to be taken up now. Some other long term measures would be taken up to bring out the long neglected maintenance of works at banks existing in the jurisdiction of Hyderabad Urban Development Authority. We have also proposed to conserve all tanks and restore to their original level.

(“ హోం మినిస్టర్ రాజీనామా చేయాలి.”, “ తెలుగుదేశం ప్రభుత్వం నిరంకుశ విధానం నశించాలి.”,“ వరద బాధితులను కాపాడండి.” అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుంచి నినాదాలు)

A Committee is to set up to study the issue and recommend the measures under the Chairmanship of the Principal Secretary (Irrigation) and with other concerned officers. This Report is to be submitted within one month's time. Now we have to rehabilitate the affected families living along the nalaas and drianages. Hundreds of people have lost their houses. We propose to rehabilitateall the families living in unsafe location. A Task Force is being constituted with the concerned officials for identifying the affected families for providing temporary transit accommodation to construct permanent rehabilitation colonies to restore Nallas and Drains to their original capacities and to take up flood protection works. The Committee's Report is expected to be received within a week's time. Separate administrative mechanism is provided to implement the recommendation of this Committee. We appeal to the Hon'ble Members to help us in .....

(INTERRUPTIONS)

Till now in thirteen districts, 354 mandals have been severely affected. The situation is grave. Relief has been given to a considerable number of people, though there are some people still to receive relief. They will also be given relief as early as possible. Teams of senior officers have gone to all the affected places to oversee the District administration in making relief meaningful. Unfortunately we have lost till now 142 lives - 44 lives in Guntur district 21 lives in Hyderabad district,15 lives in Cuddapah district,13 lives in Kurnool district, 11 lives in Medak district, 11 lives in Nalgonda district and 9 lives in RR District.

(INTERRUPTIONS)

('' హోం మినిస్టరు డయ్యర్ చర్యలు మానుకోవాలి.'', '' హోం మినిస్టరు హిట్లర్ చర్యలు మానుకోవాలి.'' అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుంచి నినాదాలు )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా అడిగాము. మాకు కావలసింది స్టాటిస్టిక్సు కాదు. ఈరోజు ఎఫెక్టెడ్ ఏరియాలలో కావలసిన కిరోసిన్ పెట్టారా లేదా? కావలసిన మెడిసిన్సు పంపించారా లేదా? వీటికి సంబంధించిన వివరాలు చెప్పమంటే మిగతా స్టాటిస్టిక్సు చెబుతున్నారు. He has not revealed so far about kerosene and about basic necessities. ఫ్లడ్ సిట్యుయేషను వచ్చినపుడు ఏమేమి చర్యలు తీసుకోవాలో మాన్యువల్ ఉంది. నేను రిక్వెస్టు చేసేది, కావలసిన బేసిక్ ఎమినిటీస్ ఆయా ప్రాంతాలకు పంపించారా లేదా? ఓవర్‌హెడ్ ట్యాంక్సులో నీరు నింపేరా లేదా? వీటి గురించి ఒక్క మాట చెప్పలేదు.

శ్రీ పి . అశోకగజపతిరాజు :- అధ్యక్షా, నాకు కంప్లీట్ చేయడానికి అవకాశం ఇవ్వలేదు. In Hyderabad city itself, we have formed from outside 126 teams so that relief and rehabilitation work can be speeded up. 1181 labourers have been brought from Mahabubnagar district to assist at ......

మ . 1.00

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి : కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ఏరియాలలో ఆల్‌రడీ ఎల్మారింగ్ సిట్యుయేషన్ ఉంది . దాని గురించి చెప్పమనండి నేను అడిగిన దానికి కాకుండా వేరే చెబుతున్నారు . ఇప్పటికి మూడుసార్లు అడిగాను ప్రివెంటివ్ మెజర్స్ ప్రభుత్వం ఏమేమి తీసుకొంది ? అసలు ఎవరినయినా పంపారా లేదా అని అడుగుతున్నాను . నేను అడిగిన దానికి ఇంకా సమాధానం రాలేదు .

మేడమ్ స్పీకర్: ఇంద్రసేనా రెడ్డిగారూ, మంత్రిగారు పూర్తి సమాచారం ఇస్తారు వినండి .

శ్రీ జె సి . దివాకర రెడ్డి : అధ్యక్షా, ఇంతకు మునుపు రాజయ్యగారికి చాలా సీరియస్‌గా ఉంటే నిమ్స్‌లో చేర్పించారు . ఇప్పుడు రాజశేఖర రెడ్డిగారి పరిస్థితి కూడా చాలా క్రిటికల్‌గా ఉంది ఆయన అన్‌కాన్షస్ అవుతున్నారు .దీనంతటికీ కారణం గుంటూరులో జూన్ 16న ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా రు 2413 కోట్లు ఇస్తామని అన్నారు . అది కాక ఇంప్రూవ్‌మెంట్ గ్రాంటుగా రు 500 కోట్లు ఇస్తామని కూడా అన్నారు .

మేడమ్ స్పీకర్: ముందు మీ సభ్యులను కూర్చోమనండి ఏమిటండీ ఇది ?

శ్రీ జె. సి . దివాకర రెడ్డి : ఒకవైపు రాజయ్యగారు చాలా సీరియస్ అయ్యారు . కోమాలోకి వెళ్లి హాస్పిటల్లో వున్నారు .

(అంతరాయం )

మేడమ్ స్పీకర్: లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారు దానిగురించి క్లారిఫై చేశారు . ఇంకేమిటి ?

శ్రీ జె సి దివాకర రెడ్డి ః అయ్యా, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారూ, మీ పద్ధతి ఏమీ బాగాలేదండీ . మేము మాట్లాడేప్పుడు మీరు ఎందుకు లేస్తారు ? రాజయ్యగారి ఆరోగ్య పరిస్థితి క్షీణించితే ఆయనను ఇప్పుడే నిమ్స్‌కు తరలించారు . రాజశేఖర రెడ్డిగారి పరిస్థితి చాలా ఘోరంగా ఉంది . బాడీ ఇప్పటికే కూల్ అయింది . ఆయన కూడా కోమాలోకి వెళ్లే పరిస్థితి వుంది . వీటన్నింటికీ కారణం ఎలక్ట్రిసిటీ తప్ప ఇంకొకటి కాదు . ముఖ్యమంత్రిగారు గుంటూరులో జూన్ 16న రు 2413 కోట్లు ఇస్తామని అన్నారు .

శ్రీ పై రామకృష్ణుడు ః అధ్యక్షా, ఈ విధంగా గౌరవసభ్యులు హౌస్‌ను, ప్రజలను తప్పుదారి పట్టించడం మంచిది కాదు రాజయ్యగారి గురించి చెప్పారు హెల్త్ మినిస్టరుగారిని అక్కడకు పంపి వైరిఫై చేయించాము . ఆయనకు ఎటువంటి ప్రమాద పరిస్థితి లేదు . వారు కోమాలో వున్నారని గౌరవసభ్యులు చెబుతున్నారు . ఈ విధంగా మిస్‌లీడ్ చేసి ఈ సభనే కాకుండా ప్రజలను కూడా తప్పుదారి పట్టించి, బయట భీభత్సం సృష్టించి రెచ్చగొట్టాలనే విధానంతో చేయడం తప్పు . రాజయ్యగారిని డాక్టర్లు ఎటెండ్ అవుతున్నారు . వారు కోమాలో లేరని సభకు తెలియజేస్తున్నాను .

శ్రీ పి . అశోక గజపతి రాజు ః అధ్యక్షా, నేను సమాధానం చెప్పేముందు పూర్తి కాకముందే అందరూ లేచి అడిగితే చాలా కష్టం అవుతుంది ప్రొద్దుటి నుండి చాలా కష్టంగా మాట్లాడుతున్నాను . నేను మాట్లాడడం కొందరు మిత్రులు ఇష్టపడడంలేదు . కనుక నేను చెప్పిన విషయాలు మరల రిపీట్ చేయబోవడం లేదు .

శ్రీ జె సి . దివాకర రెడ్డి ః ఏ విషయం గురించి చెబుతున్నారు తమరు ?

శ్రీ పి అశొక గజపతి రాజుః ఈ బెదిరింపు ఏమిటి అధ్యక్షా, నాకు అర్థం కావడంలేదు . ఎవరికి ఈ బెదిరింపు ? ఎవరికి పనికివస్తుంది ఈ బెదిరింపు ?

మేడమ్ స్పీకర్: మీరు మాట్లాడండి . రాజశేఖర రెడ్డిగారి ఆరోగ్యం కూడా వెరిఫై చేయమని చెప్పండి .

శ్రీ జె .సి. దివాకర రెడ్డి ః రాజశేఖర రెడ్డిగారి ఆరోగ్యం బాగాలేదని మేము సభదృష్టికి తేవడం జరిగింది . మీ సభ్యుల ప్రాణాల మీద లక్ష్యం లేదా మేడమ్ ? లీడర్ ఆఫ్ అపోజిషన్ . . .

శ్రీ పై . రామకృష్ణుడు ః హెల్త్ మినిస్టరుగారిని వారి ఆరోగ్యం గురించి వెరెఫై చేయించమని చెప్పాము . ఒక 5,10 నిముషాలలో ఇన్‌ఫాం చేస్తాము .

శ్రీ జె సి దివాకర రెడ్డి ః అధ్యక్షా, మీద్వారా నాకు ఒక క్లారిఫికేషన్ కావాలి మేడమ్ . తమద్వారా రెవిన్యూ మంత్రి గారిని అడిగేది, మంత్రిగారు సమాధానం చెబుతూ, చాలా సహాయక కార్యక్రమాలు చేస్తున్నామని చెబుతున్నారు అయ్యా, మేము ఉదయం నుండి అడుగుతున్నాము వరద ప్రాంతాలలో నయినా ఇప్పుడు పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరిస్తారా ? లేక వాయిదా వేస్తారా? క్లారిఫై చేయండి .

శ్రీ పి అశోక గజపతి రాజు : అదే ఇంటెన్షన్‌తో మీరు అడిగినట్లు చెబితే నాకు చాలా శ్రమ తగ్గించినవారు అయేవారు . అందరికీ తెలిసేది ఇప్పుడయినా సమాధానం చెప్పేవరకు ఓపిక పడతారని నేను భావిస్తున్నాను .

శ్రీ జె . సి . దివాకర రెడ్డి : మొదట అదే క్లారిఫై చేసి తరువాత మీరు చెప్పేది చెప్పండి ఈ సభ మిమ్ములను చాలా ఓపికగా భరిస్తున్నది .

శ్రీ పి . అశోక గజపతి రాజు : అధ్యక్షా, గౌరవసభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు అడిగారు , ఈ ఎఫెక్టెడ్ ఏరియాలలో ఏమి చేస్తున్నారు అన్నారు . అది చెప్పే ప్రయత్నంలో స్టాటిస్టిక్స్ వద్దని అన్నారు వద్దని అనడంలో కూడా ఒక మాట వుంది . మంచిపని జరిగింది దేశంలో ఇంతత్వరగా వార్‌పుట్టింగ్ పైన గతంలో ఎవరూ ఈ విధంగా సహాయం అందించలేదు ఈ క్వాంటిటీలో కూడా అందించలేదు .

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి : మంత్రిగారు దయచేసి సమాధానం సరిగా చెప్పాలని కోరుతున్నాను ఉదయం నుండీ పదేపదే అడుగుతుంటే, ఇది ఏమిటి ? అలార్మింగ్ సిట్యుయేషన్ గురించి అడుగుతున్నాము వాటి గురించి ప్రివెంటివ్ మెజర్స్ గురించి చెప్పమనండి మళ్లీ నన్ను చెప్పమంటే ఎట్లా ?

శ్రీ పి అశోక గజపతి రాజు : ఇప్పుడు ఆ ఏరియాలలో ఆందోళన కరమయిన పరిస్థితి వుంది అక్కడ వర్షపాతం చాలా ఎక్కువగా ఉంది లోతట్టు ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది . ..

( కాంగ్రెస్ సభ్యులు ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీ ప్రజావ్యతిరేక విధానాలు, నశించాలి . నిరాహార దీక్ష చేస్తున్న శాసనసభ్యుల ప్రాణాలు, కాపాడాలి . ఉద్యమకారులపై ప్రభుత్వ దమననీతి నశించాలి అని నినాదాలు చేయడం ప్రారంభించారు )

మ.1.10

Madam Speaker, our primary objective is to extend relief and rehabilitiation measures to the distressed people who are got entagled into recent floods. The Government, as far as possible, has done its best to save the lives and properties of the people who are trapped into heavy rains. Where there are heavy rains, the administrative machinery has been geared-up and put on maximum alert in order to go to the resque of the people who are inundated by flood waters. అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు, ప్రత్యేకంగా ఇంద్రసేనారెడ్డిగారికి తెలియజేస్తున్నాను. కిరోసిన్ ఈజ్ వన్ ఆఫ్ ది essential commodities which is being used by the common men and women and on war footing basis, it is being supplied to the needy.

( పోడియం వద్దవున్న కాంగ్రెస్ సభ్యుల నుంచి 'పోలీసు జులుం నశించాలి', 'ఉద్యమకారులపై జరుగుతున్న పోలీసుల దమనకాండ నశించాలి', 'ఆమరణ నిరాహారదీక్షలో వున్న శాసన సభ్యుల ప్రాణాలను కాపాడాలి', 'తెలుగుదేశం ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి', 'పోలీసు జులుంను ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం నశించాలి',

'ఉద్యమకారులపై జరుగుతున్న దౌర్జన్యకాండను ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం నశించాలి' 'ఫ్యుయ్ డిమాండ్ రోల్ బ్యాక్', 'పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి' అని నినాదాలు )

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు అనేక సమస్యలకు సమాధానం చెప్పారు. మా కరీంనగర్ జిల్లాలో, గోదావరీ ప్రాంతంలో, విపరీతమైన వరదల వల్ల తెగిపోయిన రోడ్లవల్ల ప్రజాజీవితం నిలిచిపోయింది. ఆ ప్రదేశాలలో రవాణా సౌకర్యం ఏ విధంగా కల్పిస్తారు? ఎక్కడికక్కడ రోడ్లు తెగిపోయి, మొత్తం రవాణా సౌకర్యం లేకుండా, పశువులకు మేత లేకుండా, మనుషులకు మందుల సౌకర్యం ఇవ్వలేకుండా వున్న పరిస్థితి నెలకొన్నది. మునిగిపోయిన గ్రామాలకు ఎటువంటి సౌకర్యం అందలేదు. దాని గురించి స్పష్టమైన సమాధానం ఇవ్వవలసిన అవసరం వుంది. గోదావరీ పరీవాహక ప్రాంతాలలో 4 అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. మంథని, బుగ్గారం, పెద్దపల్లి, మెట్‌పల్లి కాన్‌స్టిట్యుయెన్సీలు ఉన్నాయి. ఈ సెగ్మెంట్‌లలో జనజీవనం స్తంభించి పోయింది. అక్కడ రవాణా సౌకర్యం మెరుగు పరచడానికి ఎటువంటి చర్యలను తీసుకుంటారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో వర్షపాతం నిన్నటి నుంచి చాలా ఆందోళన కలిగిస్తోంది.

As soon as the rain water recedes, the situation will be brought to normalcy. As a first step, the Government is arranging to supply rice, utencils etc. to the needy people. In view of the gravity of the situation, the releif measures are increased doubly. On account of these flood waters, the tanks have been breached, roads have been cut-off. The Panchayatraj and R&B Departments have been asked to attend to them as immediately as possible. Our major concern is that the relief and rehabilitation measures should reach to the needy within a reasonable period of time.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి : మేడమ్, మేము తెలుగులో స్పష్టంగా అడిగితే, మంత్రిగారు ఇంగ్లీషులో సమాధానం చెప్పారు. వారిని తెలుగులో చెప్పమనండి.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి 'పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి', 'ఆమరణ నిరాహార దీక్షలో వున్న శాసన సభ్యుల ప్రాణాలను కాపాడాలి', 'ఫ్యుయ్ డిమాండ్ రోల్ బ్యాక్ ', 'వరద బాధితులను కాపాడాలి' అని నినాదాలు )

శ్రీ జి.అయ్యాజీ వేమ : అధ్యక్షా, రాష్ట్రమంతటా గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు, పెను తుఫానులు, వరదలతో ప్రజలు చాలా బాధ పడుతున్నారు. దయచేసి మా బాధను అర్థం చేసుకుని సహకరించ వలసిందిగా సోదరులను కోరుతున్నాను. గత రెండు రోజులలో, కోస్తా జిల్లాలలోని తుఫాను ప్రాంతాలలో తుఫాను వల్ల పంటలు నష్టాలలో వున్నాయి. గతంలో, 1996 లో అధిక వర్షాల వల్ల ప్రజలు నష్టపోతే గౌరవ ముఖ్యమంత్రిగారు సహాయం చేసి ఆ ప్రాంతాన్ని ఆదుకున్నారు. ఇప్పుడు కూడా, గతంలో వచ్చిన స్థాయి కంటె నీటి మట్టం పెరిగిందని చెబుతున్నారు. అయితే ఈ కోనసీమ ప్రాంతం సముద్ర తీర ప్రాంతానికి దగ్గరగా వున్న ప్రాంతం . గోదావరి ప్రాంతానికి చివర వున్న లోతట్టు గ్రామాలలో ఎక్కువగా లంక ప్రాంతాలలో ప్రజలు జీవిస్తున్నారు. వీరినందరినీ బయటకు తీసుకువచ్చే కార్యక్రమం ఏమైనా ప్రభుత్వం చేపట్టిందా? గోదావరి నదీ తీరానికి కుడి, ఎడమ ప్రక్కల ఏటి గట్లు వున్నాయి. 1996 వ సంవత్సరంలో ఏటి గట్లు తెగిపోయి మెరక ప్రాంతాలకు కూడా నీరు వచ్చి పంట నష్టం, జన నష్టం, ఇండ్ల నష్టం జరిగింది. ఏటి గట్లు ఇది వరకు ఎలా వున్నాయో ఇప్పుడు కూడా అదే విధంగా బలహీనంగా వున్నాయి. వాటిని పటిష్ట పరచడానికి, బీటలు పడ్డ

ప్రదేశాలలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, వీలైనంతవరకు నేను తెలుగులోనే సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తూ వుంటాను. ఇప్పుడు గోదావరి జిల్లాలో చాలా ఆందోళనకరమైన పరిస్థితి వుంది. వర్షపాతం పెరిగింది. The Government is monitoring the situation from time to time and all necessary precautionery measures are being taken by us. The people who are living in the low-lying areas, are being shifted to the safest places and in some cases temporary relief camps have been organised and food, blankets and other things are being supplied to them.

(INTERRUPTIONS)

ప్రొద్దుట నుంచి ఈ స్లోగన్ల మధ్య మాట్లాడడం చాలా కష్టమవుతోంది. అయినా ఈ బాధను భరించి సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను. మన ఉద్దేశ్యం ఏమిటంటే మొదట ప్రాణాలను కాపాడడం . First of all, we are trying to save the lives of the people. In this connection, as a first step, the Indian Airforce helicopters have been used to lift the people whose lives are in danger and wherever necessary food pockets are being dropped and as a second step, police personnel services are being utilised to help the people and on the other side, the non-governmental organisations are also participating in the relief and rehabilitation process. Whatever the Government can do at its best, is doing.

(INTERRUPTIONS)

Madam Speaker, it is very difficult to explain the things to this august House. ఎయిర్ ఫోర్స్‌ను ఒక ప్రక్క వినియోగించుకుంటున్నాము, పోలీసులను ఒక ప్రక్క ఉపయోగించుకుంటున్నాము, వాలంటీర్లను మరొక ప్రక్క ఉపయోగించుకుంటున్నాము, బోట్స్‌ను కూడా వినియోగించుకుంటున్నాము.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

అయితే ఈ భారీ వర్షాల వల్ల రవాణాకు అంతరాయం తప్పకుండా కలుగుతుంది. దానిని వీలైనంత త్వరలో రెస్టోర్ చేయడానికి ప్రయత్నిస్తాము. రవాణా రెస్టోర్ కాకపోతే, రిలీఫ్ అందించడం కూడా చాలా డిఫికల్ట్ అవుతుందని కనుక అది చేయడానికి ప్రయత్నిస్తున్నాము. అయితే రోడ్లు చాలా చోట్ల బ్రీచ్ అయిన మాట వాస్తవం . ట్రాఫిక్ నిలిచిపోయిన మాట కూడా వాస్తవం . ఎక్కడికక్కడ రెస్టోర్ చేసి పంపిస్తున్న మాట కూడా వాస్తవం . ఈ ప్రయత్నాలు అన్ని చోట్లా కొనసాగుతాయి. Everywhere we have posted the senior most officials to monitor and to supervise the relief and rehabilitation measures being taken-up by the government.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి 'ఆమరణ నిరాహార దీక్షలో వున్న శాసన సభ్యుల ప్రాణాలను కాపాడాలి,' 'వుయ్ డిమాండ్ రోల్ బ్యాక్ ', 'ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి ' వరద బాధితులను కాపాడాలి', 'పోలీసు కాల్పులలో ఉద్యమ కారులలో ఒకరు చనిపోయారు' అని నినాదాలు )

(అంతరాయం )

మ.1.20

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః– మేడమ్ స్పీకర్, ఈ రోజు రాష్ట్రంలో వరద పరిస్థితి చాలా తీవ్రంగా వుంది. ముఖ్యంగా గోదావరీ తీర ప్రాంతంలో అంతా భయానక వాతావరణం వుంది. గత వరదల దృష్ట్యా, 1986లో వచ్చిన అత్యధిక వరదల దృష్ట్యా ఇప్పుడు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది. ఆ ప్రాంతాలలో ప్రాణనష్టం, పశునష్టం చాలా విపరీతంగా జరిగింది ఈ సందర్భంలో కొన్ని మెజర్స్‌కు సంబంధించి , నేను కోరేది ఒక్కటే, గతంలో వరదలు వచ్చినప్పుడు స్టాక్స్ అందక, చాలా చోట్ల రిలీఫ్ క్యాంపులకు సరకులు అందించడంలో వైఫల్యం చెందారు.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః– అధ్యక్షా, ఇప్పుడే అందిన సమాచారం ప్రకారం, పోలీసు కాల్పులలో ఒక మనిషి చనిపోయాడు. పలువురికి గాయాలు తగిలాయి. 30, 40 మందిని హాస్పటల్స్‌కు తరలించడం జరిగింది. ఇంత అన్యాయం ఎక్కడయినా వుందా? ముఖ్యమంత్రి గారు, హోమ్ మినిష్టరు గారు మాట తప్పి ప్రవర్తించారు. మంత్రి గారు సభను తప్పు త్రోవ పట్టించారు.

(అంతరాయం)

శ్రీ టి . దేవేందర్‌గౌడ్ ః– మేడమ్ స్పీకర్, మేము నిన్న, అంతకు ముందు కూడా స్పష్టంగా చెప్పాము. ప్రశాంతమైన వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసుకుంటామని, కాంగ్రెసు పార్టీ , కమ్యూనిస్టు పార్టీల వారు చెప్పారు. కాని తద్విరుద్ధంగా ఈ రోజు మొత్తం ఒక పద్ధతి ప్రకారం వాళ్లు హింసను సృష్టించి, రాళ్లు తీసుకువచ్చారు. జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకూ వచ్చి, అక్కడ సమావేశం ఏర్పాటు చేసుకుంటామంటే, మేము పర్మిషను ఇచ్చాం . వాళ్లందరూ అక్కడి వరకూ రావడానికి మేము అనుమతి ఇచ్చాం . అంతవరకూ చేరక ముందే, బషీర్‌బాగ్ ఫ్లైఓవర్ వరకూ వచ్చి, రాళ్లు విపరీతంగా వెంటబెట్టుకు వచ్చారు. ఈ రోజు నలుగురు కానిస్టేబుల్స్, ఒక మహిళా కానిస్టేబుల్, ఇద్దరు ఎస్.ఐ.లు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్సు పై విపరీతంగా రాళ్లు విసిరి భీభత్సం సృష్టించారు. నిన్న, మొత్తం నాయకులు ప్రశాంతంగా మాట్లాడతామని, ప్రశాంతంగా సమావేశం ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. అవి వదలిపెట్టి, ఇక్కడకు వచ్చిన మొత్తం ప్రొసెషనిస్టులు ఈరోజు భీభత్సం సృష్టించారు. ఇంకా ఒక పోలీసు కానిస్టేబుల్ నుంచి 'వెపన్' కూడా లాక్కుని వెళ్లారని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు గౌరవ శాసనసభ్యులు దివాకరరెడ్డి గారు ఇక్కడున్నారు. వాళ్లు నిన్న సమావేశంలో – ఎంతో చక్కగా ప్రశాంతంగా చేసుకుంటామని చెప్పారు. మేము పర్మిషనిస్తే ఈ రోజు వీరీ విధంగా, ఈ పద్ధతిలో భీభత్సం సృష్టించారు. మొత్తం హైదరాబాదులో 2 వెహికిల్సును తగలబెట్టారు. ఇంక జనాన్ని వెనక్కు పంపించాలని మేము ప్రయత్నం చేస్తూ ఉంటే వాళ్లను అక్కడ నుంచి వెళ్లనీయకుండా ఈ నాయకు లందరూ రెచ్చగొడుతూ, ఆ జనాన్ని ముందుకు తోస్తూ, ఏదో రకంగా ఇక్కడ ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వాళ్లు లేని పోని ఎలిగేషన్సు ఇక్కడ పెట్టి, లేనిపోని రూమర్సు తీసుకువచ్చి, మొత్తం ఇబ్బంది పెట్టి, ఏదో రకంగా ఈ హైదరాబాదులో ...

SRI N. INDRASENA REDDY: Madam Speaker, Point of Order.

MADAM SPEAKER: Yes, what is your Point of Order?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఈ హౌసులో మనం ఎజెండా తీసుకున్నాం . దాని ప్రకారం పోతున్నాము. మావాళ్ల వరదలకు సంబంధించిన ఇష్యూ అడుగుతూ ఉంటే, ఇక్కడ కాంగ్రెసు వారు కావాలని చెప్పి, సమాధానం చెప్పనీయకుండా చేస్తున్నారు. వాళ్ల యొక్క మెజారిటీని చూసి, సబ్జెక్టును ప్రక్కకు పెట్టి, దేవేందర్ గౌడు గారిని చెప్పమని చెప్పారు. ముందు మా సభ్యులు ఈ రాష్ట్ర ప్రజల కోసం, ఇష్యూను చెప్పి, క్లారిఫికేషను అడిగేరు కాబట్టి ముందుగా మాకు సమాధానం రావాలి. ఆ తర్వాత దేవేందర్‌గౌడు గారిని చెప్పనివ్వండి. మేము అడిగినపుడు కావాలనే కాంగ్రెసు వారు లొల్లి చేస్తున్నారు.

వాళ్ల సభ్యులు మాట్లాడినప్పుడు మేము నోరుమూసుకుని ఉంటున్నాము. కాబట్టి మేము , మా సభ్యులు అడిగిన దానికి ముందుగా సమాధానం రానీయండి. ఎనిమిది కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ఇష్యూ ఇది. ప్రజలు చనిపోతున్నారు. ముందు వారి విషయం చూసి, తర్వాత దేవేందర్‌గౌడ్ గారి విషయం చూడాలి. కాని మధ్య మధ్యలో వాళ్ల మాటలకు లొంగిపోవడం సరికాదు. ముందు, వారిని కూర్చోమనండి.

( ఈ దశలో సభ్యులు శ్రీ డి. నాగేందర్ సభలోకి ప్రవేశించి, గౌరవ సభాపతి వద్దకు వెళ్లి గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు. కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు కూడా పోడియం వైపు వెళ్లి గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

(అంతరాయం)

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, ఈ పరిస్థితులలో ...

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు--వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము - 1)

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 1.28 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 29th August, 2000. )

****